# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

జనవరి - 2016

సంపుటి- 42 సంచిక : 01


## సంపాదక వర్గం


ఎన్.కుమార్ రాజా

ప్రధాన సంపాదకులు

ఐ.వెంకటేశ్వరరావు

పి.బాబురెడ్డి

టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు

సిహెచ్.శ్రీహరి

జి.ప్రభాకరవర్మ


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| మైనేనికి నివాళి | - 05 |
| ఇన్-కం-టాక్స్ పరిమితిని .... | - 06 |
| ఎరుపెక్కిన ఒంగోలు | -07 |
| సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి... | -09 |
| ప్రశ్నించడం నేర్పుదామా? (కబుర్లు) | -11 |
| జీతనష్టపు సెలవు - ఇంక్రిమెంట్‌పై... | -12 |
| భూగ్రహభద్రత - మనందరి బాధ్యత | -13 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -15 |
| కార్పొరేట్‌ను తలదన్నేలా... | -16 |
| ప్రశ్నోత్తరాలు | -18 |
| ఉద్యమ వార్తలు | |
| చెన్నుపాటి వర్ధంతి సభలు | -19 |
| సావిత్రీబాయిపూలే జయంతి సభలు | -26 |
| పోరాటాలు - సమావేశాలు | -28 |
| యుటియఫ్ డైరీ ఆవిష్కరణలు | -30 |
| మోడల్ టెస్ట్‌పేపర్ల ఆవిష్కరణలు | -31 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -32 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా : | ₹ | 650-00 |
| సం॥ చందా : | ₹ | 150-00 |
| విడిప్రతి : | ₹ | 15-00 |

**Union Bank Online**
A/c No. 346402010025027
IFSC Code : UBINO534641



**ఐక్య ఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2573763
Website : www.aputf.org.
E-mail: ikyopadhyaya1975@gmail.com


# నాలుగు దశబ్దాల ఐక్య ఉపాధ్యాయ

మన సుదీర్ఘ మహోజ్జ్వల ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రకు సాక్షి, సారధి 'ఐక్య ఉపాధ్యాయ' నలభై వసంతాలు పూర్తి చేసుకొంది. ఇదంతా పోరాటాల చరిత్ర. ఏటికి ఎదురీదిన చరిత్ర. మొక్కవోని పట్టుదలతో, సాహసంతో, త్యాగంతో అటుపాలక వర్గాలను, ఇటు అధికార బధిరాంధుల్ని ఎదిరించి ఎత్తిన జెండా దించకుండా నిలబడ్డ చరిత్ర. ప్రాంతీయ, యాజమాన్య, క్యాడర్ విభేదాల దుర్భేద్య కుడ్యాల్ని కూల్చి ప్రతిఘటనల్ని అడుగడుగునా ఎదుర్కొంటూ విజయకేతనమెత్తిన చరిత్ర.

ఈ చరిత్రలో పదపదాన మన పత్రిక మనకు మార్గదర్శిగా, సారధిగా, ఆర్గనైజర్‌గా, కరదీపికగా, చైతన్య వాహికగా నిలబడింది. మన పత్రిక మన ఉద్యమం విడదీయ రానివి, ఇదేమీ ప్రవచనాల పత్రికగాదు. పాండిత్యాల ప్రదర్శనా క్షేత్రంకాదు. స్వీయ మానసిక విన్యాసాల వేదికాకాదు. మన సిద్ధాంతం, మన నిర్మాణం, మన కార్యాచరణ, మన త్యాగం, మన భవిష్యద్దర్శనం అన్నీ కలిస్తే మాసం మాసాన మన చేతికొచ్చే పత్రిక అవుతుంది. సగటు కార్యకర్తకు ఆయుధంగా, ఉపాధ్యాయుడికి నిరంతర ప్రేరణగా ఒక హెచ్చరికగా ఈ నాల్గు దశాబ్దాలు ఐక్య ఉపాధ్యాయను నడుపుకొచ్చాం.

మధ్యలో ఏమర్జెన్సీ లాంటివి ఎదురొచ్చాయి. అధికార మత్తగజాలు ఘీంకరించాయి. ప్రపంచ బ్యాంక్ పడగ నీడ పరుచుకొంది. పాలకుల విద్యారంగ దుర్మార్గ పాలసీలు వ్యవస్థను ఛిన్నాభిన్నం చెయ్యబూనుకొన్నాయి. నియంతృత్వ ప్రభుత్వాల హుంకారాలు, అణచివేతలు వెంటబడ్డాయి. ఆర్థిక సమస్యలూ చుట్టుముట్టాయి. అయినా ఎంతో అత్యంత గుండె నిబ్బరంతో, సమర్థతతో చీకట్లని చీల్చుకొంటూ అరుణారుణ భానోదయ కాంతికింజల్కాల్ని మన పత్రిక తెలుగు నాట నలు దిశలా వెదజల్లింది, చల్లుతూ వుంది.

ఈ సందర్భాన అమరజీవి అప్పారిని గుర్తుంచుకోకుండా వుండలేము. పత్రికను పుత్రికలా పెంచి పెద్ద జేసి చిరంజీవిగా తీర్చిదిద్దిన మైనేనిని మరిచి పోలేము. అందరినీ మించి ఒడి నుంచి ఒడికి / బడి నుంచి బడికి ఐక్య ఉపాధ్యాయ అనితర సాధ్య సర్క్యులేషన్‌తో విస్తరించిందంటే, వెలుగులు విరజిమ్మిందంటే మనకార్యకర్తల దీక్షా దక్షతల పెట్టుబడితోనే సాధ్యమైంది. వాళ్ళు లేని సంఘం లేదు. పత్రికా లేదు.

ఇప్పుడు రాష్ట్రం విడిపోయింది. విద్యారంగం వ్యాపార మయమైంది. కార్పోరేట్ శక్తులు రాజకీయాల్ని శాసించే కాలమొచ్చింది. ప్రభుత్వాలు పేదల్నీ, వాళ్ళ చదువుల్నీ గాలి కొదిలేస్తున్నాయి. మధ్యతరగతి వినిమయత్వపు మత్తులోకి జారు కొంటోంది. బుద్ధి జీవుల వెన్నెముక నానాటికీ సన్నబడుతోంది. మన వ్యవస్థే కుదేలై మనం మహాబిలంలోకి తెలియకుండానే జారి పోతున్న సంధ్యలోకి ప్రవేశించాం.

ఇప్పుడు ఐక్య ఉపాధ్యాయ ఈ సవాళ్ళనీ అధిగమించాల్సి వుంది. ఈ సంకెళ్ళనీ ఛేదించుకోవల్సివుంది. దీనికి వినమ్రంగా కంకణబద్ధులమవుదాం. వీరోచితంగా నిలబడదాం. విజయకేతనం ఎత్తుకొందాం.

ఐక్య ఉపాధ్యాయను ఆప్యాయానురాగాలతో హత్తుకొందాం.

# జాతీయం అంతర్జాతీయం

### ఓల్గాకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ఓల్గాకు తను రచించిన "విముక్త" కథల సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. చైతన్యం ప్రేరేపించే రచనలకు, ప్రగతిశీల సాహిత్యానికి ఓల్గా పెట్టింది పేరు. పితృస్వామిక సమాజం స్త్రీని ఎలా ఎదగనీయడం లేదో, పునరుత్పత్తి ప్రక్రియ స్త్రీను అణచివేయడానికి ఎలా ఉపయోగ పడుతుందో అనేక కథల ద్వారా గతంలో వివరించారు. విముక్తలో సీత ప్రధాన కథా నాయకురాలు. ఆమె అంతిమ నిర్ణయానికి దారితీసిన సంఘటనలు వివరిస్తూ "నిన్ను నువ్వు కాపాడుకో. నీ మీద అధికారాన్ని నువ్వే తీసుకో. ఇతరులపై అధికారాన్ని ఒదులుకో. అప్పుడు నీకు నువ్వు చెందుతావు. నీకు నీవు దక్కుతావు. మనకు మనం మిగలడమంటే మాటలు కాదక్కా" అంటూ ఊర్మిళ చేత సీతకు చెప్పించడం వినూత్నంగా, ఆలోచనాత్మకం గాను వుంది "విముక్త" కథలలో.

### పురోగతి లేని భారత్ - యుఎన్‌డిపి రిపోర్టు

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) ఇటీవల విడుదల చేసిన మానవ అభివృద్ధి నివేదిక (హెచ్‌డిఐ)లో భారత దేశం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వుంది. 188 దేశాల మానవాభివృద్ధి సూచికలో 2014లో 130వ స్థానంలో వున్నట్లుగానే ఇంచ్ కూడా కదలకుండా 2015లో 130 స్థానంలో నిలిచింది. నార్వే మొదటి స్థానంలో కొనసాగుతోంది. అలాగే భారత్ స్త్రీ పురుష సమానత్వ సూచీలో కూడా 130వ స్థానంలో వుంది. ఈ విషయంలో బంగ్లాదేశ్ మనకంటే ముందు (111వ స్థానంలో) వుండడం విశేషం. ఈ రిపోర్టులో మరిన్ని విషయాల్లోకి వెళితే ప్రపంచ గణాంకాలతో పోల్చగా సగటున ఉద్యోగం చేసే మహిళలు 49.5% వుండగా భారత్‌లో 27%, వృద్ధాప్య పెన్షన్ తీసుకొనే వారు 51% వుండగా భారత్‌లో 24.1%గా వుంది. ఇటీవల విడుదలైన 2011 జనాభా లెక్కల విశ్లేషణకూడా ఉద్యోగాలు దొరక్క భారతీయ యువత తీవ్ర నిరాశా నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు వెల్లడించింది. మొత్తం జనాభాల్లో 71.8 కోట్లమంది 20 ఏళ్ళు నిండిన యువత వున్నారు. అందులో 20-34 సంవత్సరాల మధ్య వయస్సు వారు 47% ఉద్యోగ ప్రయత్నాల్లో వున్నట్లు తేలింది.

### సౌదీ చట్టసభలలో తొలిసారిగా మహిళలు

సౌదీ అరేబియాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తొలిసారిగా 20మంది మహిళలు వివిధ స్థాయిల్లో ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారు. 7వేలమంది అభ్యర్థుల్లో 979 మంది మహిళలు పోటీ చేయడం జరిగింది. గతంలో 2005,2011 ఎన్నికల్లో కేవలం పురుషులకు మాత్రమే ఓటింగ్ అవకాశం వుండేది. మహిళలు స్వయంగా కారు డ్రైవింగ్ చేయడానికి అనుమతి లేని దేశంలో, విద్య, వివాహం, బ్యాంక్ అక్కౌంట్ తెరవడం, పర్యాటక ప్రయాణాలు వంటి విషయాల్లో నిర్ణయాత్మకం మగవారిదే అయిన దేశంలో ఇది పెద్ద ముందడుగే. ఎన్నికైన వారు 1% కావచ్చుకానీ మహిళాభ్యుదయానికి ఇది ప్రారంభం. ఇప్పటికీ ప్రపంచానికి భిన్నంగా ఈ దేశ ఉత్పత్తిలో మహిళలు 13% మాత్రమే.

### లాత్వియా టీచర్ల ఒక రోజు సమ్మె

లాత్వియా ప్రభుత్వం అమలుపరుస్తున్న "పిల్లల్ని బట్టి జీతాలు" అనే విధానం మానుకోవాలని డిమాండ్ చేస్తూ 24,000మంది ఉపాధ్యాయులు "ఒక రోజు హెచ్చరిక సమ్మె" చేశారు. ఈ విధానం టీచర్ల మధ్య తీవ్ర అసమానతలు సృష్టిస్తున్నదని, నాణ్యమైన విద్యకు విఘాతం కల్గిస్తుందని ప్రదర్శనకారులు నినాదాలు చేశారు.

### తిరిగి తలెత్తుతున్న తిరోగామి శక్తులు

ఒకటిన్నర దశాబ్దంపాటు ఎదురులేకుండా పోయిన లాటిన్ అమెరికా వామపక్ష శక్తులకు ఇటీవల పెద్ద ఎదురుదెబ్బలు తగిలాయి. వెనుజులాలో హ్యూగో చావెజ్ అధ్యక్షుడుగా ఎన్నికైన తరువాత ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో అనేక విప్లవాత్మక మార్పులు వచ్చాయి. లక్షలాది పేదలకు ఇళ్ళు కట్టించారు. చమురు కంపెనీలను జాతీయం చేశారు. ప్రజా సంక్షేమానికి నిధులు భారీగా పెంచారు. అయితే చావెజ్ మరణం తరువాత సామ్రాజ్యవాద శక్తులు తమ కుతంత్రాలను ముమ్మరం చేసి ప్రస్తుత అధ్యక్షుడు మదురోను అస్థిరపరిచే ప్రయత్నాలు చేస్తూ వున్నారు. అమెరికా చికెన్, గుడ్లు, ఇతర నిత్యావసర వస్తువుల ఎగుమతులు నిలిపివేయడంతో కొరత ఏర్పడడంతో వీటి ధరలు విపరీతంగా పెరిగాయి. ఇదంతా ప్రభుత్వ వ్యతిరేకత పెంచేందుకు అమెరికా ఒక పథకం ప్రకారం నడిపింది. దీనికి తోడు అంతర్జాతీయంగా చమురు ధరలు పడిపోవడంతో చమురు ఆధారిత వెనుజులా ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో పడింది. దీంతో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మితవాదశక్తులు మధురో ప్రభుత్వంపై విజయం సాధించాయి.

అలాగే ప్రపంచశక్తులు అర్జెంటైనాను అధిక ధరాఘాతం గురి చేయడంతో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడి సంక్షేమ కార్యక్రమాలకు కోత పడింది. ఫలితంగా ప్రజలలో వ్యతిరేకత ప్రజ్వరిల్లింది. ఈ నేపథ్యంలో అక్కడి వామపక్ష క్రిస్టీనా ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోయింది. మార్కెట్ విధానాలు అమలుపరిచే పార్టీ అధికారం కైవసం చేసుకొంది. అదే విధంగా బ్రెజిల్‌లోను మితవాదశక్తులు రౌసెఫ్‌పై అభిశంసన తీర్మానం పెట్టడం, చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ అయిన ఈక్వెడార్‌పై అంతర్జాతీయ ట్రిబ్యునళ్ళలో వాజ్యాలు వేయడం చేస్తున్నాయి. ఒకవైపున గ్రీస్, స్పెయిన్‌లలో వామపక్ష శక్తులు పుంజుకొంటుండగా లాటిన్ అమెరికాలో ఇలా జరగడం నిశితంగా పరిశీలించాల్సిన ప్రపంచ పరిణామం.

## పాఠకుల అభిప్రాయాలు

డిసెంబర్ సంచికలో కబుర్లు శీర్షికలో ఎంవిఎస్ శర్మగారి వ్యాసం బాగుంది. నెల్లూరు జిల్లా ఉదయగిరి పాఠశాల తీరుతెన్నులు అభినందనీయం. ప్రభుత్వ ఉపాధ్యాయులు అదే బాటలో నడిస్తే, గ్రామస్తులు అండగా నిలుస్తారనడానికి ప్రత్యక్ష సాక్ష్యం ఈ పాఠశాల.

**- ఎం.సంయుక్త, హైదరాబాద్**

గత సంచిక సంపాదకీయం ప్రైవేట్ యూనివర్సిటీల చట్టం బడాయి కోసమా ఆలోచింపజేసేట్లుగా ఉంది. ఉద్యోగుల ఆదాయపు పన్ను గురించిన వ్యాసం పన్ను మదింపుపై అవగాహన కలిగించింది. **- కె.లక్ష్మయ్య, కర్నూలు**

డిసెంబర్ కవరు పేజీ బడిమింగిన బంగారు తల్లి కార్పొరేట్ స్కూళ్ళ నిర్వాకానికి అద్దంపడుతున్నది. 'ప్రైవేట్ విద్యా సంస్థల చట్టాన్ని' ప్రభుత్వ అధికారులు ఖచ్చితంగా అమలు చేస్తే విద్యారంగాన్ని కార్పొరేట్ల నుండి కాపాడుకోగలం. **- పి.నాగేశ్వరరావు, మచిలీపట్నం**

అమరజీవి అనసూయ జీవిత విశేషాలు, త్యాగం చదివి కనులు చెమర్చినాయి. మహిళా ఉపాధ్యాయ ఉద్యమాలకు ఆమె జీవితం స్ఫూర్తి దాయకం. **- వి.కనకదుర్గ, ఏలూరు**

# మైనేనికి నివాళి

**పి.బాబురెడ్డి**
యుటియఫ్
రాష్ట్ర ప్రధానకార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్మాతల్లో మైనేని వెంకటరత్నం ప్రముఖులు. యుటియఫ్ అధికారవాణి 'ఐక్య ఉపాధ్యాయ' పత్రిక ప్రారంభం నుండి 1990 వరకు 15 సం॥ల పాటు ప్రధాన సంపాదకులుగా పత్రికను నిర్వహించారు. పోరాటాలకు పదునుపెడుతూ, సమస్యలకు అద్దంపడుతూ, విద్యారంగంలో వస్తున్న మార్పులకు ప్రత్యామ్నాయం చూపుతూ విద్యా విషయక పత్రికల్లో సాటిలేని మేటి పత్రికగా తీర్చిదిద్దారు మైనేని.

తేది.29.10.1928న గుంటూరు జిల్లా తెనాలి తాలూకా అమృతలూరులో జన్మించిన మైనేని, భాషా ప్రవీణ చదివి భాషోపాధ్యాయునిగా ఉపాధ్యాయ వృత్తి ప్రారంభించారు. చెరగని చిరునవ్వు, గంభీరమైన స్వరంతో ఆయన చేసే ఉప న్యాసం సభికులను ఎంతగానో ఆకట్టు కునేవి. ఆయన మంచి రచయిత, అభ్యుదయవాది.



ఐక్యఉపాధ్యాయ పత్రికలో ఉద్య మవార్తలేగాక ప్రశ్నోత్తరాలు, గుస గుసలు శీర్షికలతోపాటు విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల్ని నిరంతరం అధ్యయనం చేస్తూ ఉపాధ్యాయుల్లో ఉద్యమ చైతన్యం సృజనాత్మకత, సామాజిక స్పృహ పెంపొందించేలా ఆయన రచనలు ఉండేవి.

గుసగుసలు శీర్షిక అవినీతి అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగె త్తించేది. ఆనాడు మన ఉద్యమం లేని ప్రాంతంలో కూడ ఉపాధ్యాయ పత్రిక ద్వారా మన వాణిని వినిపించి ఉద్యమ స్ఫూర్తిని కలిగించింది. స్వతహాగానే సాహిత్యవేత్త అయిన మైనేని యువ రచయితలను ప్రోత్స హించేవారు. చివరగా 1990 జనవరి 12న నెల్లూరు జరిగిన జనవిజ్ఞాన వేదిక పత్రిక చెకుముకి ప్రారంభ సన్నాహక సమావేశంలో పాల్గొని పత్రిక ఎలా నిర్వహించాలో అనేక సూచనలు చేశారు. నెల్లూరు నుండి తిరిగి విజయవాడ వెళ్తూ మార్గమధ్యలో రైలులోనే గుండెనొప్పి రాగా ఒంగోలులో చికిత్స పొంది గుంటూరుకి తరలిస్తుండగా మరణించారు.

1989 జూన్‌లో నెల్లూరులో జరిగిన 5వ రాష్ట్ర మహాసభల సందర్భంగా మైనేనిగారితో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది. ఆయనతోపాటు గూడూరు డివిజన్‌లో ఫండ్ క్యాంపెయిన్‌లో పాల్గొన్నాను. ఆ సమయంలో కార్యకర్తల పట్ల ఆయన చూపిన ఆదరణ, అభిమానం, ప్రోత్సాహం, దాతల వద్ద వ్యవహరించిన తీరు అప్పుడే ఉద్యమంలోకి అడుగిడుతున్న మాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఆ తర్వాత కాలంలో తెలిసింది నాలాంటి వందలాదిమంది కార్యకర్తల్ని తయారు చేయడంలో ఆయన కృషి.

మహాసభల సందర్భంగా నెల్లూరు జిల్లా గురించి పాట రాయాలి, జిల్లా చరిత్ర తెలిపే పుస్తకం కావాలన్నారు. మా పాఠశాలలో ఉన్న ఓ పుస్తకం తెచ్చి ఇచ్చాను. తెల్లారి వెళ్ళేప్పటికి గేయం తయారైంది.

**ఇదే విక్రమ సింహపురీ**
**ఐక్యోద్యమ చైతన్య ఝరీ**
**యుటియఫ్ సోదరా స్వాగతం**
**యుటియఫ్ సోదరి స్వాగతం**

అంటూ ఆ ఒక్క రాత్రిలో ఆయన వ్రాసిన గేయం ఆ మహాసభలకే తలమానికంగా నిలిచింది.

కార్యకర్తల్ని గుర్తించి, ప్రోత్సహించి ముందుకు నడిపించడంలో ఆనాటి నాయకత్వం చేసిన కృషి వలన మన సంఘానికి సైనికుల్లాంటి కార్యకర్తలు తయారయ్యారు. ఆ కృషి కొనసాగాలి.

మారిన నేటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల్లో, కార్యకర్తల్లో అవినీతి వ్యతిరేక పోరాటాల్లో ముందుడేలా ఉద్యమ చైతన్యం కల్పించాలి. పాలకులు చేపట్టే ప్రభుత్వ విద్యారంగ వ్యతిరేక చర్యల్ని ఎదుర్కోవాలి. విద్యారంగంలో కాషాయీకరణ కార్పొరేటీకరణను వ్యతిరేకించాలి. అందుకు తగిన స్ఫూర్తిని మన ఐక్యఉపాధ్యాయ పత్రిక ద్వారా అందించాలి. ప్రతి ఉపాధ్యాయునికి, ప్రతి పాఠశాలకి మన పత్రిక అందేలా కృషి చేయాలి. మైనేనిగారి లక్ష్యం అదే.

మైనేని గారి ఆశయాలను ఆచరణలో పెట్టడమే మనం అర్పించే నిజమైన నివాళి.

## కలం ఆగిపోయిందా? - వి.బాలసుబ్రహ్మణ్యం

**కలం ఆగిపోయిందా**
**గళం మూగబోయిందా...?**
**మన జెండా మౌనంగా**
**సగం వాలిపోయిందా...?**
**తరగని నీ చిరునవ్వులు**
**గురుతులుగా మిగిలేనా...?**
**నీ కడలీ తీరానికి**
**మా పిలుపే వినపడదా....?**
**అమరుడవా మైనేని**
**అదే నమ్మమంటావా...?**
**కన్నీటి జోహర్ల**
**పదం పాడమంటావా...?** ॥కలం ఆగి॥
**నీ ఒడిలో మా వాణి**
**ఓనమాలు దిద్దుకొంది**
**నీ అడుగుల ఒరవడిలో**
**ముందుకే నడుస్తూంది**
**ఇంతింతై చైతన్యపు**
**వెల్లువలా సాగుతూంది**
**నీ గొంతు సవ్వడిలో**
**మా హృది పురివిప్పుకొంది**
**నవమానవ లోకానికి**
**శ్రీకారం పలకాలని**
**విజ్ఞానం దరహాసం**
**చీకటిపై గెలవాలని**
**అలుపెరగని పోరాటం**
**తుదికంటా సాగిస్తూ**
**చిరుదీపం వెలిగిస్తూ**
**చిరుమువ్వలు రవళిస్తూ** ॥కలం ఆగి॥

# ఇన్-కం-టాక్స్ పరిమితిని 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తూ లక్ష సంతకాల సేకరణకై ఎస్‌టిఎఫ్ఐ కార్యవర్గం పిలుపు

2016-17 కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనల సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు చెల్లించే ఆదాయపన్ను పరిమితిని 2.5లక్షల నుండి 5 లక్షలకు, పొదుపు పథకాల సొమ్ముపై రాయితీని 1.5లక్షల నుండి 3 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్‌లో తీర్మానం చేసింది.

ఎస్‌టిఎఫ్ఐ పిలుపుమేరకు కేంద్ర ఆర్థిక మంత్రికి సమర్పించే విజ్ఞాపన పత్రంపై మన రాష్ట్రంలో లక్ష సంతకాల సేకరణ క్యాంపెయిన్ నిర్వహించాలని, ఈ క్యాంపెయిన్‌ను 2016 జనవరి 1 నుండి 31 వరకు చేపట్టాలని యుటియఫ్ నిర్ణయించింది. కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు కోట్ల రూపాయల రాయితీలు ప్రకటిస్తున్న కేంద్రం అధిక ధరలు, పరోక్ష పన్నుల భారంతో సతమతమవుతున్న ఉద్యోగ వర్గాలపై భారాలు వేసి అధిక మొత్తాలను ప్రత్యక్ష పన్నుల రూపంలో ముక్కుపిండి వసూలు చేస్తున్నారని రాష్ట్ర కమిటీ విమర్శించింది.

**విజ్ఞాపన పత్రంలో పేర్కొన్న డిమాండ్స్ :**

1. సంవత్సరాదాయం 5 లక్షలలోపు ఉన్న వారికి ఆదాయపు పన్ను వర్తింపచేయరాదు.
2. సెక్షన్ 87ఏ ప్రకారం టాక్స్ రిబేట్‌ను రూ.2000/- నుండి రూ.3000/-లకు పెంచాలి. అందుకు ఆదాయ పరిమితిని రూ.5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి.
3. ఇంటి అద్దె, మెడికల్, ఎల్‌టిసి మొదలైన అలవెన్సులు మరియు మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటివి ప్రత్యేక అవసరాల నిమిత్తం మంజూరు చేయబడుతున్నందున వాటిని పన్ను లెక్కింపుకు ఆదాయంగా పరిగణించరాదు.
4. 80(సి) ప్రకారం పొందుపు మొత్తాలపై పన్ను రాయితీని 3 లక్షలకు పెంచాలి.
5. ఆదాయపన్ను లెక్కింపు ఈ విధంగా ఉండాలి.
   (అ) ఆదాయం 5 లక్షల వరకు పన్నులేదు.
   (ఆ) రూ.5,00,001 నుండి 8,00,000 - 10%
   (ఇ) రూ.8,00,001 నుండి 13,00,000 - 25%
   (ఈ) రూ.13,00,001 ఆపైన - 30%

ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ మెమోరాండంపై సంతకాలు చేసి క్యాంపెయిన్ విజయవంతం చేయాలని యుటియఫ్ కోరుతున్నది

## ఎ.బి.బర్ధన్ కు సంతాపం



భారత కమ్యూనిస్టుపార్టీ యోధుడు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎ.బి.బర్ధన్ జనవరి 2న ఢిల్లీలో మరణించారు. అవిభక్త భారత విభజిత పాకిస్తాన్‌లోని నేటి బంగ్లాదేశ్‌లో సైల్హెట్‌లో 1925 సెప్టెంబర్ 25న జన్మించారు. విద్యార్థి నాయకుడుగా, కమ్యూనిస్టునేతగా, లెజిస్లేటర్‌గా, కార్మిక నాయకుడుగా అంచెలంచలుగా ఎదిగి భారత రాజకీయాల్లో విలక్షణమైన గొప్ప వ్యక్తిగా రాణించారు. మార్క్సిస్టు సిద్ధాంతం పట్ల లోతైన అవగాహన, విశ్వసాహిత్యం అధ్యయనం వలన సమకాలీన రాజకీయాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని కమ్యూ నిస్టు ఉద్యమానికి అనువర్తింపచేసిన మేధావి. ఎఐటియుసి బాధ్యతలు నిర్వహించారు. 1996 నుండి 2015 వరకు సిపిఐ జాతీయ ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 92 సం॥ల జీవితంలో 70 సం॥లు కమ్యూనిస్టుపార్టీ బాధ్యతల్లో ఉంటూ అలుపెరగని అవిశ్రాంత పోరాటాలు నిర్వహించారు. బర్ధన్ మరణానికి యుటియఫ్ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలిపింది.





## ఎస్ఎస్‌సి - 2016 మోడల్ టెస్ట్ పేపర్లు

యుటియఫ్ అకడమిక్ విభాగం ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు (తెలుగు & ఇంగ్లీష్ మీడియం) నిత్యనూతనంగా రూపొందుతూ గత రెండు దశాబ్దాలుగా విజయవంతంగా ప్రచురించబడుతున్నాయి. విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు విశేషంగా చూరగొంటున్నాయి. అన్ని సబ్జెక్టులకు మూడు ప్రశ్నా పత్రాలు మరియు జవాబులతోపాటు అదనపు సమాచారం పొందుపరచబడుతున్నవి. కావలసిన వారు స్థానిక యుటియఫ్ కార్యాలయాలు లేదా కార్యకర్తల ద్వారా పొందవచ్చు.

**వెల రూ. 50/-**

**ఐక్యఉపాధ్యాయ ప్రచురణలు**

**చెన్నుపాటిభవన్,పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-02**

# 41వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

## 2015 డిసెంబర్ 13,14




ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యా ఫెడరేషన్ (యుటియఫ్) 41వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల సందర్భంగా డిసెంబర్ 13వ తేదీన ఒంగోలు నగరంలో ఉపాధ్యాయులు కదంతొక్కారు. విద్యారంగ సమస్యలు, పరిరక్షణ నినాదాలతో పట్టణ వీధులు మార్మోగాయి. ప్రకాశం జిల్లా ఉపాధ్యాయులతో పాటు రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన ఉపాధ్యాయుల నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

కౌన్సిల్ సమావేశాలు ప్రారంభ సూచికగా సమావేశ మందిరం (రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలు) కామ్రేడ్ నాగిరెడ్డి అనసూయ నగర్ నందు పతాకావిష్కరణలు జరిగాయి. ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని యుటియఫ్ ఉద్యమ నిర్మాతలో ఒకరైన దాచూరి రామిరెడ్డి, యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావులు ఆవిష్కరించారు.

అనంతరం స్థానిక పివిఆర్ బాలుర పాఠశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఉపాధ్యాయ ప్రదర్శన నగర ప్రధాన వీధులగుండా సాగింది.

ప్రదర్శన అగ్రభాగాన ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, వై.శ్రీనివాసులురెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ రావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వర రావు, పి.బాబురెడ్డి, రాష్ట్ర ఆఫీసు బేరర్లు, వివిధ జిల్లాల నాయకులు నడిచారు. మొదట మహిళా కార్యకర్తలు, వివిధ జిల్లాల నుండి వచ్చిన వేలాదిమంది యుటియఫ్ పతాకాలు, ప్లేకార్డులు చేబూని ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగం పరిరక్షించుకుందాం, విద్య కార్పొరేటీకరణ, కాషాయీకరణ వ్యతిరేకించండి అంటూ నినాదాలు చేస్తూ ఒంగోలు నగరంలో హోరెత్తించారు.

యుటియఫ్ ప్రదర్శనకు మద్దతుగా ప్రజాసంఘాలు, మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, ఏపి మెడికల్ సేల్స్ రెప్రజంటేటివ్స్ యూనియన్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, ప్రజాశక్తి ఎడిషన్ కమిటీల ఆధ్వర్యంలో సంఘీభావం తెలుపుతూ ఒంగోలు ప్రధాన కూడళ్ళలో నిలిచి పూలు జల్లుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక విద్యార్థి సంఘాల ఐక్యత వర్ధిల్లాలని సంఘీభావం ప్రకటించారు. బహిరంగసభ ప్రాంగణం డిఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్ వరకు ప్రదర్శన ఉత్సాహభరితంగా సాగింది.

### ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

ఉపాధ్యాయుల ప్రదర్శన సందర్భంగా పిసి పల్లి మండలం, పెద అలవలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన కోలాట ప్రదర్శన అందరిని ఆకట్టుకొంది.

**జెండా ఊంచా రహే హమారా**

**కమ్మని అమ్మ రాగం ఎంత గొప్ప సంద్రం** లాంటి అభ్యుదయ పాటలకు చిన్నారుల లయబద్ధంగా కోలాట ప్రదర్శన ఇచ్చారు.

ప్రజానాట్యమండలి కళాకారుల డప్పుల ప్రదర్శన ఉపాధ్యాయులను ఉత్సాహపరించింది.

### ప్రభుత్వ రంగాన్ని కాపాడాలి

**– పిడిఎఫ్ నేత విఠపు బాలసుబ్రహ్మణ్యం**



యుటియఫ్ 41వ రాష్ట్ర కౌన్సిల్ సందర్భంగా ఒంగోలు డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు పూనుకున్నా యని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఉపాధ్యాయుల కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు.

బహిరంగ సభ ప్రారంభంలో ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్య చిత్రపటానికి యుటియఫ్ సీనియర్ నాయకులు మాజీ శాసనమండలి సభ్యులు డి.రామిరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ 1974లో 40మందితో ప్రారంభమైన యుటియఫ్ నేడు లక్షమందికి ఎదిగిందని, ఉద్యమాల ద్వార అనేక సౌకర్యాలు సాధించుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో అనేక మార్పులు తెస్తున్నాయని అవన్నీ కార్పొరేట్‌కు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. ఉపాధ్యాయులు గ్రామాల్లో ప్రజలతో మమేకమై పనిచేయాలని పిలుపు నిచ్చారు.



ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు మూసివేయడంలో ప్రకాశం జిల్లా డిఇఓ రికార్డులు నెలకొల్పుతున్నా రని విమర్శించారు. పాఠశాలలు కాపాడుకునేందుకు యుటియఫ్‌తో కలిసి పోరాడతామని అన్నారు.



ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలు మూసివేయడాన్ని వ్యతిరేకించాలని అన్నారు.



మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ యూనివర్శిటీల బిల్లు తెచ్చి యూనివర్శిటీలను కార్పొరేట్‌ల చేతుల్లో పెట్టేందుకు రంగం సిద్ధం చేసిందని విమర్శించారు.



యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న విద్యావ్యతిరేక విధానాలపై ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. ప్రతి కార్యకర్త తమ స్కూల్‌ను దత్తత తీసుకొని అభివృద్ధి చేసి ప్రభుత్వ దుష్ప్రచారాన్ని ఎదుర్కోవాలన్నారు.



రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చెన్నుపాటి ఆశయాలతో నిర్మించిన యుటియఫ్‌ని నిర్మాణాత్మకమైన సమరశీలమైన సంఘంగా తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు.

తొలుత రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు అతిథులకు ఆహ్వానం పలుకగా ప్రకాశం జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి వందన సమర్పణతో బహిరంగసభ ముగిసింది.

సుమారు 3వేలమంది ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ సభకు యుటియఫ్ ప్రకాశం జిల్లాశాఖ చక్కని ఏర్పాట్లు చేసింది.

## ఉత్తేజపరిచిన కళారూపాలు

బహిరంగ సభ అనంతరం తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు, పాటలు ఉపాధ్యాయులను ఎంతో ఆకట్టుకున్నాయి. మూఢాచారాలు, అన్యాయాలను ఎదిరించాలనే గేయ రూపాలు ఉపాధ్యాయుల్ని ఉత్తేజపరిచాయి.

## 41వ రాష్ట్ర జనరల్ కౌన్సిల్

13వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక (రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలు) నాగిరెడ్డి అనసూయ ప్రాంగణంలో 41వ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమైనాయి. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా సీనియర్ నాయకులు దాచూరి రామిరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా రామిరెడ్డిగారు మాట్లాడుతూ యుటియఫ్ కార్యకర్తలు, నాయకులు ప్రతిరోజు అంతర్జాతీయ, జాతీయంగా వచ్చే మార్పులను అధ్యయనం చేయాలన్నారు. పత్రికలు, సాహిత్యం చదవాలన్నారు. అవినీతి వ్యతిరేక పోరాటాలతో విద్యారంగరక్షణకు పనిచేసి యుటియఫ్‌ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం, అసహనం పెరిగాయన్నారు. సంస్కరణలు వేగవంతం చేశారని విమర్శించారు. సంస్కరణల ఫలితంగా నిరుద్యోగం పెరగటం, రైతుల ఆత్మహత్యలు, కార్మికుల హక్కులు రద్దు అవుతున్నాయని, మహిళల హక్కులు, ప్రజాస్వామిక హక్కులపై దాడులు పెరిగాయన్నారు. పిఆర్‌సి 43% ఫిట్‌మెంట్‌తో సాధించడం, ప్రభుత్వ అక్రమ బదిలీలు రద్దు చేయించుకోవడంలో ఐక్య ఉద్యమాల్లో చురుకుగా ఉన్నామని అన్నారు.

యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో కలిసి రేషనలైజేషన్, బదిలీల్లో అనేక సమస్యలు పరిష్కరించుకున్నామని అన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి గత సంవత్సర కాలంలో జరిగిన కార్యకలాపాల నివేదికను సవివరంగా ప్రవేశపెట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ప్రజావ్యతిరేక ధోరణితో ఉన్నాయన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు స్థానే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో 15వేలపైగా ఖాళీలు ఉంటే 10వేలకే డిఎస్‌సి ప్రకటించి, నేటికి భర్తీ చేయలేదని విమర్శించారు.

ప్రభుత్వ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి ఇప్పుడు ఉపాధ్యాయులే దీనికి కారణం అంటూ తప్పుకోజూస్తున్నారు. దీన్ని సంఘటితంగా ఎదుర్కోవాలన్నారు. అందుకోసం ఉద్యమాన్ని బలోపేతం చేయాలని గత కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాల్లో కొన్ని ప్రాంతాల్లో ఉద్యమం బలపడిందని, రాబోయే సంవత్సరంలో రాష్ట్రంలో అన్ని మండల, పట్టణ శాఖలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.

గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలు పరిశీలించుకుని ముందుకు వెళ్ళాలన్నారు.

పత్రికా క్యాంపెయిన్స్ అన్ని జిల్లాల్లో సమానంగా జరగాలి. స్థానిక పోరాటాలు పెరగాలని అన్నారు. జిల్లాలవారీ నిర్మాణాలను సోదాహరణతో విశ్లేషించి భవిష్యత్ కర్తవ్యాలను సూచించారు.

రాష్ట్ర కోశాధికారి ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు ఆడిట్ రిపోర్టు ప్రవేశపెడుతూ పలు సూచనలు చేశారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మహిళా విభాగం కార్యక్రమాల గురించి వివరించారు.

13 జిల్లా నుండి పాల్గొన్న ప్రతినిధులు జిల్లాల వారీగా చర్చించుకుని చర్చల్లో పాల్గొన్నారు.

చర్చల అనంతరం ప్రధానకార్యదర్శి సమాధానం ఇచ్చారు.

రాష్ట్ర ఆఫీసు బేరర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టారు.

నివేదికలు, తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.

## దేశంలో పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- నాగటి నారాయణ**



రాష్ట్ర కౌన్సిల్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉద్యోగుల, కార్మికుల హక్కులు కాలరాస్తున్నాయన్నారు. కేంద్రం ప్రకటించిన 10వ పీఆర్‌సీలో వేతనాలు కోత విధించారన్నారు. కార్మిక చట్టాలు మార్పు చేస్తున్నారని విమర్శించారు.

విద్యాహక్కు చట్టం అమలు కావడంలేదని మరల డిటెన్షన్ విధానం, నూతన విద్యావిధానం అంటూ ప్రభుత్వం విద్యారంగాన్ని దెబ్బతీయనున్నాయని అన్నారు.

రాబోవు రోజుల్లో ప్రభుత్వాలు చేసే విద్యావ్యతిరేక చర్యల్ని ఎదిరించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## నూతన కమిటీ ఎన్నిక

గౌరవాధ్యక్షులు ఎన్.నర్సింహులు, అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు సహాధ్యక్షులు కె.విజయగౌరి, ఎన్.వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, కోశాధికారి కె.సంజీవరెడ్డి.

**కార్యదర్శులు :**

కెఎస్ఎస్ ప్రసాద్, ఎన్.సోమచంద్రారెడ్డి, ఎస్‌కె సాబ్జీ, సి.చంద్రశేఖర్, కె.శ్రీనివాసరావు, జి.గిరిధర్, డి.రాము, ఎస్.జయప్రభ, ఎస్.మహమ్మద్ జిలాన్, బి.శ్రీదేవి.

రాష్ట్ర కార్యవర్గం 80మందితో ఏకగ్రీవంగా ఎన్నికైంది.

**ఆడిట్ కమిటీ :** ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, సభ్యులు బి.మాణిక్యంశెట్టి, కె.కృష్ణమూర్తి, ఎస్‌వి సుబ్బరాజు,ఎస్.కిషోర్‌కుమార్.

**ఐక్యఉపాధ్యాయ :**

ప్రధానసంపాదకులు ఎన్.కుమార్‌రాజా, సభ్యులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి, టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, సిహెచ్.శ్రీహరి, జి.ప్రభాకరవర్మ.

**ప్రచురణల కమిటీ :**

చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, కన్వీనర్ వై.నాగభూషణరావు, సభ్యులు బివి రమణమూర్తి, ఎంవి రంగాచార్యులు, కెఎస్ఎస్ ప్రసాద్.

## సామాజిక విప్లవకారిణి

# సావిత్రీబాయిపూలే



సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావుపూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు... పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి...స్త్రీల విముక్తికోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి. మంచి వక్త... కులం, పితృస్వామ్యంపై కలం యుద్ధం నడిపిన కవయిత్రి.. యుక్తవయసులోనే తన సౌఖ్యాలను వదులుకొని శూద్రులకు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవి. స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కుగా ఉంటుందని, అందుకే అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి.. అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి.

1831 జనవరి 3న పశ్చిమ మహారాష్ట్రలోని సతారా జిల్లా నయ్‌గావ్‌లో సావిత్రాబాయి జన్మించింది. తొమ్మిదేండ్ల వయస్సున జ్యోతిరావుపూలేను వివాహమాడింది. నిరక్షరాస్యురాలిగా ఉన్న సావిత్రిబాయికి భర్త జ్యోతి రావు పూలే మొదటి గురువు. విద్యాజ్ఞానం నేర్పి సామాజికోపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. 1848 నాటికి భర్తతో కలిసి శూద్రకులాల బాలికల కోసం పూనేలో మొదటి పాఠశాల ప్రారంభించారు. మార్క్స్ చెప్పినట్టుగా తత్వవేత్తలు ఈ ప్రపంచాన్ని పరిపరివిధాలుగా పరిశీలించారు. కానీ అసలు విషయం దానిని మార్చటం అనే మాటలను అక్షరాలా ఋజువు చేస్తూ ఆచరణాత్మకంగా నిలిచిన సావిత్రిబాయి భావితరాలకు స్ఫూర్తి; న్యాయం, ప్రజాస్వామ్యం, స్త్రీ పురుష సమానత్వం అనే ఆదర్శాలు సావిత్రిబాయి పూలే వ్యక్తిత్వంలో సహజగుణాలుగా నిలిచి పోయిన గొప్పలక్షణాలు. ఆ రోజుల్లోనే సావిత్రిబాయి పురుషులతో కలిసి పురుషాధిక్యతపై ఉద్యమం నడిపారు. 19వ శతాబ్దంలో కుల వ్యతిరేక ఉద్యమాల్లో స్త్రీ హక్కుల పోరాటంలో సావిత్రిబాయి నిర్వహించిన పాత్ర మరువలేము. నాటి సామాజికోద్య మాలలో నాయకత్వ స్థానాల్లో నిలిచిన ఏకైక మహిళ సావిత్రిబాయి. బ్రాహ్మణీయ ఆధిపత్య వర్గాల చేతుల్లోని ఉద్యమాలకు ప్రత్యామ్నాయం గా సాగిన పోరాటాల్లో శూద్రుల పక్షపాతిగా అగ్రభాగాన నిలిచి మహిళలను చైతన్యులను చేశారు. 1852లోనే మహిళాసేవ మండల్ పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారు. అనాధ బాలలు, శూద్రబాలికలు అందరూ తమ బిడ్డలేనని భావించారు. 1874లో ఒక బ్రాహ్మణ వితంతువు బిడ్డను పూలే దంపతులు దత్తపుత్రుడిగా స్వీకరించారు. ఒక బ్రాహ్మణ వితంతువు గర్భవతి కాగా ఆత్మహత్యకు ప్రయత్నించిన ఆమెను పూలే దంపతులు రక్షించి ఆమెకు కలగబోయే బిడ్డను తాము పెంచు తామని భరోసా ఇచ్చి, పుట్టిన ఆ బిడ్డకు యశ్వంత అనే పేరు పెట్టి పెద్ద వాడిని చేసి డాక్టర్‌ను చేశారు.

1873లోనే సత్యశోధక్ సమాజం మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు అనేకం జరిపించారు. భార్యను కోల్పోయిన ఒక యువకుడికి తన స్నేహితురాలి బిడ్డతో పెండ్లి చేశారు సావిత్రిబాయి. పురోహితుడు లేకుండా ఒక వివాహం జరపడం చరిత్రలోనే మొదటి సారి.

నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత చాలా గొప్పది. ఆమె తన భర్తకు తోడునీడగా నడవడం మాత్రమే కాక, స్వయంగానే ఆమె సామాజిక విప్లవ మాతృమూర్తి. ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ గొప్ప సృజనశీలిగా స్ఫూర్తిదాయినిగా ఎదిగిన నాయకురాలు. 19వ శతాబ్దంలో ఆమె సాగించిన కృషి ముందు కులం, వర్గం, లింగవివక్ష వంటి శక్తులన్నీ తలవంచక తప్పలేదు. విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ అనేక ఉద్యమాలు నడిపారు. వితంతువులకు వివాహాలు నిర్వహించారు. సత్యశోధక సమాజం పేరిట ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు ఆమె నాయకత్వంలోనే జరిగాయి. 1896-97లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని దళితులు పేదలకు జోలెపట్టి విరాళాలు సేకరించి అందించారు. ప్లేగు వ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు.

1848లో మొట్టమొదటిగా పూణెలో ఒక ఇంట్లో బాలికా పాఠశాల ప్రారంభించగా తొమ్మిదిమంది విద్యార్థులు చేరారు. సావిత్రిబాయి, ఆమె స్నేహితురాలు ఫాతిమా షేక్ ఇరువురు ధృఢసంకల్పంతో ఈ పాఠశాల నడిపారు. పాఠశాల నడిపితే ఆనాటి బ్రాహ్మణీయ ఆధిపత్య వాదులు తీవ్ర వ్యతిరేకత ప్రదర్శించారు. పాఠశాలకు రోజూ వెళ్ళే దారిలో ఆమెను ఎన్నో వేధింపులు, అవమానాలకు గురిచేశారు. పేడ, మట్టి, బురద వంటివి మీద విసిరి అవమానించి, అసభ్య పదజాలంతో దూషించేవారు. అయినప్పటికీ తన లక్ష్యం కోసం పాత చీర ధరించి స్కూల్లోకి వెళ్ళి మరో చీరమార్చుకుని పాఠాలు నేర్పేవారు.

సావిత్రిబాయి పూలే గొప్ప కవి, రచయిత్రి, చక్కటి ఆలోచనలు, త్యాగం, సేవ, నిబద్ధత కలిగిన మహిళ. 1854లో కావ్యపూలే అనే ఒక కవిత సంపుటి రచించారు. అభంగ్ అనే రచన ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉండేది. సూటిగా, సరళంగా ప్రకృతి వర్ణన జానపద కళలు, ప్రతిబింబించే కావ్య రచనలు చేశారామె. 1891 లో ప్యాన్‌కాశీ సుభోధ్ రత్నాకర్ 11 పేరిట కవితా సంపుటిని ప్రచురించారు. పండగలు, పబ్బాలు వంటి ఆర్భాటాలకోసం శక్తికి మించిన ఖర్చులుచేసి అప్పులపాలయ్యే వాళ్ళను విమర్శిస్తూ "కర్జ్"

అనే వ్యాసం రాశారు. మూఢ విశ్వాసాలు ఆచరించినంత కాలం ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పురాదని గుర్తించి హేతుబద్ధత కవితల్లో ప్రతి బింబించేవారు.

సావిత్రిబాయికి మహాత్మా జ్యోతిరావ్ పూలే అంటే ఎనలేని గౌరవం. పరస్పర ప్రేమానురాగాలతో జీవనం సాగించారు. ఇరువురి మధ్య ఏర్పడిన ప్రేమ ఉమ్మడి లక్ష్యాలకోసం ముందుకు సాగింది. ఏ దంపతు లకైనా సంతానం కలగకపోతే స్త్రీని బాధ్యురాలిని చేయడం, గొడ్రాలు అని నిందించడం సర్వసామాన్యం. కానీ పూలే ఏనాడూ సావిత్రిని అలా నిందించలేదు.

1870లో దేశంలో తీవ్ర కరువు దుర్భిక్షం ఏర్పడినప్పుడు పూలే దంపతులు చేసినకృషి మరువలేనిది. కరువు వాతబడిన కుటుంబాల్లోని అనాథ బాలలకోసం వాళ్ళు ఒక పాఠశాల నెలకొల్పి వసతి కల్పించారు. 1890 నవంబర్ 28న మహాత్మా జ్యోతిరావుపూలే మరణించారు. చితికి సావిత్రిబాయి నిప్పుపెట్టారు. అనంతరం సత్యశోధక సమాజం బాధ్యతలన్నింటినీ స్వయాన తానే నిర్వహించారు. 1893 ఎస్వాడ్‌లో సంస్థ తరపున ఆమె ఒక సభ నిర్వహించారు. 1896లో కరువు సంభవించినప్పుడు ప్రభుత్వంతో ఆమె పోరాడి బాధితుల కోసం నిధులు మంజూరు చేయించారు. ప్లేగువ్యాధి సోకిన ఒక రోగికి సేవ చేసే క్రమంలో సావిత్రిబాయి ప్లేగు వ్యాధికి గురయ్యారు. చివరికి 1897 మార్చి 10న ఆమె కన్నుమూశారు. కుమారుడు యశ్వంత్ ఆమెకు అంత్యక్రియలు నిర్వహించారు.

సావిత్రిబాయిపూలే నాడు అందరికీ విద్య, మహిళా విద్యపై కృషి చేస్తే నేటి పాలకులు విద్యను సంతలో సరుకులా అమ్ముకుంటూ కొనగలిగిన కొందరికే పరిమితం చేసి, పేదలకు ఉన్నత విద్యను దూరం చేస్తున్నారు. కేంద్రపాలకులు విద్యారంగంలో కాషాయీకరణ పేరిట మతఛాంధసపు మూఢవిశ్వాసాలను నెలకొల్పి, శాస్త్రీయ విద్యకు, దేశ సమైక్యత సమగ్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. చరిత్రను, సామాజిక, సాహిత్యశాస్త్రాలను సమాధి చేస్తున్నారు. మహిళలు ఎలాంటి దుస్తులు ధరించాలో, ఎంతమంది పిల్లల్ని కనాలో వారే శాసిస్తున్నారు. మహిళల హక్కులపై దాడి తీవ్రమైంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానం అమలుకు నోచుకోవడం లేదు. ప్రైవేట్ యూనివర్శిటీల పేరిట ఉన్నత విద్యను సంపన్నవర్గాలకు కట్ట పెడుతున్నారు.

సావిత్రిబాయి పూలే కలలు నెరవేర్చాలంటే నేటి యువతరం, విద్యార్థులు, యువజనులు ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలి, ఆచరించాలి. అందరికీ విద్యకోసం పోరాటాలను ఉధృతం చేయాలి. ఈ దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయిపూలే కాబట్టి, ఆమె పుట్టినరోజు జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి. ఆధునిక భారతా వనికి ఆద్యంతం ఆమె ఆదర్శం.

సావిత్రిబాయిపూలే ఏ విప్లవాత్మక లక్ష్యాన్ని సాధించాలని జీవి తాంతం తపించారో ఆ లక్ష్యం ఈనాటికీ సామాజిక ప్రజాస్వామిక వాదుల ముందు ఓ సవాల్‌గానే నిలిచింది. ఈ సమాజాన్ని చూస్తే మేడిపండు చందంగా కనిపిస్తోంది. ఎంతగానో మారినట్టు అన్పిస్తుంది. కానీ ఈ దేశంలో దళితులు, బలహీన గిరిజన వర్గాలు, మైనార్టీలు నేటికీ సామాజిక పీడన, ఆర్థిక దోపిడీ, సాంస్కృతిక బానిసత్వం అనుభ విస్తున్నారు. ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులు, ముఖ్యమంత్రు లుగా కొందరు వ్యక్తులు విధానసభల్లోకి వెళ్ళినప్పటికీ మార్పులేమీ కనిపించటం లేదు. ఇప్పటికి మన పార్లమెంట్‌లోని మహిళలు 12.2% మాత్రమే. 2010 మార్చినుండి 33% రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లో ఉంది.

స్వాతంత్ర్యం వచ్చి 68 సం॥లు అవుతున్నా మహిళల అక్షరాస్యత దేశంలో 65.46%. ఆంధ్రలో 59.1%, గ్రామీణ ప్రాంతాలు 51.5% మాత్రమే. ఎస్‌సిల్లో 56, ఎస్‌టిలో 42.8% మాత్రమే అక్షరాస్యులుగా ఉన్నారు. కేంద్ర కార్మికశాఖ లెక్కల ప్రకారం మహిళలు ఉద్యోగాలు పట్టణాల్లో 14.7%, గ్రామీణ ప్రాంతంలో 24.8% ఉన్నారు. మహిళా ఉపాధి కల్పనలో మన దేశం 120వ స్థానంలో ఉంది. వేతనాలు చెల్లింపులు సగటున పురుషులకు రూ.470/- అయితే మహిళలకు రూ.366/-గా ఉంది. సంస్కరణల ప్రభావంతో ఆర్థిక అభివృద్ధి జరిగిందని పాలకులు ప్రకటిస్తున్నారు. ప్రపంచ ఆర్థిక నివేదిక ఆధారంగా చూస్తే 142 దేశాలలో విద్యావకాశాల్లో 2006లో 102వ స్థానంలో ఉన్నాం. 2014లో 126వ స్థానంకి చేరాం. ఆరోగ్యంలో 2006లో 103వ స్థానంలో ఉండగా 2014లో 141వ స్థానంలో వున్నాం.

ఆర్థికాభివృద్ధి సంస్కరణ అమలు జరిగిన కొలది లింగవివక్షత పెరుగుతున్నట్లు స్పష్టం అవుతోంది. వ్యాపార ప్రకటనల్లో స్త్రీలను అందమైన వస్తువులుగా చూపుతున్నారు. ప్రతి 1000మంది మగ పిల్లలకు 935మంది ఆడపిల్లలు ఉన్నారు.

1829లో సతీసహగమన నిషేధ చట్టం నుండి 2013లో నిర్భయ చట్టం వరకు మహిళల రక్షణకు అనేక చట్టాలున్నాయి. అయిన అమలు కావడం లేదు.

- నిర్భయం, రిషితేశ్వరి లాంటి వారు ఎందరో బలి అవుతున్నారు.
- భ్రూణ హత్యలతో ఆడపిల్లలను చిదిమేస్తున్నారు.
- బాల్యవివాహాలు, వరకట్న హత్యలు కొనసాగుతున్నాయి.
- రోజుల పసికందు నుండి ముదుసలి వరకు అత్యాచారాలు, లైంగిక వేధింపులు- పనిచేసే చోటే కాదు కుటుంబాల్లో సైతం పెరిగి పోయాయి.
- మూఢాచారాలతో వితంతువులను ఇంకా దూరంగా వుంచు తున్నారు.
- జాతి, కుల, మత, వివక్షతల గురించి చెబుతుంటాం కాని ఆయా జాతులు, కులాల, మతాల్లో సైతం మహిళలు అణిచివేతకు గురవుతున్నారు.
- ఉద్యోగినులపై దాడులు పెరుగుతున్నాయి.
- సమాజంలో స్త్రీల రెండవ తరగతి పౌరులుగా చూడబడు తున్నారు. కొంతమందికి స్వంత ఆస్తులు. ఉద్యోగులు ఉన్నా వారి సంపాదన పై వారికి హక్కులేదు.

వేల సంవత్సరాలుగా అణిచివేత ఫలితాలు ఈనాటికి స్త్రీలు అను భవిస్తున్నారు. దీనికితోడు సంస్కరణల ద్వారా ఏర్పడిన అభివృద్ధి కారణం గా పెరుగుతున్న అసమానతలు స్త్రీల స్థాయిని ఇంక దిగజార్చు తున్నాయి. స్త్రీల ఉనికికే ప్రశ్నార్థకమవుతోంది. ప్రజా సంఘాలు, రాజ కీయ పార్టీలు స్త్రీల సమస్యలను సముచిత స్థానం ఇచ్చి ఉద్యమాల వైపుకి వారిని సమీకరించాలి.

స్త్రీలలో ఆందోళననూ, ప్రచారాన్ని, వాళ్ళను చైతన్యపరిచే కర్తవ్యాన్ని మనవాళ్ళు అప్రధాన విషయంగా చూస్తున్నారు. అది కేవలం మహిళా కార్యకర్తల పనిగా భావిస్తున్నారు. ఇది సరైందికాదు.

"ప్రొఫెసర్ అమర్త్యసేన్ మాటల్లో స్త్రీల అభివృద్ధి మొత్తం సమాజానికి వెలుగునిస్తుంది." సావిత్రిబాయిపూలే ఆశయంకూడా అదే! ఆమె ఆశయాన్ని సాధించడం కోసం ఉద్యమించడమే సావిత్రిబాయికి అర్పించే నిజమైన నివాళి.

**(జనవరి 3, సావిత్రిబాయి జయంతి...)**

# ప్రశ్నించడం నేర్పుదామా?



"సమాజంలో మన చుట్టూ ఇన్ని అన్యాయాలు, అక్రమాలు జరుగుతూ ఉంటే ఎవరూ ఎందుకు అడగరు? ఎందుకు ప్రశ్నించరు?"

ఇది మనలో చాలా మందికి తరచూ వచ్చే సందేహం. ఈ ప్రశ్నించడం అనే లక్షణం, అలవాటు మనకి చిన్నప్పుడు సహజంగా అబ్బుతుంది. ఇళ్లల్లో మాటలు నేర్చిన కొత్తలో చిన్న పిల్లలు అడిగే ప్రశ్నలకి అంతు ఉండదు. అలా అడుగుతూనే ఉంటారు. పెద్దవాళ్లం వారి సహజ లక్షణాల్లో యధాశక్తి చంపేస్తూ పోతాం. "అలా అడగకూడదు" "పెద్దవాళ్లని అలా అడగొచ్చా" "తప్పు, సారీ చెప్పు తాతయ్యకి" ఇలాంటివి పిల్లల్ని జాగ్రత్తగా పెంచుతున్నామని భ్రమల్లో బతికేస్తూ ఉండే తల్లిదండ్రులు తరుచుగా ఉపయోగిస్తూ ఉంటారు.

## కబుర్లు



ఎంవిఎస్ శర్మ,ఎమ్మెల్సీ

నా చిన్నతనంలో నా ఐదో క్లాసులో ఉన్నప్పుడు మా ఇంటికి వచ్చిన ఒక పెద్దాయన నన్ను నా చదువు గురించి అడిగేడు. తెలుగులో నాదే క్లాస్ ఫస్ట్ అని చెప్పేను. "అలాగా! అయితే అ కి కొమ్మిస్తే ఏమవుతుందో చెప్పు?" అని అడిగేడు. "అలా అ కి కొమ్మివ్వరు" అని చెప్పా" "క కి కొమ్మిస్తే కు, మ కి కొమ్మిస్తే ము అవుతుంది కదా అలాగే అ కి కొమ్మిస్తే ఉ అవుతుంది గదా?" అని ఆయన మళ్లీ అడిగేడు. "అలా అవదు" అని మళ్లీ చెప్పాను. "ఎందుకు అవదు? మీ టీచర్ని అడిగి నాకు చెప్పు" అన్నాడాయన. అతగాడి ప్రశ్న నా బుర్రని పాడు చేసేసింది. మర్నాడు టీచర్ని అడిగాను. ఆయన బుర్ర గోక్కుని " ముందు పాఠం చదూ" అని దబాయించేడు. ఈ ప్రశ్న నన్ను వెంటాడింది. చివరికి హైస్కూల్లో మా తెలుగు మాస్టారు చెప్పేడిలా.

"అ నుంచి అః వరకూ ఉన్న అక్షరాలు అచ్చులు, తక్కినవి హల్లులు. అచ్చులు ఓటర్ల లాంటివి. వాటికి స్వతహాగా ప్రతిపత్తి ఉంటుంది. అంటే ఆ అక్షరాల్ని అలా వాడుకోవచ్చు. వాటికి పక్కన మరో అక్షరం కలవాల్సిందే తప్ప కొమ్ములు, దీర్ఘాలు, ఒత్తులు పెట్టడానికి లేదు. అదే హల్లులైతే రాజకీయ నాయకుల్లాంటివి. స్వయం ప్రతిపత్తి లేదు. అచ్చులు అనే ఓటర్లు కలిస్తేనే హల్లుకి విలువ. క్+అ = క, క్+ఈ = కీ ఇలాంటి పద్ధతి తెలుగు భాష ప్రత్యేకత. అందుకనే తెలుగులో స్పెల్లింగు చెప్పు అని మేం అడగం. అదే ఇంగ్లీషు అయితే ప్రతి దానికీ వేర్వేరు స్పెల్లింగు ఉంటుంది. ఉచ్చరించేటప్పుడు ఒ కలా, రాసేటప్పుడు ఇంకోలా ఉంటుంది. అలాంటి గందరగోళం తెలుగులో లేదు".

ఈ వివరణతో నాకేమో తెలుగు మీద మమకారం పెరిగి పోయింది. 'అ' కి కొమ్ము ఎందుకివ్వరు? అన్న ప్రశ్న వెనక తెలుగు భాష ప్రాశస్త్యం ఉందని నాకు తెలియాలనే ఆ పెద్దాయన నాకు సందేహం అంటించి పోయేడు. తర్వాత తెలిసింది ఆయన ఓరియంటల్ కాలేజి ప్రిన్సిపాల్గా పని చేశారని.

కన్యాశుల్కం నాటకంలో కరటక శాస్త్రులు వేసవి శలవులకి ఇంటికొచ్చిన మేనల్లుడిని " ఓ పద్యం చదవరా అబ్బీ" అనడుగుతాడు. వెంకటేశం " నలదమయంతులిద్దరు మన: ప్రభావానల దగ్ధమానులై..." అంటూ చదవగానే " మన: ప్రభవానలమంటే ఏమిట్రా?" అనడుగు తాడు. పక్కనే ఉన్న గిరీశం అందుకొని " పట్నం స్కూళ్లలో అర్థాలూ గట్రా చెప్పరండి. ఊరికే వేదంలాగా బట్టీయం వేయిస్తారు" అని వెంకటేశాన్ని కవర్ చేసుకొస్తాడు.

అర్థాలు వివరించి చెప్పకుండా భట్టీయం వేయించడం వల్ల వెంకటేశాలే తయారవుతారని మహానుభావుడు గురజాడ వంద సంవత్సరాల క్రితమే హెచ్చరించేడు. గిరీశం లాంటి మేస్టర్ల వల్ల వచ్చిన ప్రమాదం ఇది. "చుట్ట కాల్చడం తప్ప మీ నుంచి నేర్చుకున్న దేమీ లేదు" అని వెంకటేశం అంటాడు.

ఇప్పుడు మన చదువుల పరిస్థితి, ముఖ్యంగా కార్పొరేట్ స్కూళ్ల పరిస్థితి ఎలా ఉంది? మార్కులు, ర్యాంకుల గోలే తప్ప పిల్లలకి సబ్జెక్టు అర్థమయిందా? లేదా? అన్నది ఎవరైనా పట్టించుకున్నారా? ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నల్లో ఎ,బి,సి,డి ఆప్షన్లలో దేనికి టిక్కు పెట్టాలో గుర్తుంచుకుంటే చాలు ర్యాంకులు వచ్చేస్తాయని కోచింగ్ ఇచ్చి, పదే,పదే రుబ్బించడమే తప్ప సబ్జెక్టు ఎవరికి పట్టింది? విద్యామంత్రి గారేమో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ కార్పొరేట్ స్థాయిలో మెరుగుచేస్తామని (దిగజార్చుతామని) సగర్వంగా ప్రకటించేస్తున్నారు. జిల్లా కలెక్టర్లు "మీరేం చేస్తారో తెలియదు. టెన్త్లో 100 శాతం రిజల్ట్ రావాల్సిందే" అంటూ వందశాతం రిజల్ట్ కోసం ఏ పద్ధతిని అనుసరించినా తప్పులేదు సుమా అన్న సూచనలు ఇచ్చేస్తున్నారు. ఈ మొత్తం గోలలో పిల్లలు ప్రశ్నించడం మర్చిపోయేరు. కార్పొరేట్ స్కూళ్ల పిల్లలైతే మరీను. సమాధానాలేమిటో గుర్తుంచుకోవడమే తప్ప తాముకూడా ప్రశ్నించవచ్చు అన్నది వాళ్లు ఎల్కెజి నుంచి మరిచిపోయేరు.

ఇలా మరిచిపోయి, మరిచిపోయి, వాళ్లు పెద్దవాళ్లయిపోతున్నారు. ఉద్యోగాలూ చేసేస్తున్నారు. యజమానిని ప్రశ్నించడం తెలియదు వాళ్లకి; అధికారుల్ని నిలవెయ్యడం తెలియదు; అన్నట్టు యూనియన్ నాయకుల్ని కూడా వాళ్లేమీ అడగరండోయ్. వాళ్లకి ప్రశ్నించడం తెలీదు కదా? రాజకీయ నాయకులు ఇచ్చిన వాగ్దానాలని ఎందుకు అమలు చెయ్యరో ప్రశ్నించరు. ఓట్లకి డబ్బులిస్తే ఎందుకిస్తున్నారని అడక్కుండా పుచ్చుకుంటున్నారు. ఇలా పుచ్చుకున్న వారిలో టీచర్లు కూడా ఉన్నారు సుమా! ఇది నవ్వుకునే విషయం కాదు. మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో సాగుతున్న భయంకరమైన విషాద ఘట్టం. ప్రశ్నించేవారు లేక అడ్డగోలు దోపిడీ పెరిగిపోతోంది. ఇసక నుంచి మంచినీటి నుంచి భూమితో సహా సమస్త సంపదల్ని కొందరు వ్యక్తులు యథేచ్ఛగా దోచుకోడం, ప్రజల హక్కుల్ని కాలరాయడం పెరిగిపోతోంది.

ప్రశ్నించడం మరిచిపోయిన జనం ఏం చెయ్యాలో తెలియక దిక్కులు చూస్తున్నారు. ముప్ఫై సంవత్సరాల విద్య కార్పొరేటీకరణ ఫలితం ఇది.

# జీతనష్టపు సెలవు - ఇంక్రిమెంట్ పై ప్రభావం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వారి సర్వీసులో వైద్య కారణములపై కాని, వ్యక్తిగత కారణాలపైగాని జీత నష్టపు సెలవు వాడుకొనే అవకాశం వుంది. జీత నష్టపు సెలవు వాడు కొన్నప్పుడు దాని ప్రభావం ఇంక్రిమెంట్‌పై ఏ విధంగా ఉంటుందో తెలుసుకుందాం.

భారత ప్రభుత్వం Memo. No.F(22)E-III(A)/73 Fin., Dt.17.18.1974 ద్వారా ఉద్యోగి నెల మధ్యలో ఎప్పుడు చేరినా ఇంక్రి మెంట్ మొదటి తేదీనే వస్తుందని పేర్కొనటం జరిగింది. ఆ ఉత్తర్వులకు అనుగుణంగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిఓ ఎంఎస్ నం.133 ఆర్థిక; తేది.13.05.1974 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఇంక్రి మెంట్ నెల మొదటి తేదీ నుండి వస్తుందని పేర్కొనడం జరిగింది.

ఎం.వెంకటేశ్వరరెడ్డి
ప్రకాశం జిల్లా

దీనికి సంబంధించిన అనేక వివరణలు మెమో నం.49643-ఎ-2111 ఎఫ్ఆర్-2-74-1 ఆర్థిక; తేది.6.10.1974 ద్వారా స్పష్టంగా ఇవ్వడం జరిగింది.

ఉద్యోగి ఎన్ని రోజులు జీతనష్టపు సెలవులో ఉన్నాడో ఆ మేరకు ఇంక్రిమెంట్ వాయిదా, జీతనష్టపు సెలవు వలన వాయిదా పడిన ఇంక్రి మెంట్ నెల మధ్యలో వచ్చినా మొదటి తేదీనుండి ఇంక్రిమెంట్ చెల్లించ బడుతుంది. ఇంక్రిమెంట్ కొరకు జీతనష్టపు సెలవు రోజులను లెక్కించేటప్పుడు ఉద్యోగి చేరిన తేదీ నుండి కాకుండా ఒకటవ తేదీ నుండే లెక్కించాలి.

ఉదా: (1) ఒక ఉపాధ్యాయుడు 22.06.1995న ఉద్యోగంలో చేరి యున్నారు. వారి వార్షిక ఇంక్రిమెంట్ నెల జూన్. వారు ది.04.10. 2005 నుండి 25.11.2005 వరకు 53 రోజులు జీత నష్టపు సెలవులో ఉంటే అతని ఇంక్రిమెంట్...

| | |
|---|---|
| నార్మల్ ఇంక్రిమెంట్ తేది | 01-06-2006 |
| జీత నష్టపు సెలవు రోజులు (53) | 23-1-0 |
| తదుపరి ఇంక్రిమెంట్ తేదీ | 24-07-2006 |

ఇంక్రిమెంట్ నెల మధ్యలో వచ్చినందువలన 01.07.2006 నుండి అతనికి వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేయబడుతుంది.

ఉదా :(2) పై ఉద్యోగి 25 రోజులు జీత నష్టపు సెలవు పెట్టి ఉంటే (04.10.2005 నుండి 28.10.2005 వరకు)

| | |
|---|---|
| నార్మల్ ఇంక్రిమెంట్ తేది | 01-06-2006 |
| జీత నష్టపు సెలవు రోజులు | 25-0-0 |
| తదుపరి ఇంక్రిమెంట్ తేదీ | 26-06-2006 |

అతని ఇంక్రిమెంట్ 1-6-2006 నుండే చెల్లించబడుతుంది. వాయిదా పడదు.

**ఇంక్రిమెంట్ తేదీ నాడు సెలవులో వుంటే :**

ఇంక్రిమెంట్ నెలలో 1వ తేదీన సాధారణ సెలవు మినహా ఏ సెలవులో ఉన్నా విధులలో చేరిన తేదీ నుండి మాత్రమే ఆర్థిక లాభం వర్తిస్తుంది.

**జీతనష్టపు సెలవును ఇంక్రిమెంట్‌కు పరిగణనలోకి తీసుకొనుట:**

వైద్య కారణం లేదా చదువుల నిమిత్తం జీతనష్టపు సెలవు వాడు కొన్నప్పటికీ, 6 నెలల వరకు శాఖాధిపతి (ఉపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్), ఆపై కాలమునకు ప్రభుత్వ అనుమతితో ఇంక్రిమెంట్ వాయిదా పడకుండా ఉండే అవకాశం ఉంది.(ఎఫ్ఆర్ 26బి)

ఒకప్పుడు బ్రిటీషు వాడు భారతదేశంలో విద్య ప్రవేశపెట్టినప్పుడు వాడి లక్ష్యం తన పాలనకి తోడ్పడే తాబేదారులని తయారు చేసుకోవడం అయితే ఆ చదువులోనే స్వతహాగా ప్రజాస్వామ్య స్వభావం ఉంది. సాహిత్యం, చరిత్ర, న్యాయశాస్త్రం వంటి సామాజిక శాస్త్రాలకి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేడు బ్రిటీషు వాడు. అవి చదువుకున్న భారతీయుల సామాజిక చైతన్యం పెరిగింది. ఎంత పెరిగిందంటే తమకు చదువు నేర్పిన బ్రిటీషువాడినే వాడి భాషలో ప్రశ్నించడం మొదలెట్టి చివరికి దేశం నుంచి బైటకి గెంటేశారు.

చదువులో ప్రజాస్వామ్యం అంతర్లీనంగా ఉండాలి. అంబేద్కర్ ఆ కారణం చేతనే అణగారిన తరగతులంతా చదువుకోవాలని చెప్పాడు. చదువుతో సామాజిక చైతన్యం, దానితో బాటు ప్రశ్నించే శక్తి, దానితో బాటు అన్యాయాన్ని ఎదురించే శక్తి వస్తాయని ఆయన భావం.

కాని ప్రపంచీకరణ యుగంలో సామాజిక శాస్త్రాలకి విలువలేదు. భాషా జ్ఞానానికి విలువలేదు. గ్రంథాలయాలు అక్కరలేదు. డిబేట్లు లేవు. ర్యాంకులూ, మార్కులూ తప్ప సబ్జెక్టు లేదు. దీనితో రీసెర్చి కూడా లేకుండా పోతోంది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నా ప్రశ్నించేవాళ్లు లేకుండా మనుషులు గొర్రెల మందల్లా తయారవు తున్నారు.

**ఈ సామాజిక వినాశనాన్ని ఆపేది ఎవరు?**

ఇంకెవరు మన ఉపాధ్యాయులే. పిల్లలకి నిజమైన చదువు నేర్పండి! ప్రశ్నించడానికి ప్రోత్సహించండి! మనకి కావల్సింది రోబోలు కాదు. భవిష్యత్తు తరాలు గొర్రెల మందలు కాకూడదు. వివేకానందుడు, గాంధీ, సుభాస్ చంద్రబోస్, నెహ్రూ, భగత్‌సింగ్, సివి రామన్, శ్రీనివాసరామానుజం, సుందరయ్య లాంటి వాళ్లు వందల్లో చాలరు. వేలల్లో కావాలి మనకి. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి; దేశాన్ని కాపాడడానికి. అందుకే మీకో ప్రశ్న :

ఉపాధ్యాయులారా! ప్రశ్నించడాన్ని నేర్పుతారా?

## రంగనాథ్‌కి శ్రద్ధాంజలి



ప్రముఖ సినీ నటులు రంగనాథ్ 2015 డిసెంబర్ 19న హైదరాబాద్‌లో మరణించారు. 300కిపైగా చిత్రాల్లో నటించారు. కొన్ని సినిమాల్లో హీరోగా, కొన్నింటిలో విలన్‌గా, చాలా వాటిలో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించారు. ఆయన నటించిన సినిమాల్లో జమిందారీ గారికి అమ్మాయి, దేవతలారా దీవించండి, పంతులమ్మ, ఇంటింటి రామాయణం, ఆమెరికా అమ్మాయి, అందమే ఆనందం ముఖ్యమైనవి. రంగానాథ్ మంచి సాహిత్యాభిలాషి, స్వయంగా కొన్ని కవితలు వ్రాశారు. ఆయన కవిల్లో సామాజిక జీవనం, భార్యాభర్తల దాంపత్యం, మూఢ విశ్వాసాలను ప్రశ్నించడం వంటి ప్రధానంగా వాటిలో ఎవరు దేవుడు? ఎవరు బండ? అనే కవిత ఎంతో ఆసక్తిగా వుంటుంది.

# భూగ్రహభద్రత – మనందరి బాధ్యత

పారిస్‌లో నవంబరు 30 నుంచి డిసెంబర్ 11వరకు ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పుల ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆధ్వర్యంలో జరిగిన "21వ కాప్ సదస్సు" (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) అంతర్జాతీయ పర్యావరణ సదస్సు విజయవంతమైనదని కొద్దిమంది పర్యావరణ నిపుణులు హర్షం వ్యక్తం చేస్తే మరికొద్దిమంది పెద్ద దేశాలు పెద్ద మనస్సుతో వ్యవహరించలేదని పెదవి విరిచారు. ఈ సందర్భంగా ఈ వాతావరణ సదస్సు ప్రాముఖ్యత, ఇప్పటివరకు జరిగిన సదస్సుల వివరాలు, వాతావరణ మార్పుల వలన కలిగే అనర్థాలను పరిశీలిద్దాం.

**భూవాతావరణ మార్పులు నిరంతరం :**

మనం నివసిస్తున్న భూగోళం మీది వాతావరణంలో నిరంతరం మార్పులు జరుగుతుంటాయి. 15,000–30,000 సం॥ల కిందట భూమ్మీద మొత్తం మంచు పేరుకుని ఉండేది. దానిని మంచు యుగంగా పిలిచారు. 7000 యేళ్ళకిందట భూమ్మీద ఉష్ణోగ్రతలు పెరగడం ప్రారంభం కావటంతో మంచుయుగం అంతమైంది. క్రీ॥శ॥ 14వ శతాబ్దం నుంచి 19వ శతాబ్దం దాకా భూమ్మీద మళ్ళీ చిన్నపాటి మంచు యుగం కొనసాగింది. ఆ కాలం పొడవుగా విపరీతమైన చలి మంచులతో దారుణమైన పరిస్థితులేర్పడి ప్రజలు కరువులు చవి చూశారు, బాధలు పడ్డారు. మంచు కొండల విస్తరణ జరిగింది. 1850లో మొదటిసారిగా జీన్ బంప్టిస్ట్ జోసెఫ్ ఫోరియర్ అనే ఫ్రెంచి శాస్త్రవేత్త భూమ్మీద ఉష్ణోగ్రత క్రమంగా పెరుగుతుందని కనుగొన్నాడు. భూ వాతావరణం సోరధార్మికతను గ్రహించిదాన్ని భూమ్మీదికి ప్రతిబిం బిస్తుందని ఆయన సిద్ధాంతీకరించాడు. 19వ శతాబ్దం చివర్లో స్వీడన్ శాస్త్రవేత్త "స్వాంటె అర్హీనియస్" మానవ కార్య కలాపాల వలన పరిశ్రమల్లో బొగ్గువాడకం వల్ల విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్ వలన భూమి వేడెక్కుతోందని నిర్ధారించి దీనికి "గ్రీన్ హౌస్ ఎఫెక్ట్" అని నిర్ధారించారు. గ్లోబల్ వార్మింగ్ అనే పదాన్ని 1975లో అమెరికన్ శాస్త్రవేత్త వాలెస్ బ్రూకర్ మొదటిసారిగా ప్రపంచానికి తన వ్యాసం ద్వారా పరిచయం చేశాడు. ఇలా ఎందరెందరో శాస్త్రవేత్తలు వాతావరణ మార్పులకు, భూ ఉష్ణోగ్రతకు కారణాలను అన్వేషించి హెచ్చరించారు... హెచ్చరిస్తున్నారు.



**జిసి మధుసూదనరావు**
నెల్లూరు జిల్లా

**గ్లోబల్ వార్మింగ్ అంటే .....?**

భూమ్మీద వాతావరణం, సముద్రాల సగటు ఉష్ణోగ్రతలు పెరగడాన్నే భూ తాపం లేదా గ్లోబల్ వార్మింగ్ అంటారు. 20వ శతాబ్దంలో మన భూమి సగటు ఉష్ణోగ్రత 0.6–0.7 డిగ్రీల సెల్సియస్ పెరిగింది. ఇది ఇలాగే కొనసాగితే భూ తాపం 2100 నాటికి 3 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ దాకా పెరుగుతుంది. ఫలితంగా భూమ్మీది సముద్ర మట్టాలు 25 మీటర్లు దాకా పెరుగుతాయి. ఫలితంగా పలు తీర దేశాలు కనుమరుగువుతాయి. ఇప్పటికే ఈ గ్లోబల్ వార్మింగ్ వల్ల గ్రీన్‌లాండ్స్ 1995–2005 మధ్యకాలంలో పెద్దపెద్ద భాగాలు అంతరించిపోతూ ఫలితంగా తన గ్లేషియర్స్‌ని కోల్పోయింది. గత 2 దశాబ్దాలుగా, భూగోళం అన్నివైపులా గ్లేషియర్స్‌లు మంచు కరిగి, వెస్‌కాప్స్‌లో వెనక్కి జరిగిపోతున్నది. 1912లో మొదటి మాపింగ్ జరిగిన తరువాత టాంజానియాలోని కిలిమన్ జారో గ్లేషియర్‌లోని 82శాతం మంచు కరిగిపోయింది. పెరూలో కోరీ కాలిస్ గ్లేషియర్ ఏడాదికి 60 మీటర్ల చొప్పున వెనక్కి జరిగిపోతున్నది. ఫలితంగా జల విద్యుచ్ఛక్తి, పంటలకి నీటిపారుదల, మంచినీటి సమస్య తీవ్రమవుతుంది. మంచు కరగడం వల్ల ధృవప్రాంతపు జంతువులు అంతరించి పోతాయి. ఇప్పటికే థాయ్ లాండ్‌లోని ఖున్ సాముస్ చిన్ బౌద్ధారామం పూర్తిగా మునిగిపోయింది. కోస్టారికాలోని లియోన్ పట్టణం కనుమరుగయింది. ఇలా సముద్రమట్టాలు పెరగడం వలన ప్రపంచ వ్యాప్తంగా సముద్ర తీరాల్లో, నదీ తీరాల్లో నివసిస్తున్న 15కోట్లమంది ప్రజలు యేటా నిరాశ్రయులవుతారు. మాల్దీవులు, బంగ్లాదేశ్‌ల్లో అనేక ప్రాంతాలు మునిగిపోతాయి. సముద్రమట్టాలు ఒక మీటరు పెరిగితే యూరప్‌లోని అయిదు దేశాల్లో 1.3 కోట్లమంది నిరాశ్రయులవుతారు. 30 సం॥లలో బ్యాంకాక్, 2100లో మాల్దీవులు కనుమరుగు కానున్నాయి. మన దేశంలోని తీరప్రాంతాలు మునగకతప్పదు. ఇప్పటికే ఒరిస్సాలోని శలభయ, కన్హుపూర్ గ్రామాలు మునిగిపోయాయి. 2100 నాటికి మునిగిపోయే ప్రమాదం ఉన్న నగరాల్లో కరాచీ, చిట్టగాంగ్, కలకత్తా, చెన్నై, ముంబాయి వంతుయని అంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ నీటి మట్టం పెంపు ముప్పు 100 దేశాలకు పొంచివుంది. భూమ్మీద ప్రతి ఖండానికీ, ప్రాంతానికీ ఈ భూతాపం విపరిణామాలు తప్పవని అంతర్జాతీయ పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. వాస్తవానికి ఈ గ్రీన్‌హౌస్ వాయువుల వల్ల కలిగే వేడిమి – గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ మన భూమ్మీద జీవజాలా, ప్రాణ కోటి, మొక్కలు బతకడానికి సాయపడుతుంది. ఈ వేడిమి వల్లే భూమ్మీద జీవులు బతకగలుగుతున్నాయి. ఇదిలేక పోతే భూమ్మీద ఎల్లవేళలా –18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత మాత్రమే మిగులుతుంది. కాకపోతే నేడు గ్రీన్ హౌస్ వాయువులు ఎక్కువకావడం వల్లనే వాతావరణ విపరిణామాలకు దారితీస్తున్నది.

**గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ :**

సూర్యుడినుంచి వచ్చే కాంతి శక్తిలో దాదాపు 30శాతాన్ని మన భూమి ఉపరితలం, బాహ్యావరణం మళ్ళీ వెనక్కి పరావర్తనం చెందిస్తాయి. మిగిలిన 70% శక్తిని భూమి గ్రహించుకుంటుంది. అందువల్ల భూమి వేడెక్కి పరారుణ ధార్మికతను విడుదల చేస్తుంది. ఈ పరారుణ ధార్మికత సాధారణంగా తిరిగి వాతావరణంలోకి వెళ్ళి పోవాల్సి ఉంది. కానీ ప్రస్తుతం భూమ్మీద మానవాళి ఉత్పత్తి చేస్తున్న గ్రీన్‌హౌస్ వాయువులు భూ ఉపరితలం మీద మందమైన పొరలా ఆవరించిపోయి, ఈ ధార్మికత మొత్తం వాతావరణంలోకి వెళ్ళడానికి అడ్డుపడుతున్నాయి. ఫలితంగా ఈ ధార్మికత భూమ్మీదే ఉండిపోయి, భూమి దాని ఉపరితలం వేడెక్కిపోతున్నాయి. ఇలా "ఈ ధార్మికతను గ్రీన్‌హౌస్ వాయువుల పొర వాతావరణంలోకి వెళ్ళకుండా అడ్డు కోవడాన్నే గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ అంటారు. దీనివల్ల భూతాపం (గ్లోబల్ వార్మింగ్) పెరుగుతుంది.

**గ్రీన్‌హౌస్ వాయువులు అంటే....?**

1. కార్బన్ డై ఆక్సైడ్, 2. మీథేన్, 3.నైట్రస్ ఆక్సైడ్, 4.హైడ్రో ఫ్లోరో కార్బన్, 5.పెర్‌ఫ్లోరో కార్బన్, 6.సల్ఫర్ హెక్సాఫ్లోరైడ్, 7.ట్రై ఫోరోమి థైల్ సల్ఫర్ పెంటా ఫ్లోరైడ్. ఈ గ్రీన్‌హౌస్ వాయువుల్లో మొదటి మూడు ప్రకృతిలో సహజంగా ఉంటాయి. మిగిలిన 4 రకాల వాయువులు పారిశ్రామికీకరణవల్లే వాతావరణంలో కలుస్తున్నాయి. ఫలితంగా భూతాపం పెరుగుతుంది. కాలుష్య ఉద్గార వాయువుల్లో అత్యధికంగా బొగ్గును మండించడం వల్లే విడుదలవుతున్నాయి. చైనా 72%, భారత్ 70%, అమెరికా 38%, ఈయూ 36%, జపాన్ 30%. విద్యుత్పత్తికి బొగ్గును వినియోగిస్తున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే అభివృద్ధి చెందిన దేశాల్లోనే కాలుష్య ఉద్గారాలు ఎక్కువ.

### గ్లోబల్ వార్మింగ్ దుష్ఫలితాలు :

భూతాపం పెరగడం వల్ల సముద్ర మట్టాలు పెరిగి లోతట్టు ప్రాంతాలు మునిగిపోతాయి. సగటున యేటా 19కోట్ల మందికిపైగా వరదలు ముంపువల్ల నిరాశ్రయులైపోతారని అంచనా. భారత్‌లాంటి ఉష్ణమండల దేశాల్లో ఉప్పునీటి పోటువల్ల మంచినీటి సమస్య వస్తుంది. ఫలితంగా వ్యవసాయ భూములు బీడులుగా మారిపోతాయి. పంట దిగుబడి తగ్గడం, ఫలితంగా ఆహారసమస్య, అంటుల వ్యాధుల వ్యాప్తి పెరుగుతుంది. అడవులు కార్చిచ్చులు వల్ల కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. 2100 నాటికి అమెజాన్ అడవుల్లో 83% దాకా నాశనమవు తాయి. దాదాపు అన్ని దేశాల్లో ఇదే పరిస్థితి. ఫలితంగా వన్యప్రాణులు అంతరిస్తాయి. $CO_2$ను పీల్చే చెట్లు అంతరించడం వల్ల భూతాపం పెరుగుతుంది. వరదలు, అకాలవర్షాలు, తుఫాన్‌లు సర్వసాధారణ మైపోతాయి. ఇప్పటికే పేద దేశాల్లో ఉష్ణోగ్రత పెంపువల్ల వచ్చే అనర్థాలకు యేటా సుమారు లక్షన్నరమంది ప్రాణాలు కోల్పోతున్నారు.

### వాతావరణ సదస్సులు :

వాతావరణ పరిరక్షణ కోసం ప్రపంచదేశాలను ఒక్కటి చేయాలని ఐక్యరాజ్యసమితి మానవవాతావరణ సదస్సును 1972 జూన్‌లో స్టాక్ హోంలో ఏర్పాటు చేసి చైతన్యపరిచింది. ఫలితంగా ప్రపంచదేశాలు వాతావరణ పరిక్షణ కోసం చర్యలు ప్రారంభించారు. కాని పెద్ద దేశాలు పెద్ద మనస్సుతో వాతావరణ పరిరక్షణకు చేయూతనివ్వకపోవడం వల్ల గ్లోబల్ వార్మింగ్ సమస్య తీవ్రమైంది. 1995 బెర్లిన్‌లో జరిగిన సమావేశంలో పర్యావరణ హితకర విధానాల అమలులో దేశాల సామర్థ్యంపై సమీక్షించారు. 1996 జెనీవాలో జరిగిన సదస్సులో పర్యావరణ మార్పులపై శాస్త్రీయ నివేదిక ఆమోదం, చట్టబద్ధంగా కట్టుబడాల్సిన మధ్యకాలిక లక్ష్యాల గుర్తింపు. 1997 క్యోటో సదస్సులో గ్రీన్‌హౌస్ ఉద్గారాల నియంత్రణపై నిర్దిష్ట కాలవ్యవధి నిబంధనలు విధించి 37 పారిశ్రామిక దేశాలకు ఖచ్చితమైన లక్ష్యాల్ని అమెరికా లాంటి దేశాలు ఈ ఒప్పందాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించాయి. 1998లో అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో జరిగిన సదస్సులో క్యోటో ప్రోటోకాల్ అమలుకు 2 సం॥ల కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని నిర్ణయించాయి. 2001 బాన్‌లో జరిగిన సదస్సునందు ఉద్గారాల నియంత్రణ వ్యవస్థల ఏర్పాటుకు శ్రీకారం, 2002లో న్యూఢిల్లీలో జరిగిన సదస్సులో అభివృద్ధి చెందుతున్న దేశాలపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు సాంకేతిక సాయానికి పెద్ద దేశాల నిర్ణయం. 2003లో ఇటలీలోని మిలన్‌లో జరిగిన సదస్సులో వర్ధమాన దేశాలకోసం నిధి ఏర్పాటు, 2007 డిసెంబర్‌లో ఇండోనేషియాలోని బాలిలో జరిగిన కాప్-13లో 2009లో కోపెన్‌హెగెన్‌లు సమావేశం నాటికి ఉద్గారాలపై కొత్త లక్ష్యాలు విధించుకోవాలని నిర్ణయించారు. తదుపరి 2009లో కోపెన్‌హేగన్ సదస్సు, 2010లో మెక్సికోలోని కాన్‌కున్ సదస్సు, 2011లో దర్బన్ సదస్సు, 2012లో జర్మనీలోని బాన్ సదస్సు, 2012లో బ్యాంకాక్ సదస్సు, 2013లో వార్సాసదస్సు, 2014లో లిమావర్ధమాన దేశాలు అమలుకు ముందుకురాగా అభివృద్ధిచెందిన అమెరికాలాంటి దేశాలు సరిగ్గా స్పందించకపోవడంతో ఉద్గారాల నియంత్రణపై నేటికీ అన్ని దేశాలు ముందుకు రాలేకపోయాయి. ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక కాలుష్య ఉద్గార దేశాల్లో మొదటి స్థానంలో చైనా 29% 2వ స్థానంలో 6.9% ఉంది. కానీ తలసరి ఉద్గారాల స్థాయిలు భారత్ 120వ స్థానంలో ఉంది.

### పారిస్ వాతావరణ ఒప్పందంలోని కీలకాంశాలు :

2020 సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న ఈ ఒప్పందంలోని కొన్ని కీలకాంశాలు ....

1. భూ తాపాన్ని రెండు డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువస్థాయిలో ఉంచడం.
2. 2050-2100 మధ్య ఉద్గారాల విడుదల సున్నా స్థాయికి తేవడం.
3. సదస్సులో పాల్గొన్న దేశాలు ఏ స్థాయిలో ఉద్గారాల నియంత్ర ణకు చర్యలు చేపడుతున్నాయో తెలుసుకునేందుకు అయిదు సంవత్సరాలకు సమీక్ష.
4. ఆర్థిక చేయూత : వాతావరణ మార్పులవల్ల కరువులు, వరదల వల్ల నష్టపోయిన దేశాలకు సాయం అందించేందుకు లాస్ అండ్ డామేజ్ పేరిట యంత్రాంగం ఏర్పాటు.
5. కర్బన ఉద్గారాల తగ్గింపుకోసం సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం పెంచేందుకు, ఇతర చర్యలకుగాను అభివృద్ధి చెందుతున్న దేశాలకు 2020 నుంచి యేటా 6.7 లక్షలకోట్ల ఆర్థిక సాయాన్ని అందించాలని, 2025 తర్వాత కనీస మొత్తాన్ని 2100 బిలియన్ డాలర్లుగా ఉంచి మరింత నిధిని పెంచాలని నిర్ణయించాయి.

### ఉద్గారాల నియంత్రణలో భారత్ – ప్రజలు :

భూతాపాన్ని రెండు డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ స్థాయికి భూ తాపాన్ని తగ్గించడానికి భారత్ సమ్మతించింది. భారత్ కార్బన్ డై ఆక్సైడ్ స్థాయి తగ్గించడానికి పునర్వ్యివస్థీకరించగలగాలి, సౌరశక్తి, బయోమాస్, ఓషన్ జియోథెర్మల్ ఎనర్జీవంటి వాటిని వినియోగించాలని భావిస్తున్నది. ప్రభుత్వానికి తోడుగా ప్రజలు ఎయిర్ కండీషనింగ్ హీటర్ల వాడకం తగ్గించుకోవాలి. మామూలు బల్బులకు బదులు కాంపాక్ట్ ఫ్లోరసెంట్ బల్బుల్ని వాడాలి. నెలలో రెండు రోజులు వాహనదారులు తమ కార్లు, స్కూటర్లు విడిచి బస్సులు, రైళ్ళలో ప్రయాణించాలి. తద్వారా తమ వాహనాల ద్వారా కాలుష్యంను తగ్గించిన వారవుతారు. ప్లాస్టిక్ సంచుల వాడకం తగ్గించాలి. అవసరంలేనప్పుడు లైట్లు, టివి కంప్యూటర్లను ఆపేయాలి. ప్రతి ఒక్కరు తమ ఇంటి ముగింట చెట్టును పెంచాలి. నూతనంగా గృహాలు నిర్మించేవారు, ప్రభుత్వ కార్యాల యాలు నిర్మించే వారు చెట్లను విధిగా నాటాలి. పెంచాలి. అలా చెట్లను పెంచడంవల్ల వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను కొంతయినా చెట్టు పీల్చుకుంటుంది. ఒకే ఒక్క చెట్టు తన జీవితకాలంలో దాదాపు ఒక టన్ను కార్బన్ డై ఆక్సైడ్ పీల్చుకుంటుంది.

### ఏప్రిల్ వరకు ఎదురుచూద్దాం!

పారిస్ సదస్సులో కుదిరిన వాతావరణ ఒప్పందం అమలులోకి రావాలంటే ఏప్రిల్ 22వరకు మనం ఎదురు చూడకతప్పదు. ఎందు కంటే ప్రపంచంలో మొత్తం విడుదల అయ్యే గ్రీన్‌హౌస్ వాయు ఉద్గా రాలలో 55 శాతాన్ని విడుదల చేస్తున్న కనీసం 55 దేశాలు దీనిపై సంతకాలు చేస్తేనే ఇది చట్టబద్ధ ఒప్పందంగా ఖరారై అమలులోకి వస్తుంది. ఆయా దేశాలు దీనిపై 2016 ఏప్రిల్ 22-2017 ఏప్రిల్ 21 తేదీల మధ్య సంతకాలు చేయాలి. అంతేకాకుండా ఆయా దేశాలు దీన్ని తమ స్వంత చట్ట వ్యవస్థల్లో కూడా ఆమోదించాలి. పారిస్ ముసాయిదా అన్ని దేశాలు తమ లక్ష్యాలను తామే విధించుకోవాలని, ప్రతి 5 సం॥లకొకసారి వాటిని సమీక్షించుకోవాలనీ పేర్కొంది. అందుచే ప్రపంచదేశాలన్నీ, ప్రజలందరూ ఈ ఉద్గారాల సమస్య తమ సమస్యగా భావించి వాటి నివారణకు పాలకులు చట్టం చేస్తే, యంత్రాంగం ప్రజలందరూ సహకరించాలి. "భూగ్రహ భద్రత-తన భద్రత'గా భావించి పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాలనియంత్రణకు, చెట్లపెంపకం, ఇంధనీటి పొదుపును పాటించాలి. ఇలా అందరూ ఈ నూతన సంవత్సర నుండి భూ మండల పరిరక్షణకు ప్రయత్నించాలి. ఆశిద్దాం! భూ మండలాన్ని కాపాడుకుందాం! మనం మన పిల్లలు హాయిగా జీవించే వాతావరణం నిర్మిద్దాం! మరి చేయూత నిస్తారుగా...?

# ముఖ్యమైన ప్రాతినిధ్యాలు

## హెల్త్‌కార్డులపై పూర్తిస్థాయి వైద్యం అందించాలి-జెఏసి

గత సంవత్సర కాలంగా ఉద్యోగులు, పెన్షనర్స్ నుండి ప్రీమియం వసూలు చేస్తున్నా హెల్త్‌కార్డులపై పూర్తిస్థాయి వైద్యం అందక పోవడం వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రైవేట్ ఆసుపత్రుల యాజ మాన్యంతో ప్యాకేజిరేట్లు చర్చించి సమస్య పరిష్కరించాలని జెఏసి నాయకత్వం 2015 డిసెంబర్ 17న ఆరోగ్యశాఖామంత్రి కామినేని శ్రీనివాస్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు.

డెంటల్‌కు సంబంధించిన వైద్యం కూడ నిలిచిపోయింది. విశాఖ, కర్నూలు ఉపాధ్యాయులకు మరియు వర్క్‌చార్జుడు ఉద్యోగులకు ప్రీమియం మినహాయింపు జరుగుతున్నా హెల్త్‌కార్డులు జనరేట్ కాలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి సమస్య పరిష్కరించి, పూర్తిస్థాయి వైద్యం అందిస్తామని ఆరోగ్యశాఖామంత్రి హామీ ఇచ్చినట్లు జెఏసి నాయకులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జెఏసి చైర్మన్ పి.అశోక్‌బాబు, సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికమంత్రితో జెఏసి నేతలు భేటి

ఉద్యోగులకు బకాయిపడిన రెండు విడతల డిఏను వెంటనే విడుదల చేయాలని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడుని కలిసి జెఏసి నేతలు విజ్ఞప్తి చేశారు. 2015 డిసెంబర్ 6న మంత్రి నివాసంలో జెఏసి ఛైర్మన్ పి.అశోక్‌బాబు, సెక్రెటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.వెంకటేశ్వరరెడ్డి మంత్రిని కలిసి ఉద్యోగుల డిమాండ్లపై చర్చించారు. కాంట్రాక్టు, కంటింజెంట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వెంటనే చేయాలని చెప్పగా ఈ నియామ కాలకు సంబంధించి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, దీనిపై 18వ తేదీన మరోసారి కేబినెట్ సమావేశం అవుతుందని మంత్రి తెలిపారు. ఎన్ఎంఆర్ జీతం పెంపుదల కాదు పిఆర్‌సి సిపారసుల ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని జెఏసి నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు 60 ఏండ్లకు పదవీ విరమణ వయస్సు పెంపు, పిఆర్‌సి అమలులో జాప్యం సరికాదని వీటిపై వెంటనే ఉత్తర్వులు యివ్వాలని డిమాండ్ చేయగా ఈ రెండు వర్తింపజేస్తూ త్వరలోనే ఉత్తర్వులు యిస్తామన్నారు. గ్యాట్యుటీ 12 లక్షలు పెంచుతూ జూన్ 2014 నుంచి అమలు చేయాలని చెప్పగా ముఖ్యమంత్రికి ఫైలు పంపించామని మంత్రి తెలిపారు.

గురుకులాల సిబ్బందికి, ఆదర్శ పాఠశాలల సిబ్బందికి పిఆర్‌సి అమలు చేయాలని చెప్పగా కేబినెట్ ఆమోదం తీసుకుని వీరికి కూడా వర్తింప చేస్తామని చెప్పారు. సచివాలయం, హెచ్ఓడి తరలింపుకు భవనాలు చూస్తున్నారని, ఆర్థిక భారం అయినా తరలివెళ్లడం తప్పదని, ఉద్యోగులకు జూన్ 2016 వరకు ఉచిత వసతి కల్పిస్తామని మంత్రి తెలిపారు.

## పాఠశాల గ్రాంట్ తిరిగి జమ చేయాలి

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ అకౌంట్స్ నుండి వెనక్కి తీసుకొన్న 350కోట్లు మొత్తం తిరిగి ఆయా పాఠశాలల అకౌంట్స్‌కి జమ చేయాలని ఎస్ఎస్ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా॥ వి.బి.రమణమూర్తిని 2015 డిసెంబర్ 19న యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి కలిసి ప్రాతినిధ్యం చేశారు. దీనిపై ఎస్‌పిడి స్పందిస్తూ వారం రోజుల్లో పాఠశాలల అకౌంట్స్‌లో జమ చేస్తామని హామీ ఇచ్చారు.

## డిఎస్‌సి నియామకాలు వెంటనే చేపట్టాలి


ఐ.వెంకటేశ్వరరావు
UTF రాష్ట్రఅధ్యక్షులు

రాష్ట్రంలో 10313 టీచర్ పోస్టుల భర్తీ చేయుటకు రాతపరీక్షలు నిర్వహించి సంవత్సర కాలంపైగా గడిచింది. ప్రాథమిక కీ పై అభ్యంతరాలు వివిధ రకాల కోర్టు కేసుల వలన నియామకాలు నిలిచిపోయాయి. ఫలితంగా పాఠశాలలు విద్యాబోధన కుంటుబడింది. ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆదా అయింది.

ప్రస్తుతం దాదాపు అన్ని కేసులు పూర్తి అయిన నేపథ్యంలో సాంకేతికంగా ఆటంకం లేని పోస్టులు భర్తీచేసే అవకాశం ఉంది కావున వెంటనే తగు చర్యలు తీసుకోవాలని యుటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విద్యాశాఖ కార్యదర్శి ఆర్‌పి సిసోడియాను కలిసి ప్రాతినిధ్యం చేశారు.

కోర్టు ఆటంకాలు లేని సెకండరీ గ్రేడ్ పోస్టు 7057, భాషా పండితులు 1026, ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులు 3 భర్తీ చేయుటకు తగిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ కార్యదర్శి హామీ ఇచ్చారు.

లోకల్ – నాన్ లోకల్ అంశంపై కోర్టులో పరిష్కారం లభించిన వెంటనే మిగిలిన పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు.

## ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల బడ్జెట్

ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలకు 3,4 క్వార్టర్ల బడ్జెట్ లేకపోవడంతో అక్టోబర్ నుండి జీతాలు నిలిచిపోయాయి. జీతాలు మరియు పిఆర్‌సి అరియర్స్ చెల్లింపులకు బడ్జెట్ విడుదల చేయాలని విద్యాశాఖ, ఆర్థికశాఖ అధికారులకు విజ్ఞప్తి చేయడమైంది. విద్యాశాఖ కోరిన 144కోట్లు విడుదల చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటియఫ్ నాయకత్వం ఫైనాన్స్ సెక్రటరీ పివి రమేష్, ప్రత్యేక కార్యదర్శి హేమాముని వెంకటప్పను కలిసి విజ్ఞప్తి చేయడమైనది. కాని ఆర్థిక శాఖ 100 కోట్లు మాత్రమే విడుదల చేసింది.

## అంతర్‌జిల్లా బదిలీలు

యుటియఫ్ విజ్ఞప్తి మేరకు అంతర్‌జిల్లా బదిలీలకు షెడ్యూల్ విడుదల చేసినప్పటికి ఆన్‌లైన్ క్లియరెన్స్ ఇవ్వడంలో జాప్యం జరిగింది. యుడైస్‌తో అనుసంధానం చేయడంవలన మరికొన్ని సమస్యలు ఉత్పన్నమైనాయి. యుడైస్ లింక్ తొలగించాలని, సాఫ్ట్‌వేర్ సమస్యలను పరిష్కరించాలని విద్యాశాఖ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశాము. జనవరి 6న మరోసారి ఈ విషయం సీరియస్‌గా చర్చించాము. దీనిపై విద్యాశాఖ డైరెక్టర్ స్పందిస్తూ యుడైస్ లింక్ తొలగిస్తామని, తెలంగాణ జిల్లాల్లో లోకల్ స్టాటస్ కలిగి ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడ అంతర్‌జిల్లాల బదిలీలకు అనుమతిస్తామని, ఇతర సాఫ్ట్‌వేర్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, గడువు 5 రోజులు పెంచుతామని డైరెక్టర్ తెలిపారు.

## డిఎస్‌సి హామీ పత్రాల వారికి వేతన వ్యత్యాసం సరిచేయాలి

2008 డిఎస్‌సి హామీపత్రాలతో నియామకమైన వారి వేతన వ్యత్యాసం సరి చేయాలని అనేక మార్లు ప్రాతినిధ్యం చేశాము. దీనిపై 01.07.2013కు ముందు రెగ్యులర్ అయిన వారు, ఆ తేదీ తరువాత రెగ్యులర్ వేతన స్కేళ్ళులోకి వచ్చిన వారి వివరాలు వెంటనే పంపించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డిఇఓలకు లేఖ వ్రాశారు. ఈ వివరాలు డిఇఓల నుండి పంపించేదానికి జిల్లా శాఖలు ప్రాతినిధ్యం చేయండి.

(తరువాయి 17వ పేజీలో)

### కార్పొరేట్‌ను తలదన్నేలా...

# చిట్వేలి ఉన్నత పాఠశాల



ప్రభుత్వ పాఠశాలలకు రోజులు దగ్గరపడ్డాయి అని చాలామంది పెద్దలు, ఉన్నత స్థానాల్లో ఉన్న వారు వాపోతుంటారు. ఇది కొంత వాస్తమే అయినా... ఇప్పటికీ కార్పొరేట్ స్కూళ్లను తలదన్నే ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో చదివి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తున్న విద్యార్థులు వృత్తినే దైవంగా భావిస్తూ తమ పాఠశాల అన్నింటిలో అగ్రభాగాన నిలవాలనే తాపత్రయం ఉన్న ఉపాధ్యాయులు, గ్రామాల్లో పెద్దలు ఉన్నారు. వాటికి ఓ ఉదాహరణే **కడప జిల్లా చిట్వేలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల** చిట్వేలి ప్రధాన రహదారిని అనుకుని ప్రకృతి సోయగాలతో అలరారే గుంజన నది ఒడ్డున పచ్చని చెట్ల మధ్య విద్యా పరిమళాలను వెదజల్లుతోంది ఈ పాఠశాల. సువిశాలమైన ఆటస్థలం, భారీ తరగతి గదులు, ఆడిటోరియం, ఆవిరి యంత్రంతో వంటలు తదితర సౌకర్యాలతో కార్పొరేట్ విద్యా సంస్థలను తలదన్నే రీతిలో ముందుకు సాగుతోంది. 1400మంది విద్యార్థులు, 42మంది ఉపాధ్యాయులతో చదువుల్లోనేకాక... క్రీడలు, కళా రంగాల్లోనూ ఈ పాఠశాల అత్యుత్తమ ప్రతిభ చూపుతోంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నారు. ఈ క్లాసుల్లో కార్పొరేట్ పాఠశాలల తరహాలో అల్పాహారం కూడా అందిస్తున్నారు. హాస్టల్‌లో సీట్లు లేని 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా భోజనం ఏర్పాటుచేసి రాత్రిపూట స్టడీ అవర్స్‌కు పాల్గొనేలా చేస్తున్నారు. పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే కాకుండా ఆటలు, సాంస్కృతిక అంశాలు, ప్రతిభా పరీక్షలకు శిక్షణా ఉపాధ్యాయుల సహకారం అందించడం జరుగుతుందని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఓ.నిర్మల తెలిపారు. ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో చదువుకునే ఇక్కడి విద్యార్థులు అనేక డిస్టింక్షన్లు, ప్రతిభా అవార్డులు, క్రీడల్లో జాతీయ స్థాయి బహుమతులు పొందారు. 2014 డిసెంబర్‌లో పర్యావరణ పరిరక్షణపై పుణేలో జరిగిన జాతీయస్థాయి నృత్య ప్రదర్శనలో బహుమతి సాధించారు. గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి నృత్య ప్రదర్శనల్లో ద్వితీయ బహుమతి పొందారు.

### బోర్డు మిడిల్ స్కూల్‌గా...

1956లో బోర్డు మిడిల్ స్కూల్‌గా ఈ పాఠశాల ప్రారంభమైంది. దాతల సహకారంతో అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం 1.86 ఎకరాల స్థలం ఇచ్చింది. గ్రామ పెద్దలు చౌడవరం వెంకటసుబ్బారెడ్డి, వంగీపురం వరదరాజన్, కోసంగి రామయ్య, డా॥ పురవి దొరస్వామి తమ భూములను దానం ఇవ్వడంతో మొత్తం 8.60 ఎకరాలలో ఈ పాఠశాలను ఏర్పాటు చేశారు. పాఠశాల చుట్టూ బాలుర సమీకృత వసతి గృహం, ఎస్సీ బాలికలకు రెండు, బీసీ బాలికలకు ఒక వసతి గృహం నిర్మించారు. ప్రధానోపాధ్యాయునిగా దివంగత ఎంసీ అంజనేయులు హయాంలో పాఠశాల అభివృద్ధికి బీజం పడింది. అప్పట్లోనే ఉదయం పూట స్టడీ అవర్స్, రాత్రిపూట నైట్ విజన్ కార్యక్రమాలను అమలు చేశారు. ఆయన అడుగు జాడల్లోనే ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.కృష్ణయ్య, కసిరెడ్డి మనోహర్ రెడ్డి, ముద్దా ఉషాదేవి నడిచి, పాఠశాలను అభివృద్ధివైపు పరుగులు తీయించారు. ఇక్కడ చదువుకున్న అనేకమంది ఇక్కడే ఉపాధ్యాయులుగా చేరి విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారు. మండల కేంద్రం చుట్టూ 10 కిలోమీటర్ల లోపలే ఆరుకుపైగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నా ఇప్పటికీ 1400మంది విద్యార్థులతో అలరారుతుండటం ఈ పాఠశాల ప్రత్యేకత.

### సహకరిస్తున్న దాతలు..

ఇక్కడ చదివిన పూర్వ విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తున్నారు. ఎమ్మెల్సీ చంగల్ రాయులు రూ.15 లక్షలతో వేమన కళావేదిక, బాలికలకు మూత్రశాల నిర్మించారు. పూర్వ విద్యార్థి, మాజీ ఎమ్మెల్సీ డా॥ జీవీ ప్రసాద్ కోటి రూపాయలతో పాఠశాలకు అదనపు తరగతి గదులు సమకూర్చారు. తల్లిదండ్రుల విరాళాలతో వంటశాలకు ఆవిరి యంత్రం ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులు రూ.6.50 లక్షలతో ఆడిటోరియం నిర్మించారు.

### ఆవిరితో తయారవుతున్న వంట

ప్రతి యేటా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ జిల్లాలోనే మేటి పాఠశాలగా గుర్తింపు పొందింది. 10వ తరగతిలో 2011-12లో 94%, 2012-13లో 93%, 2013-14లో 97%, 2014-15లో 93% ఉత్తీర్ణత సాధించారు. ఇప్పటివరకు 14మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించి, వివిధ కంపెనీలలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. గత విద్యా సంవత్సరం జిల్లా ఉత్తమ పాఠశాల

అవార్డును అందుకుంది. మంచి మార్కులు సాధిస్తూ ఇక్కడి విద్యార్థులు యేటా ప్రతిభా అవార్డులు అందుకుంటున్నారు. ఇక్కడి విద్యార్థులు క్రీడల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. 5 పర్యాయాలు జోనల్స్ ఓవరల్ చాంపియన్‌షిప్ సాధించారు.

### ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమం

అనేక విద్యాసంస్థలు పుట్టుకొస్తున్నా...వాటిల్లో ఉత్తమ విద్యాబోధన జరగడం లేదు. దీనివల్ల అనేకమంది ఉన్నత చదువులు చదివినా ప్రయోజనం లేకుండాపోతున్నది. ఐఏఎస్, ఐపిఎస్ స్థాయికి ఎదిగిన వారిని గమనిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదవడమే మంచిదని అనిపిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా క్రీడా స్థలం, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, విలువలతో కూడిన విద్య లభిస్తుంది. వీటికి ఉత్తమ ఉదాహరణే చిట్వేలి ఉన్నత పాఠశాల అని తెలిపారు.

**– మాజీ సర్పంచ్, పూర్వ విద్యార్థి, డా॥ బి.చంద్రశేఖర్**

### అందరి సహకారంతో

ప్రజాప్రతినిధులు, విద్యాశాఖాధికారులు, పుర ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ సహకరించడం వల్లే ఈ పాఠశాల ఆదర్శంగా నిలిచింది. ఉత్తమ శిక్షణతోపాటు ఉన్నత విద్యా ప్రమాణాలు సాధిస్తుండటంతో పాఠశాలకు మంచి గుర్తింపు వచ్చింది. ఇక్కడ పనిచేసిన ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు ఎంతో గుర్తింపు తెచ్చారు. ఇతర పాఠశాలలకు ఆదర్శంగా చిట్వేలి ఉన్నత పాఠశాల నిలిచింది.

**– పూర్వ విద్యార్థి, సర్పంచ్ టి.ఉమామహేశ్వరరెడ్డి**

### వెంటాడుతున్న సమస్యలు

ఈ ఆదర్శ ఉన్నత పాఠశాలను ఇంకా అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రధానంగా విద్యార్థినులకు సరిపడా మరుగుదొడ్లు లేవు. 9మంది ఉపాధ్యాయుల కొరత ఉంది. ఇంగ్లీషు, లెక్కలు, సోషల్, తెలుగు ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. పాఠశాలకు ప్రత్యేకంగా బోరు, మోటారు, నీటి ట్యాంక్‌ను ఏర్పాటు చేయాల్సిఉంది.

**SMS Alert**

**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు అవుతుంది. వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరేట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥ / 10 సం॥ / ఏజెన్సీ ఏదనే వివరం కూడా తెలుపగలరు. **– సంపాదకవర్గం**

## ముఖ్యమైన ప్రాతినిధ్యాలు

(15వ పేజీ తరువాయి)

### హెచ్ఎంలని డ్రాయింగ్ ఆఫీసర్లుగా కొనసాగించాలి

రాష్ట్రంలోని వివిధ శాఖల్లో డ్రాయింగ్ ఆఫీసర్లను కుదించాలనే ఆర్థిక శాఖ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఉన్నత పాఠశాలల హెడ్మాష్టర్లను డ్రాయింగ్ ఆఫీసర్లగా తగ్గించి ఎంఇఓలనే హైస్కూళ్లకు కూడ డ్రాయింగ్ ఆఫీసర్లుగా నియమించాలని పాఠశాల విద్యాడైరెక్టర్ యిచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని యుటియఫ్ డిమాండ్ చేసింది. ఆ మేరకు విద్యాశాఖాధికారులకు విజ్ఞప్తి చేశారు.

### పని సర్దుబాటు విరమించాలి

పనిసర్దుబాటుపై విద్యాశాఖ విడుదల చేసిన ప్రోసీడింగ్స్ గందర గోళంగా ఉన్నదని, జిల్లా విద్యాశాఖాధికారులు ఎవరికి తోచినట్లు వారు జాబితాలు తయారు చేస్తున్నారని, విద్యాసంవత్సరం చివరిలో ఈ సర్దుబాటు వలన ఉపయోగం లేదని, అవసరమైన మేరకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేయడమైనది. నూతన స్టాఫ్ ప్యాట్రన్ రూపొందించి వేసవి సెలవుల్లో ఈ సర్దుబాటు ప్రక్రియను చేయాలని విజ్ఞప్తి చేశాము. ఆ మేరకు జిల్లా వ్యాపిత సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేసి అదే మండలంలో సర్దుబాటు చేయాలని విద్యాశాఖ ప్రోసీడింగ్స్ విడుదల చేసింది.

### మెడికల్ రీయింబర్స్‌మెంట్ గడువు పెంచాలి

మెడికల్ రీయింబర్స్‌మెంట్ గడువు డిసెంబర్ 31 నాటికి ముగిసింది. ఉద్యోగుల ఆరోగ్య పథకం పూర్తి స్థాయిలో అమలులోకి రానందున మెడికల్ రీయింబర్స్‌మెంట్ గడువు మరొక మూడు నెలలు పెంచాలని హెల్త్ & మెడికల్ డిపార్ట్‌మెంట్ ముఖ్యకార్యదర్శికి విజ్ఞప్తి చేయడమైనది. గడువు పెంచేందుకు త్వరలో ఉత్తర్వులు రానున్నాయి.

### పెన్షనర్స్ మెడికల్ అలవెన్స్ పెంచాలి

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్‌లకు మెడికల్ అలవెన్స్ రూ.300/-లు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని అయితే పిఆర్‌సి కమిటీ రికమండేషన్స్‌లో ప్రతినెలా రూ.350/-లు చెల్లించాల్సి ఉండగా రూ. 300/-లు మాత్రమే పెంచడం సరైంది కాదని యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఖండించారు. పిఆర్‌సి ప్రతిపాదనలు మేరకు రూ. 350/-లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### అంగన్వాడీలకిచ్చిన మెమో విరమించుకోవాలి - జెఏసి

తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఛలో విజయవాడ ఆందోళనలో పాల్గొన్న అంగన్వాడీలను తొలగించాలని 2015 డిసెంబర్ 21న స్పెషల్ కమీషనర్ జారీ చేసిన మెమోను తక్షణం విరమించుకోవాలని జెఏసి చైర్మన్ పి.అశోక్‌బాబు, సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ చర్య ఉద్యోగుల ప్రజాస్వామిక హక్కులపై వారు విమర్శించారు. ఉద్యోగుల కార్మికులు సమస్యలపై ఆయా నాయకత్వాలతో చర్చించి సమస్యలు పరిష్కరించాల్సింది పోయి, నిరసనలపై నిర్బంధం సరికాదని తీవ్రంగా ఖండించారు.

# దోర్నాలలో యుటియఫ్ కార్యాలయం ప్రారంభం

**దోర్నాల :** ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో డిసెంబర్ 6న యుటియఫ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు యుటియఫ్ మండల అధ్యక్షులు ఎస్.కిశోర్ కిరణ్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో మొదటిగా ఏర్పాటైన కార్యాలయం ఇది అన్నారు. కార్యా లయాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రధానకార్యదర్శి సిహెచ్.కాశిరాములు, కోశాధికారి బివి రమేష్‌బాబు, గౌరవాధ్యక్షులు ఎస్‌కె రెహమాన్, సీనియర్ నాయకులు ఎస్. సుధాకర్ రావు, ఎం.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసా చార్యులు, పి.జోసఫ్, బి.రామ కృష్ణానాయక్, ఎస్‌కె షరీఫ్, కె.వెంకటేశ్వర్లు, సహాధ్యక్షురాలు పి. రమణమ్మ, ఎస్.సుధాకర్‌రావు, జివి గోపాలయ్య లు కుర్చీలు బహూకరిస్తామని వాగ్దానం చేశారు. శాశ్వత భవన నిర్మాణం కొరకు బిల్డింగ్ ఫండ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని దానికి అందరు సహకరించాలని తెలియజేశారు. జిల్లా సహాధ్యక్షులు ఓ.వీరారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ దీనిని అందరూ కూడా ఆదర్శంగా తీసుకొని ప్రతి మండలంలో కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎంఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలని, పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశా లలోనే చేరే విధంగా ఉపాధ్యాయు లందరూ కృషి చేయాలని, విద్య ప్రైవేట్‌పరం కాకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు.

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* **టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,**
**ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు**
**mail : ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న : **డిసెంబర్ 29 నుండి 31వరకు వైద్య కారణాలపై కమ్యూటెడ్ సెలవు పెట్టినాను. జనవరి 1న ఆప్షనల్ సెలవు ప్రకటించారు. నాకు ఆ రోజుకు పర్మిషన్ ఇస్తారా?**

**-శ్రీనివాసరావు,** అమర్తలూరు

**జవాబు :** ఇస్తారు. సర్క్యులర్ మెమో నం.86595/1210/ఎఫ్ఆర్.1/7; తేది.29.05.1961 ప్రకారం ఆప్షనల్ సెలవు దినం కూడా సఫిక్స్ లేదా ప్రిఫిక్స్‌గా వాడు కొనవచ్చును.

ప్రశ్న : **సరెండర్ సెలవు కాలానికి కుటుంబ నియంత్రణ, ఇంక్రిమెంట్లు అదనపు విద్యార్హతల ఇంక్రిమెంట్లు చెల్లింప బడవని కొందరు అభ్యంతరము తెలుపుతున్నారు. సరియైనదేనా?**

**- హుస్సేన్,** దుగ్గిరాల

**జవాబు :** సరియైనది కాదు. కుటుంబ నియంత్రణ ఇంక్రి మెంట్లు, అదనపు విద్యార్హతల ఇంక్రిమెంట్లు పర్సనల్ పే గా పరిగణించబడతాయి. జిఓ ఎంఎస్ నం.172 ఆర్థిక; తేది.01.07.1974, జిఓ ఎంఎస్ నం. 238 ఆర్థిక; తేది.13.08.1969 ప్రకారం కుటుంబ నియంత్రణ, అదనపు విద్యార్హతల ఇంక్రిమెంట్లు చెల్లించబడతాయి.

ప్రశ్న : **ఇన్-కం-టాక్స్‌లో ధార్మిక సంస్థలకు ఇచ్చే విరాళాలపై ఎంత మినహాయింపు వర్తిస్తుందా?**

**- కె.జయరాం,** నెల్లూరు

**జవాబు :** కొన్ని సంస్థలకు 100%, కొన్ని సంస్థలకు 50% పన్ను మినహాయింపు వర్తిస్తుంది. ఆయా సంస్థలకు యిచ్చిన ఉత్తర్వులను పరిశీలించడింది.

ప్రశ్న : **నేను 4 సం॥లు జీత నష్టపు సెలవు పెట్టుకొని యున్నాను. నేను 2016 జూన్‌లో ఉద్యోగ విరమణ చేస్తున్నాను. జీత నష్టపు సెలవు కాలము పెన్షన్‌కు పరిగణిస్తారా?**

**- పి.మదన్‌మోహన్,** చిత్తూరు

**జవాబు :** వ్యక్తిగత కారణములపై పెట్టిన జీత నష్టపు సెలవు 36 నెలల వరకు అర్హదాయక సర్వీసుగా పరిగణిస్తారు. ఆ తదుపరి కాలము లెక్కించబడదు. వైద్య కారణాలపై జీత నష్టపు సెలవు పెట్టుకొని వుంటే మొత్తం కాలము పెన్షన్ సర్వీస్‌కు పరిగణనలోకి తీసుకోబడుతుంది. మీరు ఏ కారణములతో సెలవు పెట్టారో తెలియజేయలేదు.

ప్రశ్న : **నూతన పింఛను పథకంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ వర్తించే అవకాశం ఉందా?**

**- జి.రహమాన్,** కర్నూలు

**జవాబు :** నూతన పింఛను విధానము రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానమే కొనసాగించాలని యుటియఫ్, ఎన్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో పలుమార్లు ఉద్యమాలు చేయడం జరిగింది. రాష్ట్ర కేంద్రంలో, ఢిల్లీలో పలు మార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వం మొండిగా అమలు చేస్తోంది. బలమైన ఉద్యమాల ద్వారానే గ్రాట్యుటీ తదితర సౌకర్యాలు సాధించగలం, యుటియఫ్ సిపిఎస్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంది. ఉపాధ్యాయులు కూడా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తోంది.

ప్రశ్న : **మండల విద్యాశాఖాధికారిగా అదనపు బాధ్యతలు ఎవరికి అప్పగించాలి?**

**- జె.కోటిసూర్యం,** ప్రకాశం జిల్లా

**జవాబు :** పాఠశాల విద్యా సంచాలకుల వారి ఉత్తర్వులు ఆర్‌సి నం.999; తేది.29.12.2015 ప్రకారం మండల విద్యాశాఖాధికారి పోస్టుకు ఆ మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని, ఆ మండలంలో ప్రధానోపాధ్యాయులు లభ్యంకాకపోతే ప్రక్క మండల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులను అదనపు బాధ్యతలలో నియమించాలి.

ప్రశ్న : **నేను 1995 ఆగస్టులో ఎస్‌జిటి కేడర్‌లో అప్రంటీస్ ఉపాధ్యాయునిగా విధులలో చేరి, 1997 ఆగస్టులో టైం స్కేలు పొందాను. నాకు డిగ్రీ, బిఇడి అర్హతలకు రెండు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేశారు. నేను టైం స్కేల్ పొందినప్పటి నుండి మంజూరు చేస్తూ 1998 డిసెంబర్‌లో ఉత్తర్వులు యిచ్చారు. ఎజి ఆడిట్ వారు ఆ ఉత్తర్వులు చెల్లవని, రికవరీ చేయాలని వ్రాశారు. సరియైనదేనా?**

**- పి.పాండురంగప్రసాద్,** కృష్ణా జిల్లా

**జవాబు :** సరియైనది కాదు. 01.07.1998 నుండి అమలు అయిన 98 వేతన స్కేళ్ళలో మాత్రమే ఆ ఇంక్రి మెంట్లు నిలుపుదల చేశారు. పరిపాలనా కారణాల వలన ఆలస్యంగా మంజూరు చేసినప్పటికీ 01.07.1998 పూర్వం నుండి వర్తించే ఇంక్రిమెంట్లు రికవరీ చేయనవసరం లేదు. దీనిపై ఇప్పటికే, యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఎజికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ప్రశ్న : **2015 పిఆర్‌సి స్కేళ్ళలో పండుగ అడ్వాన్స్ ఉత్తర్వులు వెలువడినాయా?**

**- పి.నాగలింగం,** జమ్మలమడుగు

**జవాబు :** ఇంకా విడుదల కాలేదు.

ప్రశ్న : **2015 వేతన స్కేళ్ళలో పెంపుదల చేసిన అలవెన్సులు 02.06.2014 నుండి వర్తిస్తాయా?**

**- జి.ప్రమీల,** విజయనగరం

**జవాబు :** లేదు. హెచ్ఎం అలవెన్స్, పిహెచ్ అలవెన్స్‌లు 01.12.2015 నుండే వర్తిస్తాయని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## పాఠకులకు గమనిక

ఇ–మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# చెన్నుపాటి వర్ధంతి సభలు

## విజయనగరం జిల్లా

### చెన్నుపాటి లక్ష్మయ్యకు ఘన నివాళులు

చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా జిల్లాలో పలు కేంద్రాల లో ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి బొబ్బిలి వర్ధంతి సభలో పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ సంఘం పెట్టుకునే చైతన్యాన్ని, హక్కును సాధించడంలో చెన్నుపాటి ఉపాధ్యాయ ఉద్యమానికి వేగుచుక్క అన్నారు. బతకలేక బడిపంతులు స్థాయి నుండి మెరుగైన వేతనాల సాధనలో ఉద్యమాలకు ఊపిరిపోసారని అన్నారు. నాడు ప్రభుత్వ విద్యపై ఆయన రూపొందించిన ప్రణాళికలు, స్పష్టత నేటి తరానికి మార్గదర్శకం అన్నారు. ఉద్యమ పితామహులను నేటితరం గుర్తించి వారి అడుగుజాడల్లో నడవటమే ఆయనకు అర్పించే నిజమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జి.వెంకట నాయుడు, స్వామినాయుడు, మధుసూధనరావు, ప్రసన్న కుమార్, బొబ్బిలి, సీతానగరం, రామభద్రా పురం, మక్కువ, బాడంగి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తూర్పుగోదావరి జిల్లా

డిసెంబర్ 9న యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యం లో బిక్కవోలులో జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగింది. తొలుత అమరజీవి చెన్ను పాటి చిత్రపటానికి సీనియర్ నాయకులు పూల మాలతో నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ సికె జార్జ్‌విక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సందేశమిస్తూ చెన్నపాటికి నిజమైన వారసులు యుటియఫ్ మాత్రమేనని అన్నారు. చెన్నుపాటి ఆశయాలు సాధించడమే ఆయన కిచ్చే ఘనమైన నివాళి అన్నారు. యుటియఫ్ ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు మాట్లాడుతూ చెన్నుపాటి లక్ష్మయ్య ఉపాధ్యా య ఉద్యమ పితామహుడు అని, ఆయన ఆదర్శాలతో ఉద్యమాలను నడిపిన అప్పారి వెంకటస్వామి అపర చెన్నుపాటి అని కొనియాడారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి – ప్రభుత్వ వ్యూహం' అని అంశంపై స్మారకోపన్యా సాన్నిచ్చారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయకపోతే మరొకసారి ప్రాంతీయ అసమాన తలు తలెత్తే అవకాశం లేకపోలేదన్నారు. యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు చెన్నుపాటి జీవిత విశేషాలను, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకొనవలసిన ఆవశ్యకతను గురించి తెలియ జేశారు. యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా గౌరవాధ్యక్షులు జి. ప్రభాకరవర్మ, జిల్లా కార్యదర్శులు ఎస్.జ్యోతిబసు, బేతినీడి శ్రీనివాస రావు, పెంకే వెంకటేశ్వరరావు, జె.సత్యనారాయణ,ఎమ్ఆర్‌సి మోహన్, ఎం.విజయగౌరి, వి.సోనీ, చలపతి, చక్రవర్తి, జి.అప్పలనాయుడు, పి.నాగేశ్వరరావు, ఎ.షరీఫ్, టిజి వాషింగ్టన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జోగా అప్పారావు, జిల్లా కోశాధికారి కెవి ప్రసాద్‌బాబు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ తోలేటి సూర్యనారాయణ పాల్గొన్నారు. బిక్కవోలు మండలశాఖ ప్రతినిధులు డివివి సత్యనారాయణ, యు.అంజనీకుమార్, కె.సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**శాఖల పరిధిలో చెన్నుపాటి వర్ధంతి సభలు :** సఖినేటిపల్లి, మలికి పురం, రాజోలు, మామిడికుదురు, పి.గన్నవరం, కొత్తపేట, అత్రేయ పురం, అంబాజీపేట, అమలాపురం(రూ), అల్లవరం, అయినవల్లి, ముమ్మిడివరం, ఐ.పోలవరం, ఆలమూరు, కపిలేశ్వరపురం, మండ పేట (రూ), అనపర్తి, రాయవరం, రామచంద్రపురం (రూ), రామ చంద్రపురం(టౌ), కె.గంగవరం, కాజులూరు, కరప, తాళ్ళరేవు, కాకి నాడ (రూ), కాకినాడ(టౌ), పెద్దాపురం (రూ), ఏలేశ్వరం, రంగంపేట, కిర్లంపూడి, తుని (రూ), తుని(టౌ), రౌతులపూడి, శంఖవరం, రాజ వొమ్మంగి, అడ్డతీగల, పిఠాపురం(రూ), పిఠాపురం(టౌ), గంగవరం, చింతూరు, విఆర్ పురం, రాజమండ్రి(రూ), కడియం, సగ్గంపేట, గండేపల్లి శాఖల పరిధిలో నిర్వహించారు.

**రామచంద్రపురం :**

పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌నందు డిసెంబర్ 23న చెన్నుపాటి లక్ష్మయ్యగారి వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు హాజరైనారు. జిల్లా కార్యదర్శులు ఎంఆర్‌సి మోహన్, పి.వెంకటేశ్వర రావు, రామచంద్రాపురం పట్టణశాఖ రామచంద్రా పురం మండలశాఖ కె.గంగవరం మండలశాఖ రాయవరం మండల శాఖల నుండి కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఈ సభకు హాజరయ్యారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడమే చెన్నుపాటికి అర్పించే నిజమైన నివాళి

ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభ యుటియఫ్ జిల్లా శాఖ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.శ్రీకాంత్ అధ్యక్షతన డిసెంబర్ 9న యుటియఫ్ జిల్లా కార్యాలయం నందు జరిగింది. వర్ధంతి సభలో జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి చెన్ను పాటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుటియఫ్ రాష్ట్ర నాయకులు షేక్ సాబ్జీ ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సంఘం పెట్టుకొనే హక్కును ఉమ్మడి మద్రాసు హైకోర్టు తీర్పు ద్వారా సాధించి ఉపాధ్యాయులు ఆర్థికంగా, సామాజికంగా సమాజంలో ఉన్నత స్థితికి ఎదగడానికి ఎంతో కృషి చేశారన్నారు. చెన్నుపాటి 1947 ఏప్రిల్‌లో రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయ సంఘాన్ని స్థాపించి ఇంక్రిమెంట్లు, పెన్షన్, కమ్యూటేషన్, డిఏ, మేజర్ స్కేల్ వంటివి సాధించి ఉపాధ్యా యులకు ఎంతో మేలు చేశారన్నారు. చెన్నుపాటి ఆశయాలను అను సరిస్తూ యుటియఫ్ సంఘం అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ సూత్రాలుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం ద్వారానే చెన్నుపాటికి నివాళులు అర్పించాలన్నారు. సభలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు వి.కనక దుర్గ, కోశాధికారి పివి నరసింహారావు, జిల్లా కార్యదర్శి వివి సుబ్రహ్మ ణ్యం, ఆర్ రవికుమార్, బి.సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

**పాలకొల్లు :**

ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభ పాలకొల్లు డివిజన్‌నందు డిసెంబర్ 9వ తేదీన జిల్లా కార్యదర్శి ఎకెవి రామభద్రం అధ్యక్షతన జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు వలవల శ్రీరామమూర్తి, జనవిజ్ఞాన వేదిక నాయకులు గోపాలకృష్ణ గోఖేలే పాల్గొని చెన్నుపాటి లక్ష్మయ్య చిత్రపటంనకు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు ఉద్యమ నిర్మాత అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాల సాధనకై మనం కృషి చెయ్యాలని అదే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఆయన వారసులుగా మనం ప్రభుత్వాలు చేపట్టే ఉపాధ్యాయ, ప్రజావ్యతిరేక విధానాల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. మన పాఠశాల లను మనమే రక్షించుకోవాలి అని విద్యా వికాస వేదిక ఉద్యమంలో మనమంతా భాగస్వాములు కావాలని కోరారు. మనకు హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలు అనే మనం అదే విధంగా పని చెయ్యాలని, మన సంఘం యిచ్చే పోరాట కార్యక్రమాలలో మీరు అందరు పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. విశ్రాంతి ఉపాధ్యాయులు శ్రీరామమూర్తి, గోపాలక్రిష్ణ గోఖేలే, రాష్ట్ర కార్యదర్శి ఎస్. జయప్రభ, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ పట్టణ, మండల ప్రధానకార్యదర్శులు శ్రీనివాసన్, రాజశేఖర్ లు చెన్నుపాటి లక్ష్మయ్య జీవిత విశేషాలను, సంఘ నిర్మాణం కోసం ఆయన చేసిన త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పులఖండం శ్రీనివాసరావు, ఎస్ఎస్ అవధాని, ఎలమంచిలి, ఆచంట, పోడూరు, పాలకొల్లు పట్టణ, పాలకొల్లు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాణిక్యాలరావు, శేషగిరి, డివి నరసింహారావు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

**భీమవరం :**

ఉపాధ్యాయుల శ్రేయస్సుకోసం తన జీవితాన్ని అర్పించిన ధన్యజీవి చెన్నుపాటి లక్ష్మయ్య అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ అన్నారు. చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభ భీమవరం యుటియఫ్ కార్యాలయంలో జరిగింది. సభకు జిల్లా కార్యదర్శి ఎం.ఐ.విజయ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జయప్రభ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే ఉపాధ్యాయ సంఘాన్ని స్థాపించి రాష్ట్ర సంఘంగా అభివృద్ధి చేశారన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో ఉపాధ్యాయ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని పేర్కొన్నారు. యుటియఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి అలుగు ఇజ్రాయేల్ రాజు మాట్లాడుతూ లక్ష్మయ్య ఆశయాల బాటలో నడవటమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. జిల్లా అధ్యక్షులు ఎస్.జయకర్ మాట్లాడుతూ ఆయన జీవితమే ఉద్యమ గ్రంథమన్నారు. ప్రధానకార్యదర్శి బి.గోపీ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగానికి ముఖ్యంగా ప్రాథమిక విద్యారంగానికి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని, దీన్ని నిలువరించి ముందుకు వెళ్ళడానికి ఉపాధ్యాయులందరూ సమాయత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సిహెచ్‌వి సత్య నారాయణ, సువర్ణరాజు, పాలకోడేరు మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పివిఎస్ విజయరామరాజు, జి.సుధాకర్, భీమవరం మండల శాఖ అధ్యక్షులు కనకయ్య, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ పట్టాభి రామయ్య, ఉండి మండలశాఖ అధ్యక్షులు కె.సాయిరామ్, కాళ్ళ మండల శాఖ ప్రధానకార్యదర్శి సురేష్, కె.సత్యనారాయణ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు పాల్గొన్నారు. సభకు ముందు చెన్నుపాటి చిత్రపటానికి ఇజ్రాయేల్‌రాజు, జయప్రభలు పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## గుంటూరు జిల్లా

### ఉపాధ్యాయ ఉద్యమ సారధి చెన్నుపాటి లక్ష్మయ్య

ఉపాధ్యాయుల కీర్తిని, శక్తిని సమాజానికి చాటిన ఉద్యమ సారధి చెన్నుపాటి లక్ష్మయ్య. తుది వరకు ఉద్యమానికి అంకితం అయిన ఆదర్శజీవి అని జిల్లా యుటియఫ్ ఉద్యమ నిర్మాత వి.విశ్వనాథం అన్నారు. చెన్నుపాటి వర్ధంతి సభ గుంటూరు యుటియఫ్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. తొలుత చెన్నుపాటి విగ్రహానికి ప్రచురణల విభాగం చైర్మన్ ఎన్.తాండవకృష్ణ నివాళి అర్పించారు. వి.విశ్వనాథం మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని నడపడంలో అత్యంత చాకక్యంగా వ్యవహరించే వారని తెలిపారు. నిరంతరం నూతన తరాన్ని, నాయకత్వాన్ని తయారు చేయడం ప్రధాన పనిగా వుండేదని తెలిపారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అనుభవిస్తున్న ప్రతి సౌకర్యం చెన్నుపాటి వంటి నాయకత్వం చేసిన త్యాగాల ఫలితం మాత్రమే అని చెప్పారు. నేటి నాయకత్వం ఆయన జీవితాన్ని అధ్యయనం చేయాలని కోరారు. ప్రచురణల విభాగం చైర్మన్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయులలో వుంటూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం సామాజిక దృక్పథంతో విద్యార్థులకు బోధన చేయాలని, అలా ఉపాధ్యాయులు బోధన చేయాలంటే మనకి అలాంటి దృక్పథం అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, కోశాధికారి పి.ప్రేమ్ కుమార్, ఐ.పాల్‌రాజ్, జి.శివపూర్ణయ్య, ఎం.కళా ధర్, జగదీష్‌కుమార్, బ్రహ్మం, కె.వెంకటే శ్వరరావు, డి.లక్ష్మీపార్వతి, షకీలాబేగంలతోపాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### చెన్నుపాటికి యుటియఫ్ ఘన నివాళి

ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభను యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి యల్లప్ప, తాలూకా అధ్యక్షుడు ఎం.హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా సహాధ్యక్షులు ఎన్.నాగమణి, నాయకులు ఎం.నాగరాజు, దేవసహాయం, జ్ఞాన ప్రకాష్‌లు మాట్లాడారు. స్వాతంత్ర్యానికి ముందే సంఘం అవసరాన్ని గుర్తించి బ్రిటీష్ ప్రభుత్వంతో పోరాడి ఉపాధ్యాయ సంఘాన్ని స్థాపించారన్నారు. పింఛన్ హక్కులు, సెలవు సౌకర్యాలు సాధించిన ఘనత చెన్నుపాటి లక్ష్మయ్యదన్నారు.

ఈ కార్యక్రమంలో కౌలన్న, భద్రయ్య, హానీఫ్, రాజశేఖర్, దొరబాబు, రామదాసు, మోహన్‌కుమార్, రాజేష్, భీమేష్, పెద్దారెడ్డి, రామదాసు, నాగరాజు, మాదన్న, మోహన్‌కుమార్, దావీదు, శాంతి రాజా, రామాంజనేయులు, భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

(తరువాయి 25వ పేజీలో)

# యుటియఫ్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్స్


ఎన్.నర్సింహుడు, గౌరవాధ్యక్షులు


ఐ.వెంకటేశ్వరరావు, అధ్యక్షులు


కె.విజయగౌరి, సహాధ్యక్షులు


ఎన్.వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు


పి.బాబురెడ్డి, ప్రధానకార్యదర్శి


కె.సంజీవరెడ్డి, కోశాధికారి


కె.ఎస్.ఎస్.ప్రసాద్, కార్యదర్శి


ఎన్.సోమచంద్రారెడ్డి, కార్యదర్శి


ఎస్.కె.సాబ్జీ, కార్యదర్శి


సి.చంద్రశేఖర్, కార్యదర్శి


కె.శ్రీనివాసరావు, కార్యదర్శి


గొంటి గిరిధర్, కార్యదర్శి


డి.రాము, కార్యదర్శి


ఎస్.జయప్రభ, కార్యదర్శి


ఎస్.మహమ్మద్‌జిలాన్, కార్యదర్శి


బి.శ్రీదేవి, కార్యదర్శి

## ఆడిట్ కమిటీ సభ్యులు


కె.సత్తిరాజు, కన్వీనర్


బి.మాణిక్యంశెట్టి, సభ్యులు


కె.కృష్ణమూర్తి, సభ్యులు


ఎస్.వి.సుబ్బరాజు, సభ్యులు


ఎస్.కిషోర్‌కుమార్, సభ్యులు

## ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గం


ఎన్.కుమార్ రాజా, ప్రధానసంపాదకులు


ఐ.వెంకటేశ్వరరావు, సభ్యులు


పి.బాబురెడ్డి, సభ్యులు


టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, సభ్యులు


సిహెచ్.శ్రీహరి, సభ్యులు


జి.ప్రభాకరవర్మ, సభ్యులు

## ప్రచురణల కమిటీ


ఎన్.తాండవకృష్ణ, చైర్మన్


వై.నాగభూషణరావు, కన్వీనర్


బి.వి.రమణమూర్తి, సభ్యులు


ఎం.వి.రంగాచార్యులు, సభ్యులు


కె.ఎస్.ఎస్.ప్రసాద్, సభ్యులు

# 41వ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ దృశ్యమాలిక



ఎస్‌టిఎఫ్‌ఐ పతాకావిష్కరణ



చెన్నుపాటికి నివాళి



ఉపాధ్యాయుల ఆనందోత్సాహాలు



ప్రదర్శనలో విద్యార్థినుల కోలాటం







బహిరంగ సభ









యుటిఎఫ్ పతాకావిష్కరణ



ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్స్ ఆవిష్కరణ



ప్రజాశక్తి బుక్‌స్టాల్



ప్రజానాట్య మండలి కళారూపాలు


రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ప్రారంభిస్తున్న సీనియర్ నాయకులు రామిరెడ్డి


సందేశమిస్తున్న ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నాగటి నారాయణ


అధ్యక్షోపన్యాసం చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు


కార్యదర్శి నివేదిక ప్రవేశపెడుతున్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి


ఎన్నికల అధికారి ఎం.వెంకటేశ్వరరెడ్డి

## చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు


సిహెచ్.రవీంద్ర, శ్రీకాకుళం


రెడ్డి మోహనరావు, శ్రీకాకుళం


కె.శేషగిరి, విజయనగరం


కె.శ్రీనివాస్, విజయనగరం


పి.నీలకంఠం, విశాఖపట్నం


ఎస్.పద్మ, విశాఖపట్నం


టి.కామేశ్వరరావు, తూ॥గో॥


డి.వి.రాఘవులు, తూ॥గో॥


బి.గోపిమూర్తి, ప॥గో॥


పి.జయకర్, ప॥గో॥


ఎస్.పి.మనోహర్‌కుమార్, కృష్ణా


జి.రమేష్, కృష్ణా


కె.నాగమల్లేశ్వరరావు, గుంటూరు


ఎం.హనుమంతరావు, గుంటూరు


పి.రమణారెడ్డి, ప్రకాశం


డి.వీరాంజనేయులు, ప్రకాశం


కె.తులసిరాంబాబు, నెల్లూరు


ఎన్.నవకోటేశ్వరరావు, నెల్లూరు


ఎన్.గుణశేఖర్‌రెడ్డి, చిత్తూరు


బి.లక్ష్మీరాజా, కడప


డి.రామశేషయ్య, కర్నూలు


కె.నాగేంద్ర, అనంతపురం


శ్రీమతి ఎన్.సరళ, అనంతపురం


వి.కనకదుర్గ, ప॥గో॥


ఎం.విజయగౌరి,తూ॥గో॥

(20వ పేజీ తరువాయి )

## అనంతపురం జిల్లా

### ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు అమరజీవి చెన్నుపాటి

యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య 47వ వర్ధంతి సభ స్థానిక లిటిల్‌ఫ్లవర్ పాఠశాల, అనంత పురంనందు డిసెంబర్ 9న జరిగింది. ఈ సభకు అధ్యక్షులుగా ఎం. సుధాకర్ వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు మహాత్మ గాంధీ జాతిపిత అయితే ఉపాధ్యాయులకు ఉద్యమ పితామహుడు చెన్నుపాటి లక్ష్మయ్యగారన్నారు. వీరి జీవిత విశేషాలు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తెలుసుకోవాలని, ఆయన వారసత్వాన్ని యుటియఫ్ కార్యకర్తలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు టి.ఇమాంసాహెబ్ మాట్లాడుతూ చెన్నుపాటి ఆశయాలు ఉన్నతమైనవని, ఆశయాల సాధనకోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని అన్నారు. సీనియర్ నాయకులు మహమ్మద్‌జిలాన్ మాట్లాడుతూ చెన్నుపాటి అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసి, ఉద్యమం నిర్మించారని అన్నారు. ఉపాధ్యాయులేకాక ప్రజలకోసం ఎమర్జెన్సీ కాలంలో కో–ఆపరేటివ్ స్టోర్స్ ఏర్పాటుచేసి ప్రజలను చైతన్య వంతులను చేశారన్నారు. అంతేకాకుండా వెనుకబాటు తనం, అంటరానితనం, భూస్వామ్య వ్యవస్థ మీద ప్రత్యక్ష పరోక్ష, ఆందోళనలు చేశారన్నారు. కేడర్ సంఘాలన్నింటిని ఒకే వేదికపైకి తెచ్చి, ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యలు సాధించారన్నారు.

**ఉరవకొండ :**

డిసెంబర్ 12న ఉపాధ్యాయ పితామహుడు చెన్ను పాటి లక్ష్మయ్య వర్ధంతి ఉరవకొండ యందు మండల అధ్యక్షులు బి.సంజీవకుమార్ అధ్యక్షతన జరిగింది. చెన్నుపాటి చిత్రపటానికి పూలమాలవేసి రాష్ట్ర కౌన్సిల్ ఎస్.మహమ్మద్‌జిలాన్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ నాయకులు గంగారాజు ప్రసంగిస్తూ ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటిని నిరంతరం స్మరిస్తూ, ఆయన ఆశయ సాధనకోసం కృషి చేస్తున్న ఏకైక సంఘం యుటియఫ్ అని అభినందించారు. సీనియర్ నాయకులు పాషావలి మాట్లాడుతూ విద్యారంగంతో అనేక మార్పులు వస్తున్నాయని, కాలేజీలు కార్పొరేట్ హస్తగతమయ్యాయని, పాఠశాల విద్యను కూడా కార్పొరేట్ వైపు మళ్ళిస్తున్నారని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తూ ప్రజలను, ఉపాధ్యాయులను చైతన్యముచేసి చెన్నుపాటి ఆశయాలను కొనసాగించాలని పిలుపు నిచ్చారు. సీనియర్ నాయకులు జిలాన్ చెన్నుపాటి జీవిత చరిత్ర, ఉద్యమాలపోరు, సాధించిన తీరు మనము ఆశయాలను కొనసాగించాలని వివరించారు.

ప్రధానకార్యదర్శి కె.నాగేంద్ర ప్రసంగిస్తూ మన సంఘ నిర్మాణాన్ని పటిష్ట పరచడానికి చెన్నుపాటి లాంటి మహా నాయకుల జీవితాలు ఆదర్శం కావాలన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ చెన్నుపాటి ఆశయాల కోసము అవినీతికి వ్యతిరేకంగా, ఉపాధ్యాయులను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా యుటియఫ్ పనిచేస్తున్నదని అన్నారు. రమణయ్య మాట్లాడుతూ క్రొత్త నాయకత్వానికి చెన్నుపాటి ఆశయాలు తెలియజేయాల్సిన అవసరముందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సుధాకర్, నాగేంద్ర, సహాధ్యక్షులు రమణయ్య, జిల్లా కార్యదర్శి వి.కోటేశ్వరప్ప మరియు ఉరవకొండ, వజ్రకరూరు, విడపన కల్లు మండలాలల నాయకులు, కార్యకర్తలు 80మందికిపైగా పాల్గొన్నారు.

**ధర్మవరం :**

డిసెంబర్ 12న చెన్నుపాటి వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరమునందు జరిగింది. చెన్నుపాటి ఆశయాలను కొనసాగిస్తామని వక్తలు తెలియజేశారు. జయసింహా, హనుమంతరావు, రామకృష్ణ నాయక్, రమేష్, బాబ, గడ్డం రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### విజయనగరం జిల్లా కౌన్సిల్ సమావేశం

డిసెంబర్ 6వ తేదీన జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో జిల్లా అధ్యక్షులు ఎస్.మురళీమోహన్ అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరిచే దిశలో విధానాల అమలుకు పూనుకుంటున్నారని, పాఠశాలల మూత, మున్సిపల్ పాఠశాలలను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడం, నూతన విద్యావిధానం అమలు, విద్యా సంవత్సరం మధ్యలో రేషనలైజేషన్స్, వర్కు ఎడ్జస్ట్‌మెంట్, పాఠశాలల నిధులు వెనక్కు మళ్లించడం, డిఎస్‌సి నియామకాలు చేపట్టకపోవడం వంటివి విద్య అభివృద్ధికి ఆటంకాలుగా ఉన్నాయన్నారు. సమస్యల పరిష్కారానికి భవిష్యత్ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

అన్ని మేనేజ్‌మెంట్ల సమస్యలను అధ్యక్ష ఉపన్యాసంలో ఎస్.మురళీ మోహన్ వివరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టారు. ముఖ్యమైన పోరాటాలను ప్రస్తావించారు. ప్రధానంగా క్లస్టర్ పోరాటం, యుఐడిలకు సంబంధించిన పోరాటాలు, విజయాల గురించి వివరించారు. అనంతరం ఆర్థిక నివేదికను కోశాధికారి కె.శ్రీనివాసరావు ప్రవేశ పెట్టారు. ఈ నివేదికలపై 32 మండల శాఖలు చర్చలలో పాల్గొన్నాయి. వారి చర్చలలో దత్తత పాఠశాలలు, భవిష్యత్ కార్యక్రమాలపై మాట్లాడారు.

భవిష్యత్ కర్తవ్యాలకు సంబంధించి 19 అంశాలపై చర్చ జరిగింది. స్థానిక సమస్యల గుర్తింపు, గిరిజన పాఠశాలలు, విద్యపై ప్రణాళికలు రూపొందించారు. భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని కౌన్సిల్ తీర్మానించింది. తరువాత జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి జి.గిరిధర్ వ్యవహరించారు. రాష్ట్ర కార్యదర్శి డి.రాము సందేశం ఇచ్చారు.

**నూతన కమిటీ :** గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, అధ్యక్షులు కె.శ్రీనివాస రావు, సహాధ్యక్షులు జి.నిర్మల, ఎస్.మురళీమోహన్, ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి, కోశాధికారి రమేష్‌చంద్ర పట్నాయక్‌లతో పాటు జిల్లా కార్యదర్శులు జి.వెంకటరావు, ఎం.కృష్ణారావు, జి.వెంకటనాయుడు, ఎన్.శ్రీరాములు, ఇ.రాముల్పడు, పి.శ్రీనివాసరావు, టి.రమేష్, ఎ.సత్య శ్రీనివాస్, ఎం.అప్పలనాయుడు, జె.ఈశ్వరరావు, వై.స్వామినాయుడు, జి.పార్వతి, పి.మధుసూధనరావు, పి.లక్ష్మణరావు, వి.ప్రసన్నకుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్.నాగరాజును ఎన్నుకున్నారు.

# సావిత్రిబాయిపూలే జయంతి సభలు

## పశ్చిమగోదావరి జిల్లా

**తణుకు :**

2016 జనవరి 4న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పైడి పర్రునందు యుటియఫ్ మండల సహాధ్యక్షులు కె.మాధవి అధ్యక్షతన, ముఖ్య అతిథులుగా తణుకు డివిజన్ మహిళా కమిటీ కన్వీనర్ కె.వర లక్ష్మి, కో-కన్వీనర్ శ్రీలక్ష్మి, వి.నిర్మల మరియు యుటియఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి పాల్గొని ఉపన్య సించారు. సావిత్రిబాయిపూలే గురించి మాట్లాడుతూ మొదటి బాలికల పాఠశాలను స్థాపించి మొదటి మహిళా ఉపాధ్యాయిని అని అనాడే స్త్రీ విద్యను ప్రోత్సహించిన మొదటి మహిళ అని, అదే విధంగా సమాజంలో సాంఘీక దురాచారాలను ఎదిరించిన ధీరవనిత అని ఈనాటి మహిళలకు మార్గదర్శి అని కొనియాడారు. ఈ కార్యక్రమనందు జెడ్‌పిహెచ్ఎస్ టేటలి బాలికలు స్త్రీ విద్యా ప్రాముఖ్యతను తెలియజేస్తూ సాంస్కృతిక కార్యక్రమములను నిర్వహించి సభికులను ఉత్తేజపరిచారు.



ఈ జయంతి వేడుకలయందు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినులు సుమారు 30మంది పాల్గొన్నారు. తణుకు మండల యుటియఫ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. గౌరవాధ్యక్షులు బి.రవిప్రసాద్, టి.జె.జయకుమార్, బందా శ్రీనివాసర్, ఎం.దేవదత్తం, మారుతీరామ్, పూర్ణరావు, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి

యుటియఫ్, తిరువూరు, ఏ.కొండూరు, గంపలగూడెం ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో జనవరి 3న సావిత్రీబాయిపూలే జయంతి జరిగింది. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడమైనది. ముఖ్య అతిథిగా విచ్చేసిన యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్య సావిత్రిబాయి బాలికా విద్య కోసం చేసిన సేవలు కొనియాడారు. యుటియఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శీనయ్య, యుటియఫ్ సీనియర్ నాయకులు పి. శోభన్‌బాబు, తిరువూరు, ఏ.కొండూరు, గంపలగూడెం మండలాల అధ్యక్షులు త్రినాథ్, సిహెచ్‌వి సుబ్బరావు, ధర్మరాజులు, జెవివి నాయకులు హరికృష్ణ, గంగాధర్, రామప్రదీప్, పి.లీల, సిహెచ్ఎన్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### సావిత్రీబాయిపూలే జయంతి ఉత్సవం

సావిత్రీబాయ్‌పూలే జయంతిని పురస్కరించుకొని యుటియఫ్ జిల్లా కార్యాలయంనందు మహిళా ఉపాధ్యాయులు సావిత్రీబాయిపూలే జయంతిని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా ఉపాధ్యక్షురాలు వి.రమాదేవి మాట్లాడుతూ మహిళా ఉపాధ్యా యులు పోరాట కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళా మార్గదర్శి సావిత్రీబాయిపూలే లింగవివక్షతలేని విద్య కోసం బ్రాహ్మణవాదం బలంగా ఉన్న రోజులలోనే వారు పోరాడారని, ఆమె సామాజిక ఉద్యమకారిణి అని వారిని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులంతా ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. జిల్లాశాఖ అధ్యక్షులు కె.తులసీరాంబాబు మాట్లా డుతూ సామాజిక కార్యకర్తలకు ఆమె జీవితం ఆదర్శం అని వారి చరిత్రని పాఠ్యాంశంగా తీసుకురావాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి మాట్లాడుతూ సావిత్రీ బాయిపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటి మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మేధావులకే ఆదర్శమైన పూలే దంపతులు స్ఫూర్తిప్రదాతలని వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఉపాధ్యా యినులందరిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె.నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్‌వి సుబ్బారావ్ అనేకమంది ఉపాధ్యాయినీ, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

**సుళ్ళూరుపేట :**

### సావిత్రిబాయి పూలే జయంతి సభ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సూళ్ళూరుపేటలో జనవరి 3వ తేదిన స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల నందు ఆధునిక భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయిని శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సభ ప్రాంతీయ మహిళా కన్వీనర్, శ్రీమతి ఎ. అరుణకుమారి అధ్యక్షతన జరిగినది. సూళ్ళూరుపేట మండల అధ్యక్షుడు **కె.** ప్రభాకర్ ఆహ్వానము పలికారు. రాష్ట్ర కార్యదర్శి సి. చంద్రశేఖర్, జిల్లా సహాధ్యక్షుడు జి.జె. రాజశేఖర్ హాజరయ్యారు. తొలుత జిల్లా సహాధ్యక్షుడు జి.జె. రాజశేఖర్ సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను గూర్చి తెలియజేశారు. సామాజిక స్పృహ ఒక లక్ష్యంగా పెట్టుకున్న యు.టి.యఫ్. కార్యకర్తలుగా మన చుట్టూ ఉన్న సమాజం పట్ల అవగాహన పెంచుకొని వారి విద్యా భివృద్ధితో పాటు అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేయాలని, వివక్షతకు గురిఅవుతున్న కొన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాలుగా సేవలు అందించడమే సావిత్రిబాయి పూలేకు మనము యిచ్చే నిజమైన నివాళి అని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి సి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యయే సరియైన ఆయుధమని, అందరూ విద్యావంతులైతే సామాజిక పరిస్థితులలో ఖచ్చితంగా మార్పు వస్తుందని, అటువంటి సమ సమాజ స్థాపనకు మనమందరము అంకితం కావాలని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలు విద్య పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని, విద్య ప్రైవేటీకరణ, కాషాయీకరణలో భాగంగా వస్తున్న పరిణామాలను నిశితంగా గమనిస్తూ పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించుకొంటూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడు కోవటానికి విద్యా వికాస ఉద్యమం ద్వారా మనమందరము కృషిచేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం తడ మండల శాఖాధ్యక్షుడు యస్.బాబు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సూళ్ళూరు పేట మండల ప్రధాన కార్యదర్శి బి. చంద్రశేఖర్, తడ మండల ప్రధాన కార్యదర్శి కె. సుధాకర్, మూడు మండలాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

### సావిత్రీబాయిపూలే ఆశయాలను పాటించాలి

**పలమనేరు :**

పలమనేరు బాలికోన్నత పాఠశాలలో సావిత్రీబాయిపూలే జయం తోత్సవాన్ని పలమనేరు యుటియఫ్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో జనవరి 3న జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి ప్రసంగిస్తూ సావిత్రీబాయిపూలే పీడిత వర్గాలకు విద్యనందించడం కోసం అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు చేపట్టారన్నారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవి అయిన ఆమె ఆశయాన్ని సాధించడం కోసం ఉద్య మించడమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ప్రకాష్, సుధాకర్‌రెడ్డి, గురుమూర్తిశెట్టి, బాలికోన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయిని సుజాతమ్మ, నాయకులు పాపయ్య, నటరాజ, నాగ భూషణం, రెడ్డెప్ప, ప్రసన్నకుమార్, డివిజన్‌లోని నాలుగు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

**పొదిలి :**

యుటియఫ్ పొదిలి ప్రాంతీయ కార్యాలయంలో జనవరి 3న పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మూడు మండలాల ఆధ్వర్యంలో జిల్లా ఆడిట్ కమిటీ చైర్మన్ విఎస్‌కె రాజేశ్వరరావు అధ్యక్షతన సావిత్రీ బాయిపూలే సభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పాల్గొన్నారు. సావిత్రీబాయిపూలే సమాజ సేవ పేదవర్గాల పిల్లలకు ఆమె చేసిన సేవలు కొనియాడారు. ఆమె ఒక మంచి సంఘ సంస్కర్త అని ఆమె మొట్టమొదటి మహిళా ఉపాధ్యా యురాలిగా ఆమె చేసిన సేవలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మూడు మండలాల అధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు, జి.రమణారెడ్డి, రాజారావు మరియు ప్రధానకార్యదర్శులు బి.బుజ్జి బాబు, ఎస్‌కె అబ్దుల్‌హై, కృష్ణారావు మరియు సీనియర్ ఉపాధ్యాయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### ఉపాధ్యాయులకు మార్గదర్శి సావిత్రీబాయిపూలే

యుటియఫ్ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా కార్యాలయంలో జనవరి 3న జిల్లా అధ్యక్షుడు ఎస్.ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయిన రాష్ట్ర కార్యదర్శి కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫ్యాప్టో ఈ నెల 5,6,7 తేదీలలో తాలూకా కేంద్రాలలో నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం విద్యారంగం ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఫ్యాప్టో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కనీసం డిఏ, పిఆర్‌సి ఇవ్వటానికి చర్యలు తీసుకోకపోవటం తదితర అంశాలపై వారు మాట్లాడారు. అనంతరం సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి జిల్లా కార్యదర్శి డి.రూతు ఆరోగ్యమేరి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఉపాధ్యాయులకు మార్గదర్శిగా నిలిచిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మిరాజ, జిల్లా కార్యదర్శులు పి.చంద్రశేఖర్, ట్రెజరర్ ఎస్‌వి సుబ్బరాజు, కార్యదర్శులు బి.హరిప్రసాద్, జి.ప్రేమ్‌కుమార్, వై.మస్తానయ్య, జాబీర్, రాజారమేష్ ఎన్.నాగార్జునరెడ్డి, వై.రవికుమార్, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### బడుగులకు బడులుపెట్టిన స్ఫూర్తి ప్రదాయిని

**ఎమ్మిగనూరు :** యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ ఎంకె విజయలక్ష్మి అధ్యక్షతన సావిత్రీబాయిపూలే జయంతి జరిగింది. జిల్లా సహాధ్యక్షులు ఎన్.నాగమణి మాట్లాడుతూ క్రాంతిబాయిగా ప్రజలందరు పిలుచుకునే సావిత్రీబాయిపూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందు తుందన్నారు. వారి కృషి ఫలితంగానే గిరిజన పాఠశాలలు, సాంఘిక సంక్షేమ పాఠశాల, బాలికల పాఠశాలలు ఏర్పడ్డాయన్నారు. కాని ఇప్పటి ప్రభుత్వాల సంస్కరణల పేరుతో బడుగు బలహీన వర్గాల పిల్లలకు చదువును దూరం చేస్తున్నారన్నారు. సావిత్రీబాయి పూలే ఆదర్శనీయు రాలు. పాఠశాల విద్యారంగానికి ఎంతో అవసరం కావున ప్రభుత్వం జాతీయ మహిళా దినోత్సవంగా సావిత్రిబాయిపూలే జయంతిని ప్రక టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మహిళా విభాగం సభ్యులు తులశమ్మ, ఉమ, మంజుల, వసంత, ఎం.ఉమ దేవి, సుమలత, పావని, హసీనాభీ, శ్రీదేవి, సుశీలమ్మ, లక్ష్మిసాగర్, కోమలాదేవి, ఉష తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమిస్తాం - ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక

ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిసిఇబి హాల్‌లో జిల్లా సమగ్రాభివృద్ధిపై సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి. లక్ష్మిరాజా, పిఆర్‌టియు శ్రీనివాసరాజు, ఎస్‌టియు ఇలియాస్, ఏపిటిఎఫ్ పివి వెంకట్రామిరెడ్డి, ఆపస్ బి.సుబ్బరాయులు, ఏపివైఎస్ఆర్ టిఎఫ్ ఎస్‌వి రమణారెడ్డి, ఆర్‌యుపిపి శివారెడ్డి, ఎస్ఎల్‌టిఏ ఎన్. ఆదినారాయణ, ఎస్‌సి / ఎస్‌టి యుఎస్ ఎం శివార్జున, ఎస్‌టియు కె. సురేష్‌బాబు, యుటియఫ్ ఎస్‌వి సుబ్బరాజు, పి.చంద్రశేఖర్, ఆపస్ ఎస్.రామమోహన్ రెడ్డి మాట్లాడారు.

ప్రభుత్వం జిల్లా సమగ్రాభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వక్తలు తెలిపారు. ఈ జిల్లాలకు ఒక్క జాతీయ విద్యాసంస్థ కూడా రాకపోవడం నిర్లక్ష్యానికి గురవుతున్న దనడానికి తార్కాణం అని పేర్కొన్నారు. జిల్లాలో పరిశ్రమలు రాక, విద్యాసంస్థలు ఇవ్వక, ప్రాజెక్టుల అభివృద్ధికి నోచుకోక ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 27న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి ప్రత్యక్ష ఆందోళనా కార్యక్రమాలకు సిద్ధమవుతామని తీర్మానించారు.

### 10వ పీఆర్‌సీని తక్షణం అమలు చేయాలి

**- ఏపిఎంఎస్‌టిఎఫ్**

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడలోని యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో డిసెంబర్ 24న ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఈశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ 10వ పీఆర్‌సీని మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధ్యక్షులు ఆర్.ఈశ్వరరావు మాట్లాడుతూ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను వర్తింపజేయాలని, సర్వీస్‌రూల్స్ విడుదల చేయాలని, మహిళా ఉపాధ్యా యులను హాస్టల్ వార్డెన్లుగా నియమించరాదని కోరారు. ప్రధానకార్యదర్శి ఎన్.బోసు బాబు మాట్లాడుతూ హెల్త్‌కార్డులు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని, ఇంటర్ మీడియేట్ అడ్మిషన్లు నోటిఫికేషన్ త్వరగా విడుదల చేయాలని, ప్రసూతి మరియు పితృత్వ సెలవులకు సంబంధించిన జీతపు బకాయిలను చెల్లించాలని, జీత నష్టపు సెలవుల్లో ఉన్న ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్‌లను మంజూరు చేయాలని పలు తీర్మానాలు చేయటం జరిగింది. ఈ సమావేశానికి అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరైనారు.

# పోరాటాలు, సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### విద్యారంగంపట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా పోరాడాలి

**రాజాం :** ప్రభుత్వ విద్యారంగం పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా, పాఠశాలల సమస్యల పరిష్కారానికై ఉపాధ్యాయులు పోరాటాల్లోకి రావాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పిలుపునిచ్చారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజాం ఆవరణలో డిసెంబర్ 17న రాజాం,వంగర,సంత కవిటి, రేగిడి,జి.సిగడాం మండలాల యుటియఫ్ జోనల్ సమావేశం డివిజన్ కార్యదర్శి పక్కి వాసు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరిచే చర్యలకు పాల్పడుతున్నారని ఆక్షేపించారు. డిఎస్‌సి నియామకాలు పూర్తి చేయాలని సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి ఎంఇఓ, జెఎల్ ప్రమోషన్లు చేపట్టాలని, పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చెయ్యాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని, రెండు విడతల డిఏ చెల్లించాలని, పిఆర్‌సి సంబంధిత జిఓలు విడుదల చేయాలని, పిఆర్‌సి అరియర్లు చెల్లించాలని, 2008 డిఎస్‌సి హామీ పత్రాల టీచర్లకు వేతన రక్షణ కల్పించాలని, మున్సిపల్, ఎయిడెడ్, గిరిజన సంక్షేమ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు ప్రసంగిస్తూ ప్రతీ యుటియఫ్ కార్యకర్త తను పనిచేస్తున్న పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఉపాధ్యాయులను సస్పెన్షన్స్, షోకాజ్ నోటీసులతో భయభ్రాంతులకు గురిచేయకుండా, ప్రభుత్వ పాఠశాలల బలోపేత స్ఫూర్తిని నింపే విధంగా అధికారులు వ్యవహరించాలన్నారు. జిల్లా కార్యదర్శి గిరడ చంద్రశేఖర నాయుడు ప్రసంగిస్తూ 5 మండలాల్లో యుటియఫ్ నిర్మాణాలను బలోపేతం చేయాలని, 'ఐక్యఉపాధ్యాయ' పత్రికను ప్రతీ పాఠశాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.మురళి ప్రసంగిస్తూ జిల్లా పరిషత్ పిఎఫ్ అక్కౌంట్స్ ఆన్‌లైన్ సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డి.భాస్కర్ రాజాం మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాలవలస సురేష్‌కుమార్, ఎం.కృష్ణమూర్తి, రేగడి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సిహెచ్.వైకుంఠ రావు, జి.రాంబాబు, సంతకవిటి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డోల కృష్ణారావు, ఎ.వెంకట అప్పలనాయుడు, జి.సిగడాం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.గౌరీశ్వరరావు, మహేష్, వంగర మండలశాఖ నాయకులు బోత్స వెంకటరావు, పి.వాసు తదితరులు చర్చలలో పాల్గొన్నారు. సీనియర్ నాయకులు జె.నీలయ్య, బి.రామనాయుడు, దిలీప్ కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పాఠశాల విద్యా కమీషనర్‌కు యుటియఫ్ వినతి పత్రం

**రాజాం :** శ్రీకాకుళం జిల్లా పాఠశాలల పరిశీలనకు వచ్చిన పాఠశాల విద్య కమీషనర్ సంధ్యారాణికి యుటియఫ్ బృందం రాజాం పట్టణంలో డిసెంబర్ 5న జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు, నేతృత్వంలో కలిసి జిల్లా సమస్యలను, జిల్లా విద్యాశాఖాధికారి వైఖరిపైనా వినతిపత్రం అందించారు. వెబ్‌కౌన్సిలింగ్‌లో జరిగిన లోపాలు సరిద్దాలని, బదిలీలలో ఇంకా రిలీవ్ కాలేని వారి రిలీవింగ్ అవకాశం కల్పించాలని, పాఠశాల గ్రాంట్స్ విడుదల చేయాలని, పాఠశాలల్లో మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించాలని తదితర సమస్యలకు కమీషనర్ సానుకూలంగా స్పందించారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### డిఏ వెంటనే ప్రకటించాలి

ఎస్‌ఆర్ పోలిశెట్టి మెమోరియల్ టీచర్స్ హోమ్‌నందు డిసెంబర్ 22న డివిజనల్ స్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.సువర్ణరాజు అధ్యక్షత వహించినారు. ముఖ్య అతిథులుగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్‌సాబ్జీ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపిమూర్తి, జిల్లా కార్యదర్శి ఏకెవి రామభద్రం పాల్గొన్నారు. సభలో పలు ఉపాధ్యాయుల సమస్యలపై చర్చ జరిపారు.

రాష్ట్ర కార్యదర్శి సాబ్జీ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మాత్రమే చక్కటి సామర్థ్యాలు కలిగి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడానికి తల్లిదండ్రులను ఉపాధ్యాయులు కలిసి మాట్లాడాలని తెలిపారు. ఎంఇఓ, డివైఇఓ, డైట్ లెక్చరర్ల ప్రమోషన్లకై ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నామన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి మాట్లాడుతూ పాఠశాలల గ్రాంట్లు వెనక్కి తీసుకోవడం వల్ల ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సదరు సొమ్మును బ్యాంకు ఎకౌంట్లలో వేయాలని, డిఏను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్యకర్త ఐక్యఉపాధ్యాయ పత్రిక కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు ఎం.మార్కొండేయులు, శ్యాంసన్, ఆర్ఆర్‌కె రాజు, కె.బ్రహ్మయ్య, చిట్టిబాబు, ఎస్.అజయ్‌కుమార్, ఎస్.సాల్మన్‌రాజు, ఎన్.వి.సత్యనారాయణ మరియు 150మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### జనాభా లెక్కల విధులనుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి

విద్యార్థులకు అర్ధ సంవత్సర పరీక్షలు, పది పరీక్షల ప్రిపరేషన్ నేపథ్యంలో జనాభా లెక్కల (ఎన్‌పిఆర్) విధుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలని యుటియఫ్ జిల్లా కమిటీ మరియు మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఓ ప్రసాద్‌గారికి 10వ తేదీన ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

10వ తరగతి బోధించే ఉపాధ్యాయులకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చినప్పటికి స్థానిక తహసీల్దార్లు ఈ ఉత్తర్వులను అమలు చేయడం లేదని ఏఓ గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ఏఓను కలిసి ప్రాతినిధ్యం చేసినవారి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి జి.శివపూర్ణయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్‌వి జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

### ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి విద్య ప్రైవేటీకరణను మానుకోవాలని ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. విద్యా విధానంలో తల్లిదండ్రులకు చోటు కల్పించి మన పిల్లల కోసం కలిసి పనిచేసినప్పుడే విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని విద్యావికాస వేదిక రాష్ట్ర కన్వీనర్, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. 'ప్రస్తుత విద్యా విధానంలో మార్పులు – అందరికీ విద్య' అనే అంశంపై విద్యావికాస వేదిక ఆధ్వర్యంలో తిరుపతి ఎస్‌వి యూనివర్శిటీలోని శ్రీ వెంకటేశ్వరా ఆడిటోరియంలో డిసెంబర్ 27న అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా వ్యాప్తంగా యుటియఫ్ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, టీచర్లు, విద్యావేత్తలు, యూనివర్శిటీల ప్రొఫెసర్లు, ఎన్‌జీఓల నాయకులు పాల్గొన్నారు.

ఈ సదస్సుకు ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యావ్యవస్థను ప్రైవేట్‌పరం చేస్తూ నిర్వీర్యం చేస్తోందన్నారు. దీనివల్ల పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాలవారు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే ప్రాథమిక విద్య దాదాపు ప్రైవేట్‌పరమైందని ఇక యూనివర్శిటీలు సైతం అయితే పేదలకు విద్య అందే పరిస్థితి లేదన్నారు. అమెరికాలోని గొప్ప యూనివర్శిటీలన్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయని చెప్పారు. విద్యావికాస వేదిక ఎక్కడికక్కడ కమిటీలు ఏర్పాటుచేసుకొని విద్యలో అందరినీ భాగస్వాములను చేయాలని కోరారు. అప్పుడే విద్యావికాస వేదిక బలపడి విద్యారంగంలో సమస్యలు పరిష్కరించడానికి వీలుం టుందని తెలిపారు. ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను ప్రైవేట్‌పరం చేయడం ధారుణమన్నారు. ప్రైవేట్ యూనివర్శిటీల బిల్లును తీసుకురావడం గర్హనీయమన్నారు. ఈ బిల్లుతో పేదలకు చదువు మరింత భారమవుతుందని తెలిపారు. ఈ బిల్లు కార్పొరేట్ వారికి ఉపయోగమని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యకు వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

కామన్ విద్యావిధానాన్ని ప్రవేశపెడితేనే సమాజం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. జెవివి జిల్లా అధ్యక్షులు రంగనాథం మాట్లాడుతూ శాస్త్రీయమైన, సామాజికస్పృహ కలిగిన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎస్‌వియు ప్రొఫెసర్ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ర్యాంకుల పోటీ దురదృష్టకరమని, విద్య ఉపాధి కోసమనే భావన తల్లిదండ్రుల్లో పోగొట్టి సమాజ అవగాహన కోసమనే భావన కల్పించాలన్నారు. జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులు రవి మాట్లాడుతూ విద్యావికాస వేదిక ప్రమేయం లేకుండా విద్యా వ్యవస్థ నిర్మాణం సాధ్యంకాదనే స్థాయికి ఈ వేదికను తీసుకెళ్దామని పిలుపునిచ్చారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 690 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయలేదన్నారు. 222 పాఠశాలలను మూసేశారన్నారు. వీటిని తెరిపించాలని కోరారు. టీచర్లు కొన్ని పాఠశాలలను దత్తతతీసుకొని అభివృద్ధి చేయాలని తెలిపారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజురీయింబర్స్ ఉండడం సరికాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉండేలా చూడాలన్నారు. జెవివి నాయకులు బిర్లానాయుడు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, జెవివి నాయకులు నాగేశ్వరరావు, శ్యామలాదేవి, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### టీచర్ల సర్దుబాటు ప్రక్రియ నిలిపివేయాలి

విద్యాసంవత్సరం మధ్యలో టీచర్ల సర్దుబాటు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 18న ఉపాధ్యాయులు డిఇఓ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు.

జిల్లా అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యారంగంలో సంస్కరణల పేరుతో పాఠశాల విద్యను భ్రష్ఠుపట్టిస్తున్నదని, సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలలలో ఉపాధ్యాయ బదిలీ కౌన్సిలింగ్ నిర్వహించడం వల్ల విద్యార్థుల సిలబస్, బోధన మీద ప్రభావం పడిందని, ఎన్‌పిఆర్ సర్వేతో ఉపాధ్యాయులు బయట ఉండవలసి వచ్చిందని, ఇప్పుడు సర్దుబాటు పేరుతో అశాస్త్రీయమైన హేతుబద్ధీకరణ ఉత్తర్వుల ద్వారా ఉపాధ్యాయులను విద్యాసంవత్సరం మధ్యలో బదిలీలు చేయడం ఇటు విద్యార్థులకు అటు ఉపాధ్యాయులకు, విద్యాభివృద్ధికి నష్టదాయకమని ఈ ప్రక్రియను తక్షణం విరమించాలని డిమాండ్ చేశారు.

జిల్లా గౌరవాధ్యక్షులు నాగేంద్రబాబు మాట్లాడుతూ అశాస్త్రీయమైన రేషనలైజేషన్ జిఓలు 55 మరియు 61లను రద్దుచేయాలని ఉపాధ్యాయ సంఘాలు గత 5 సం॥లుగా డిమాండ్ చేస్తున్నా పాలకవర్గాలు ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడానికి, విద్యా కార్పొరేటీకరణకే ఈ ఉత్తర్వులు అమలు చేస్తున్నదని విమర్శించారు.

ప్రధానకార్యదర్శి నాగేంద్ర ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు కార్పొరేట్ విద్యను బలపరిచే విధంగా ఉండడం అభ్యంతరకరమని, పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, విద్యా సంవత్సరం ముగుస్తున్నా విద్యార్థులకు ఏక రూపదుస్తులు ఇవ్వడంలో విఫలమైనదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కోశాధికారి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సరళ, నాయకులు జనార్ధన్, వేణుగోపాల్‌రెడ్డి, సలాఉద్దీన్, అనిల్‌కుమార్, వెంకటేష్, విక్టర్, రామ్మూర్తి, నల్లప్ప, సంజీవ కుమార్, బండయ్య, నాగేంద్ర తదితరులతోపాటు అనేకమంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ నిరసనకు ఐద్వా నాయకులు సావిత్రమ్మ ఎస్ఎఫ్ఐ నాయకులు అంజనేయులు మద్ధతు తెలియజేశారు.

# యుటియఫ్ డైరి ఆవిష్కరణ

### యుటియఫ్ డైరీని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) 2016 నూతన డైరీ, క్యాలెండర్‌తోపాటు 2015లో వచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులు పొందుపరచిన అధ్యాపక దర్శినీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిసెంబర్ 31వ తేదీన విజయవాడలోని క్యాంప్ కార్యాలయాంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డితోపాటు కోశాధికారి కె.సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవ కృష్ణ, యుటియఫ్ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్‌కుమార్, కోశాధికారి కృష్ణసుందరరావు, గుంటూరు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రవిచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### డైరీ ఆవిష్కరణ

**రాజోలు :** ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) నూతన సంవత్సర 2016 డైరీని ఎంఈఓ వైవీవీ సత్యనారాయణ జనవరి 1న ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద యుటియఫ్ మండల అధ్యక్షుడు ఉండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డైరీ, నూతన సంవత్సర పాకెట్ క్యాలెండర్, సీఎల్ పుస్తకాలు ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యుటియఫ్ ఎనలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించేందుకు సంఘ నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆవిష్కరించిన డైరీలు, క్యాలెండర్లను పాఠశాల వారీగా పంపిణీ చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, ఎంపీపీ అనచూరి సునీత, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు కసుకుర్తి రామకృష్ణలకు యుటియఫ్ గౌరవాధ్యక్షుడు నగరం పుల్లయ్య, నాయకులు కె.రామ్‌కుమార్, సిహెచ్ దుర్గాప్రసాద్, బి.రాచయ్య, ఎం.నరసింహారావు, ఎ.కాశీవిశ్వేశ్వరరావు, జీవీ భాస్కర రావు, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### యుటియఫ్ క్యాలెండర్, డైరీ విడుదల

**ఎమ్మిగనూరు :** ఉపాధ్యాయులు నిరంతరం అధ్యయనం చేస్తూ, విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దాలని, సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తయారు చేయాలని స్థానిక ప్రజావైద్యుడు జి.మాల కొండయ్య పేర్కొన్నారు. ఎమ్మిగనూరు ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి యల్లప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డా॥ జి. మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని డైరీ, అధ్యాపకదర్శినిని ఆవిష్కరించారు. యల్లప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎన్నో పోరాటాలు చేసి సాధించిన ఘనత యుటియఫ్‌కే దక్కిందన్నారు. హెల్త్‌కార్డుల అమలు, ప్రీమియం మినహాయింపు ప్రారంభమై నవంబర్ నాటికి సంవత్సరం గడిచినా నేటికి హెల్త్‌కార్డులు పూర్తిస్థాయిలో అమలు లోకి రాలేదన్నారు. నగదురహిత వైద్య పథకాన్ని అమలు చేయాల న్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు నారాయణ, మాదన్న, హానీఫ్, శ్రీనివాసులునాయుడు, రఫీక్, పి.ప్రకాష్, మద్దిలేటి, రమేష్, కౌలన్న, కె.రాజు, బి.నాగరాజు, నాగేంద్రరెడ్డి, దావీదు, లవకుమార్, రాఘవేంద్ర, వేణుగోపాలు, భీమేష్, రాజశేఖర్, పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### నూతన డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ డా॥ ఎం.గేయానంద్

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రచురించిన 2016 నూతన డైరీ, జిఓల సంపుటి, క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ డా॥ ఎం.గేయానంద్ జనవరి 1న ఎమ్మెల్సీ కార్యాలయంనందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా॥ గేయానంద్ ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. విద్యా కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా యుటియఫ్ కృషి చేయాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్‌జిలాన్, ప్రధానకార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ డైరీ, జిఓల సంపుటి విద్యారంగంలో పనిచేసే ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా వున్నాయని, ఉపాధ్యాయునికి ఎంతో ఉపయుక్తంగా వున్నవి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు సి.కె. నాగేంద్రబాబు, సహాధ్యక్షులు రమణయ్య, జిల్లా కార్యదర్శి వి.కోటేశ్వ రప్పు, జివి భాస్కర్, గోపాల్, సుబ్బరాయుడు, సలావుద్దీన్, వేణుగోపాల్ రెడ్డి, డేవిడ్ కిరణ్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చెన్నై వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

**గుంటూరు :** చెన్నైనగరంలో సంభవించిన వరదల్లో బాధితుల సహాయార్థం యుటియఫ్, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 8న శంకర్‌విలాస్ సెంటర్‌లో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించుట జరిగింది. ఈ సందర్భంగా పూర్వ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ చెన్నైనగరంలో సంభవించిన విపత్తువల్ల ప్రజలు తీవ్ర యిబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. గుంటూరు ప్రజానీకం గతంలో సంభవించిన అనేక విపత్తులు సహకరించారని తెలిపారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న యుటియఫ్, జెవివి వంటి సంస్థలు, విరాళాలు సేకరించడం అభినందనీయమని తెలిపారు. మానవత్వం కలిగిన ప్రతిఒక్కరు సహకరించాలని తెలిపారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, జెవివి ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ విరాళాల ద్వారా సేకరించిన సొమ్మును జిల్లా కలెక్టర్ గారికి చెక్ రూపంలో అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు జి.శివపూర్ణయ్య, ఎన్‌వి జగదీష్‌కుమార్, సింగ్, రవి, ఉదయభాస్కర్, వెంకటేశ్వర రావు, సుబ్బారాయుడు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్ల ఆవిష్కరణ

## విజయనగరం జిల్లా

### మోడల్ టెస్టు పేపర్లకు విశిష్ట ఆదరణ

జిల్లాలో రామభద్రపురం, సీతానగరం, బొబ్బిలి, బాడంగి, బలిజి పేటలలో యుటియఫ్ ముద్రించిన మోడల్ టెస్ట్ పేపర్లకు విశేష స్పందన లభించింది. రామభద్రపురంలో జిల్లా ఉపవిద్యాశాఖాధికారి, సీతా నగరంలో ఎంఇఓ, బొబ్బిలి కేంద్రంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్, ఉప విద్యాశాఖాధికారి, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి లతోపాటు జిల్లా కార్యదర్శులు వై.స్వామినాయుడు, వి.ప్రసన్నకుమార్, పి.మధులు, మండలాల నాయకత్వం టెస్టు పేపర్లను ఆవిష్కరించారు.

విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ యుటియఫ్ సంఘం విద్య సమగ్ర అభివృద్ధికోసం, విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ జిల్లాలో విద్యారంగం సమస్యలపై ప్రత్యా మ్నాయ విధానాలను రూపొందించడంలో, విద్యారంగ సర్వేలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి యుటియఫ్ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ యుటియఫ్ ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో మోడల్ టెస్టు పేపర్లు తయారు అవుతున్నాయి. ప్రతి యేటా 70% పైబడే పబ్లిక్ పరీక్షలలో ప్రశ్నలు రావడం ఎంతో ముదావహమని అన్నారు. ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఎం.శంకరరావు, బి.కృష్ణమూర్తి, కృష్ణవేణి, రమణ మూర్తిలతో పాటు యుటియఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

**తణుకు :**

యుటియఫ్ ప్రచురణల కమిటీ రూపొందించిన ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్ల పుస్తకాలను తణుకు, అత్తిలి మండలశాఖల ఆధ్వర్యంలో తణుకు బాలుర ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 27న ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తణుకు మండల విద్యాశాఖాధికారి ఎస్. శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యుటియఫ్ అందిస్తున్న ఈ స్టడీ మెటీరియల్ 10వ తరగతి విద్యార్థులకు 10/10 జిపిఏ ఉత్తీర్ణత సాధించడానికి మరియు ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఎంతో ఉపయోగ పడుతోందని, యుటియఫ్ చేస్తున్న ఈ కృషి చాలా అభినందనీయం అన్నారు. ఈ మెటీరియల్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తోంది. ఈ కార్యక్రమంలో తణుకు యుటియఫ్ ప్రధానకార్యదర్శి జయకుమార్, అత్తిలి యుటియఫ్ ప్రధానకార్యదర్శి ఎం.ఈశ్వరయ్య, కార్యదర్శులు వి.గౌతంరావు, ఎం.దేవదత్తం, సిహెచ్.సత్యనారాయణ రాజు, జి.కుమారస్వామి, మారితిరావు, ఆర్.కృష్ణమోహన్, సిహెచ్.బాల శంకరం, సిహెచ్.నాగపూర్ణారావు, బి.రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**పాలకొల్లు :**

ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్స్ 2015-16 పాలకొల్లు మండలంలోని పూలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎన్‌డివి ప్రసాద్ బాబు మరియు యుటియఫ్ మండల గౌరవాధ్యక్షులు సహకారంతోను, అరట్లకట్ట ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు "మన ఊరు మనవాళ్ళు ఫౌండేషన్' మంతెన హిమబిందు వారి ఆధ్వర్యంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్, జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి పాల్గొని వారి చేతులు మీదిగా విద్యార్థులకు బుక్స్‌ను అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎ.సీతామహాలక్ష్మి, కె.శ్రీనివాస్ మరియు మండల అధ్యక్షులు డివి నరసింహారావు, ప్రధానకార్యదర్శి కె.రాజశేఖర్ మరియు పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గుంటూరు జిల్లా

### 10వ తరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో తయారు చేయబడిన 10వ తరగతి స్టడీ మెటీరియల్‌ను యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించుట జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ అనుభజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన మోడల్ పేపర్స్ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గత 15 సం॥లుగా ముద్రి స్తున్న మెటీరియల్, గతంలో మాదిరిగానే ఉపాధ్యాయులు ఆదరించాలని కోరారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా సామాజిక స్పృహ కలిగిన సంఘంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న పేద, బడుగు, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా తెలుగు, ఇంగ్లీషు మీడియంలో ప్రింట్ చేసి అందించుట జరుగుతుందని తెలిపారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడుతున్న ఈ పుస్తకం ప్రతి సంవత్సరం విద్యార్థుల అభిమాన్ని చూరగొంటున్న దన్నారు. యుటియఫ్ నాయకుల ద్వారా పుస్తకాలను పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు ఎం.కళాధర్, శివపూర్ణయ్య, ఎన్.వి.జగదీష్‌కుమార్, నగరశాఖ బాధ్యులు బురాన్ అలీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### ఎస్ఎస్సి నమూనా పరీక్షా పత్రాలు విడుదల

**నందలూరు :** యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో తయారు అయిన 10వ తరగతి మోడల్ టెస్ట్‌పేపర్లు పుస్తకావిష్కరణ డిసెంబర్ 28న నందలూరులో జరిగింది. గ్రామీణ పేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేవిధంగా ఈ పుస్తకాల తయారి ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. యుటియఫ్ స్థానిక నేతలు రౌఫ్ బాష, మస్తాన్‌రెడ్డి, రమేష్, ప్రేమ్‌కుమార్ తదితరులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. యుటియఫ్ నాయకులు కృపానందం, ఎం.రమణయ్య, శామ్యూల్, హరినాథ్, పిచ్చయ్య, విజయ్‌కుమార్, ఇమాంబాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

## 2015 పీఆర్‌సిలో కన్వేయన్సు ఛార్జీల ఉత్తర్వు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

**CONVEYANCE CHARGES -** Andhra Pradesh Civil Services (TravellingAllowance) Rules - Recommendation of Tenth Pay Revision Commission 2015– Conveyance Charges with in the State, Court Masters & Personal Secretaries– Orders - Issued.

**FINANCE (HR.VI-TFR-A&L-TA) DEPARTMENT**

**G.O.MS.No. 173** **Dated: 15-12-2015**

**Read the following:**

1. G.O.Ms.No.630, Fin.&Planning (FW:TA) Deptt, dt:8.9.2004.
2. G.O.Ms.No.665, Fin.&Plann (FW:TA) Deptt,dt:07-10-2004.
3. G.O.Ms.No.269, Finance (TA) Department, dt.15.10.2005.
4. G.O.Ms. No.73, Finance (TA) Department, dt.2.4.2007.
5. G.O.Ms. No.17, Finance (TA) Department, dt.21.1.2008.
6. G.O.Ms.No.107, Finance (TA) Department, dated: 07.04.2010.
7. G.O.Ms.No.46, Fin. (HRM-V-PC) Department, dt. 30-04-2015.

***

**ORDER:**

According to Rule 51 of Andhra Pradesh Civil Services (TravellingAllowance) Rules, 1996 "No journey is reckoned as a journey on tour that does notreach a point outside a radius of more than eight kilometres from headquarters. But aGovernment employee traveling on duty within eight kilometres of his headquarters,is entitled to recover the actual amounts which he may spend in payment of ferry andother tolls and fares for journeys by railway or other public conveyance."

**Note:**

(i) When a journey by public conveyance is not possible within the twin cities of Hyderabad and Secunderabad, Governmentemployee may claim actual charges incurred subject to the limit ofRe.1.00 per kilometre and Rs.6.25 ps each way. However, in thecase of journeys by Government employees to go to the AndhraPradesh High Court, Andhra Pradesh Administrative Tribunal andother Courts and to the Government Pleaders' offices, themaximum amount permissible is Rs.20/- per day.

(ii) The payment of Conveyance charges is not admissible forattending office early and staying late and also for attending officeon holidays.

2. In the Government Order first read above, orders were issued for paymentof conveyance charges to Court Masters/Personal Secretaries to the Hon'ble Judges ofHigh Court of Andhra Pradesh at the rate of Rs.50/- for each trip subject to amaximum of Rs.2,000/- per month. In the Government order second read above,Amendment Orders were issued implementing the aforesaid orders with effect from17-07-2003.
3. The payment of said conveyance charges have been revised in RPS 2005 and 2010 and are now drawing the same as mentioned in the orders 6th read above.
4. Based on the recommendations of Tenth Pay Revision Commission, 2015 orderswere issued implementing the Revised Pay Scales 2015 to the State Government Employees vide Government Order seventh read above.
5. The Tenth Pay Revision Commission, has reviewed the payment ofconveyance charges to the Government Servants for the journeys performed by themin the twin cities of Hyderabad and Secunderabad on official duty and for visiting theHon'ble High Court of Judicature at Hyderabad for the state of Andhra Pradesh and for the State of Telangana and Andhra Pradesh Administrative Tribunaland other Courts and the offices of the Government Pleaders' for official purposes.The PRCrecommended for enhancement of the present ceiling in respect of journeys to AndhraPradesh High Court of Judicature at Hyderabad for the state of Andhra Pradesh and for the state of Telangana/Andhra Pradesh Administrative Tribunal/ Government Pleaders' office from Rs.50/- to Rs.75/- for each trip and from Rs.25/- to Rs.40/- each way inrespect of other journeys made in Hyderabad and Secunderabad.
6. After careful examination of the matter, Government having accepted therecommendations of 10th Pay Revision Commission, hereby order that:
   i) When a journey by public conveyance is not possible within the twin Cities of Hyderabad and Secunderabad, Government employee may claim actual charges incurred subject to the limit at **Rs.2.25 perkilometre subject to maximum of Rs.40/- each way.**
   ii) In the case of journeys by Government employees to go to the AndhraPradesh High Court of Judicature at Hyderabad for the state of Andhra Pradesh and for the state of Telangana, Andhra Pradesh Administrative Tribunal andother Courts and to the Government Pleaders' Offices, the maximumamount permissible **to Rs.75/- per each trip subject to a ceiling of 20trips per month or a maximum of Rs.1500/- per month.**
7. In respect of the Court Masters / Personal Secretaries to the Hon'ble Judgesof High Court of Judicature at Hyderabad for the state of Andhra Pradesh and for the state of Telangana, Hon'ble Chairman / Vice Chairman and Membersof A.P.A.T. for their visits made to the residences of Hon'ble Judges, Hon'bleChairman and Members on official work they are eligible to be paid at **the rate ofRs.110/- for each trip with an outer limit of Rs.4400/- per month.**
8. The rates prescribed in this order are ***with effect from 01-12-2015***. 9. Necessary amendments to the Andhra Pradesh Civil Services (TravellingAllowance) Rules shall be issued in due course.
10. The G.O. is available on Internet and can be accessed at the address http://www.goir.ap.gov.in and http://www.apfinance.gov.in

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**MS.HEMA MUNIVENKATAPPA**

SPECIAL SECRETARY TO GOVERNMENT

***

## నూతన పెన్షన్ పథకానికి 11 కోట్లు మంజూరు ఉత్తర్వు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Pensions – New Contributory Pension Scheme for State Government Employees - Sanction of Rs.11.00 Crores [Rupees Eleven Crores only] towards to meet service charges expenditure and to transfer of verified legacy data to the subscribers accounts – Orders – Issued.

**FINANCE [HRM.V] DEPARTMENT**

**G.O.RT.No. 2932** **Dated: 21.12.2015**

**Read the following:**

Lr.No. D4/14672/2013 dated 02.12.2015 of Director of Treasuries & Accounts, A.P. Hyderabad.

* * * * *

**ORDER:**

In the letter 1st read above, the Director of Treasuries & Accounts, A.P. Hyderabad has requested to issue sanction for an amount of Rs.11.00 Crores [Rupees Eleven Crores only] to meet service charges expenditure and to transfer of verified Legacy data to the subscribers' accounts.

2. Government, after careful consideration of the proposal of the Director of Treasuries and Accounts, A.P., Hyderabad, hereby release an amount of Rs.11.00 Crores [Rupees Eleven Crores only], from BE 2015-16, towards Matching Contribution of the State Government for the legacy period.

3. The amount now released in para 2 above shall be debited to the following head of account ::

| | | |
|---|---|---|
| **2071** | - | Pension and Other retirement benefits |
| **01** | - | Civil |
| **117** | - | Government Contribution for defined contribution pension scheme |
| **SH (04)** | - | Contribution to Contribution Pension Scheme of A.P. State Government Employees |
| **320** | - | Contributions |

4. The Director of Treasuries & Accounts, A.P., Hyderabad is hereby authorized to draw the amount from the head of account mentioned in Para 3 above and transfer the same to the following fund head of account by preferring an adjustment bill.

| | | |
|---|---|---|
| **8342** | - | Other Deposits |
| **117** | - | Defined Contributory Pension Scheme for Government Employees |
| **SH (04)** | - | **A.P**. State Government Employees Contributory Pension Scheme |
| **002** | - | Government Contribution |

5. The Pay Accounts Officer,Andhra Pradesh, Hyderabad is requested to admit the adjustment bill into audit.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**HEMA MUNIVENKATAPPA**

SPECIAL SECRETARY TO GOVERNMENT

***

## 2016 సం॥లో సాధారణ, ఆప్షనల్ సెలవుల ఉత్తర్వు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

HOLIDAYS –General holidays and Optional Holidays for the year 2016 – Declared.

**GENERAL ADMINISTRATION (POLL.A) DEPARTMENT**

**G.O.RT.No. 3643** **Dated:09.12.2015**

**ORDER:-**

The following Notification shall be published in the next issue of Andhra Pradesh extra-ordinary Gazette:

**NOTIFICATION**

The Government of Andhra Pradesh direct that the days specified in Annexure-I shall be observed as General Holidays by all the State Government Offices excluding the holidays falling on Sundays shown in Part-II and Optional Holidays shown in Annexure-II except the Optional Holidays falling on Sundays shown in Annexure Part-II, during the year 2016.

2. The State Government directs that all offices under State Government shall remain closed on all Sundays and Second Saturdays in all the months during the year 2016.

3. In addition to the above mentioned General Holidays in Annexure-I, the State Government employees may avail themselves of Optional Holidays not exceeding **FIVE** during the year 2016 on festival/occasions specified in Annexure-II to this order, at their option and irrespective of the religion to which the festival pertains. Permission to avail any of these holidays shall be applied for, in writing in advance and shall normally be granted by the Superior Officers competent to grant casual leave except when the presence of an individual employee is considered necessary in exigencies of Government work.

4. The Government also directs that General Holidays shall not ipso-facto apply to the Industrial Establishment and Public Undertakings under the control of the State Government, the workmen engaged in Public Works Departments and Educational Institutions in this State. Separate orders regarding the festivals/occasions when these Institutions have to observe holidays shall be issued by the concerned Administrative Department of the Secretariat.

5. If there is any change of date in respect of Idu'l Zuha, Muharram and id-e-Milad as per the sighting of the moon or any other Hindu holiday as well, it shall be announced through electronic / print media. All the Departments of Secretariat, Heads of Departments and District Collectors shall take action according to such an announcement and without waiting for formal order about the change of date.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**I.Y.R.KRISHNA RAO**

CHIEF SECRETARY TO GOVERNMENT

***

**ANNEXURE –I**

**GENERAL HOLIDAYS**

| S.No | OCCASION/FESTIVAL | DATE | DAY | SAKA-ERA |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1. | BHOGI | 14.01.2016 | THURSDAY | PAUSHA 24 – 1937 |
| 2. | SANKRANTI/PONGAL | 15.01.2016 | FRIDAY | PAUSHA 25 – 1937 |
| 3. | KANUMU | 16.01.2016 | SATURDAY | PAUSHA 26-1937 |
| 4. | REPUBLIC DAY | 26.01.2016 | TUESDAY | MAGHA 06 – 1937 |
| 5. | MAHA SHIVARATRI | 07.03.2016 | MONDAY | PHALGUNA 17- 1937 |
| 6. | HOLI | 23.03.2016 | WEDNESDAY | CHAITRA 03- 1938 |
| 7. | GOOD FRIDAY | 25.03.2016 | FRIDAY | CHAITRA 05-1938 |
| 8. | BABU JAGJEEVAN RAM'S JAYANTHI | 05.04.2016 | TUESDAY | CHAITRA 16-1938 |
| 9. | UGADI | 08.04.2016 | FRIDAY | CHAITRA 19-1938 |
| 10. | DR.B.R.AMBEDKAR'S BIRTHDAY | 14.04.2016 | THURSDAY | CHAITRA 25-1938 |
| 11. | SRI RAMA NAVAMI | 15.04.2016 | FRIDAY | CHAITRA 26 - 1938 |
| 12. | RAMZAN (ID-UL-FITR) | 06.07.2016 | WEDNESDAY | ASHADHA 15 – 1938 |
| 13. | INDEPENDENCE DAY | 15.08.2016 | MONDAY | SRAVANA 24 – 1938 |

| | | | | |
|---|---|---|---|---|
| 14. | SRI KRISHNA ASTAMI | 25.08.2016 | THURSDAY | BHADRA 03 – 1938 |
| 15. | VINAYAKA CHAVITHI | 05.09.2016 | MONDAY | BHADRA 14-1938 |
| 16 | BAKRID (ID-UL-AZHA) | 12.09.2016 | MONDAY | BHADRA 21 – 1938 |
| 17. | VIJAYA DASAMI/ DUSSEHRA | 11.10.2016 | TUESDAY | ASVINA 19 - 1938 |
| 18. | MOHARAM | 12.10.2016 | WEDNESDAY | ASVINA 20 - 1938 |
| 19. | EID MILADUN NABI | 12.12.2016 | MONDAY | AGRAHAYANA 21 - 1938 |

PART-II

The following festivals occur on Sunday during the year 2016

| | | | | |
|---|---|---|---|---|
| 1. | GANDHI JAYANTHI | 02.10.2016 | SUNDAY | ASVINA 10 – 1938 |
| 2. | DURGASTAMI | 09.10.2016 | SUNDAY | ASVINA 17 – 1938 |
| 3. | DEEPAVALI | 30.10.2016 | SUNDAY | KARTIKA 08 – 1938 |
| 4. | CHRISTMAS | 25.12.2016 | SUNDAY | PAUSHA 04 - 1938 |

ANNEXURE – II

OPTIONAL HOLIDAYS

| S.NO | OCCASION/FESTIVAL | DATE | DAY | SAKA-ERA |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1. | NEW YEAR'S DAY | 01.01.2016 | FRIDAY | PAUSHA 11-1937 |
| 2. | YAZ DAHUM SHAREEF | 22.01.2016 | FRIDAY | MAGHA 02-1938 |
| 3. | SRI PANCHAMI | 13.02.2016 | SATURDAY | MAGHA 24-1937 |
| 4. | BIRTHDAY OF HAZRATH SYED MOHD. JUVANPURI MEHDI MA'UD (A.S) | 23.02.2016 | TUESDAY | PHALGUNA 04-1937 |
| 5. | MAHAVEER JAYANTHI | 19.04.2016 | TUESDAY | CHAITRA 30-1938 |
| 6. | BIRTHDAY OF HAZRATH ALI | 21.04.2016 | THURSDAY | VAISAKHA 01-1938 |
| 7. | SHAB-E-MERAJ | 05.05.2016 | THURSDAY | VAISAKHA 15-1938 |
| 8. | BASAVA JAYANTHI | 09.05.2016 | MONDAY | VAISAKHA 19-1938 |
| 9. | BUDDHA PURNIMA | 21.05.2016 | SATURDAY | VAISAKHA 31-1938 |
| 10. | SHAB-E-BARAT | 23.05.2016 | MONDAY | JYAISHTHA 02-1938 |
| 11. | JUMA-ATUL-WADA | 01.07.2016 | FRIDAY | ASHADHA 10-1938 |
| 12. | RATHA YATHRA | 06.07.2016 | WEDNESDAY | ASHADHA 15-1938 |
| 13. | VARALAKSHMI VRATHAM | 12.08.2016 | FRIDAY | SRAVANA 21-1938 |
| 14. | PARSI NEW YEAR'S DAY | 17.08.2016 | WEDNESDAY | SRAVANA 26-1938 |
| 15. | SRAVANA PURNIMA / RAKHI PURNIMA | 18.08.2016 | THURSDAY | SRAVANA 27-1938 |
| 16. | EID-E-GADEER | 20.09.2016 | TUESDAY | BHADRA 30-1938 |
| 17. | MAHALAYA AMAVASYA | 30.09.2016 | FRIDAY | ASVINA 18-1938 |
| 18. | MAHARNAVAMI | 10.10.2016 | MONDAY | ASVINA 10-1938 |
| 19. | NARAKA CHATHURTHI | 29.10.2016 | SATURDAY | KARTIKA 07-1938 |
| 20. | KARTHIKA PURNIMA / GURUNANAK JAYANTHI | 14.11.2016 | MONDAY | KARTIKA 23-1938 |
| 21. | ARBAYEEN | 21.11.2016 | MONDAY | KARTIKA 30-1938 |
| 22. | CHRISTMAS EVE | 24.12.2016 | SATURDAY | PAUSHA 03-1938 |
| 23. | BOXING DAY | 26.12.2016 | MONDAY | PAUSHA 05-1938 |

PART – II

The following festivals occur on Sunday during the year 2016.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | SHAHADAT HZT ALI (R.A.) | 26.06.2016 | SUNDAY | ASHADHA 05-1938 |
| 2. | SHAB-E-QADAR | 03.07.2016 | SUNDAY | ASHADHA 12-1938 |

Tamil New Year's Day on 15.01.2016 and 9th Moharram 1438 Hijri on 11.10.2016, (which would hav been Optional Holidays) are declared as General Holidays in view of Sankranti/Pongal and Vijaya Dasam falling on the same dates respectively.

***

## మోడల్ స్కూళ్ల నిర్వహణకు నిధుల మంజూరు ఉత్తర్వు

### GOVERNMENT OF ANDHRA PRADESH
### ABSTRACT

School Education Department – BE 2015-16 - Budget Release Order for Rs.72,62,75,000/- (Rupees Seventy Two Crores, Sixty Two Lakhs, Seventy Five Thousands only) towards setting up of Model Schools at Block Level as Bench Mark of Excellence as Central Share - Administrative Sanction - Accorded – Orders - Issued.

**SCHOOL EDUCATION (PROG.I) DEPARTMENT**

**G.O.RT.No. 245 Dated:22.12.2015**

**Rread the following:-**

1. From the Commissioner of School Education, A.P, Hyderabad, Lr.Rc.No.169/A1/APMS/RMSA/2015, dated: 27.06.2015 & 24.08.2015.
2. G.O.Rt.No.2926, Finance (FMU-EDUCATION) Deptt.,dated: 18.12.2015.

*****

**ORDER:**

In the letter 1st read above, the Commissioner of School Education, A.P., Hyderabad, has requested to take over the scheme of Model schools and to provide the budget of Rs.218.09 crores for the financial year 2015-16 towards payment of salaries of staff working at State/District/Schools level and this additional burden is proposed to meet from the anticipated savings under Non Plan Budget duly resuming to Government for restoration in State Plan under Head of Account " 2202-02-109-11-06-310/312".

2. In the G.O. 2nd read above, Finance Department have issued Budget Release Order for an amount of Rs.72,62,75,000/- (Rupees Seventy Two Crores, Sixty Two Lakhs, Seventy Five Thousands only) Plan as additional funds in relaxation of Treasury Control and Quarterly Regulation Orders pending provision of funds by obtaining Supplementary Grants at the appropriate time during 2015-16 towards setting up of Model Schools at Block Level as Bench Mark of Excellence as Central Share under the following Head of Account: 2202-02-109-12-06-310-312
3. In pursuance of the Budget Release Order issued by the Finance (FMUEducation) Department in the G.O. 2nd read above, Government hereby accord administrative sanction for an amount of Rs.72,62,75,000/- (Rupees Seventy Two Crores, Sixty Two Lakhs, Seventy Five Thousands only) Plan as additional funds in relaxation of Treasury Control and Quarterly Regulation Orders pending provision of funds by obtaining Supplementary Grants at the appropriate time during 2015-16 towards setting up of Model Schools at Block Level as Bench Mark of Excellence as Central Share under the Head of Account: 2202-02-109-12-06-310-312.
4. The Commissioner of School Education, Andhra Pradesh, Hyderabad shall take further necessary action accordingly.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**R.P.SISODIA**

SECRETARY TO GOVERNMENT

***

## పిఆర్‌సి-2015లో ట్రావెలింగ్ అలవెన్సు ఉత్తర్వు

### GOVERNMENT OF ANDHRA PRADESH
### ABSTRACT

ALLOWANCES - Civil Services (Travelling Allowance) Rules – Recommendations of the Tenth Pay Revision Commission - Travelling Allowance on Tour - Orders - Issued.

**FINANCE (HR.VI-TFR-A&L-TA) DEPARTMENT**

**G.O.Ms.No.150 Dated: 11-12-2015.**

**Read the following:-**

1. G.O.Ms.No.336, Finance & Planning (FW:TA) Department, dated: 29-10-2005.
2. G.O.Ms.no.48, Finance (TA) Department, dt. 02-03-2007.
3. G.O.Ms.No.205, Finance (TA) Deptt, dt. 21-07-2008.
4. G.O.Ms.No.129, Finance (TA) Deptt, dt. 17-04-2010.
5. G.O.Ms.No.46, Fin. (HRM-V-PC) Deptt, dt. 30-04-2015.

* * *

**ORDER:**

The Tenth Pay Revision Commission has reviewed the existing Travelling Allowance Rules as per the orders issued in the G.O. first read above and recommended on the following items:

1. Revision of Pay ranges of Grades according to Revised Pay Scales, 2015.
2. Enhancement of rates of Daily Allowance payable to Government Servants while on tour within the State and outside the State.
3. Enhancement of the maximum rates of reimbursement of Lodging Charges within State and outside the State in specified places.
4. Enhancement of rates of Conveyance Charges payable to Government Servants at places outside the State, while on tour.
5. Enhancement of rates of Mileage Allowance for travel by own Motor Car / Motor Cycle.
6. Revision of eligibility to travel by train in first class.
7. Revision of eligibility to travel by A.C. buses of A.P.S.R.T.C.

2. Government after careful consideration have decided to accept the recommendations of the Tenth Pay Revision Commission and hereby issue the following orders.

3. **Grades & Rates of Daily Allowance**:

3.1 The classification of officers into grades and the rates of Daily Allowance admissible within and outside the State shall be as indicated below:

| Grade | D.A. for tours within the State | | D.A. for tours to any place outside the State | |
|---|---|---|---|---|
| | Existing | Revised | Existing | Revised |
| **Grade-I** Rs.49870-100770 & above | Rs.300/- | Rs.450/- | Rs.400/- | Rs.600/- |
| **Grade-II** Rs.28,940-78,910 and up to and inclusive of Rs.46060-98440 | Rs.200/- | Rs.300/- | Rs.300/- | Rs.450/- |
| **Grade-III** Rest of the employees | Rs.150/- | Rs.225/- | Rs.200/- | Rs.300/- |

3.2 The Pay Scales assigned for Automatic Advancement Scheme in respect of Government servants/Non-teaching Staff and the Career Advancement Scheme in respect of Teaching Staff shall not be taken into account for determination of Grades indicated in this para. Only the Pay Scales attached to the posts shall be taken into account for determination of the Grade of such employees who perform the tours.

3.3 All Government Employees are eligible to draw full daily allowance for the entire duration of their official tour.

4. **Enhancement of the maximum amount of reimbursement of Lodging charges at various places within the State and outside the State**.

| Grades | At Municipal Corporations either within the state or outside the state except those cities mentioned in columns (3) & (4) (Rs.) | | At Hyderabad / Secunderabad (Rs.) | | At Delhi, Mumbai, Chennai, Kolkota, Benguluru (Rs.) | |
|---|---|---|---|---|---|---|
| | Existing | Revised | Existing | Revised | Existing | Revised |
| *(1)* | *(2)* | *(3)* | *(4)* | *(5)* | *(6)* | *(7)* |
| I | 500 | 750 | 750 | 1000 | 875 | 1300 |
| II | 300 | 450 | 450 | 700 | 525 | 785 |
| III | 200 | 300 | 300 | 450 | 350 | 525 |

4.2. The reimbursement of Lodging Charges is subject to the following conditions:

(i) On certification by the concerned touring officer that Government accommodation was not available.

(ii) Production of the original receipt from the Lodging House.

5. **Travel by Train:**

5.1. Government servants drawing pay in the revised pay scale of **Rs.28940-78910** (corresponding to the existing scale of Rs.14860-39540) and above shall be eligible to travel by first class. All other employees shall be eligible to travel by second class.

5.2. The Pay Scales assigned for Automatic Advancement Scheme in respect of Government servants/Non-teaching Staff and the Career Advancement Scheme in respect of Teaching Staff shall not be taken into account for determination of the eligibility to travel by train. Only the Pay Scales attached to the posts shall be taken into account for determination of the eligibility to travel by train.

5.3.1. As the railways have dispensed with first class in several trains, it is hereby ordered, that wherever first class is available in the train, the employees, who are eligible to travel by first class, may travel either in 1st class or in 2nd A.C. or in 3rd A.C. or in A.C. Chair car. If there is no first class in the train the employee may travel either in 2nd A.C. or in 3rd A.C. or in A.C. Chair car.

5.3.2. The employees who are eligible to travel by second class may also travel by sleeper class.

5.3.3. Government also hereby permit to reimburse the 'Tatkal' charges in cases of journeys between the originating station and terminating station, that too in cases where there is no sufficient time for the employee to purchase the tickets in advance subject to furnishing of a certificate, to that effect, by the Controlling Officer.

5.3.4. Government also hereby permit to reimburse the service charges actually spent by the employee for 'online' booking of tickets, on production of proof to that effect.

5.3.5. All the employees are permitted to travel by all types of express trains i.e., Super-Fast, Sampark kranti, Rajdhani, Satabdi, Garib Rath, 'Duranto' etc.

5.3.6. These eligibilities are applicable in the case of journeys performed either on official tour or on transfer or in the cases of journeys connected with Leave Travel Concession (LTC).

